VISALAANDHRA Phone 5301

ఉదయం

★★ Regd No. H. 201

విశాలాంధ్ర

పంపుటి 19 సంచిక 215] విజయవాడ 26—10—1969 ఆదివారం [8 పేజీలు 15 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44—00	....	రు. 58—00
6 నెలలకు	22—00	....	29—00
3 నెలలకు	11—25	....	14—50
నెలకు	3—75	....	5—00

ప్రధానితో రిజర్వు బ్యాంకు గవర్నరు చర్చలు

బొంబాయి, అక్టోబరు 25

రిజర్వు బ్యాంకు గవర్నరు శ్రీ యల్. కె. జూతో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ 15 నిముషాలపాటు చర్చలు జరిపారు. ఈ చర్చలు పూర్తిగా అంతరంగికమైనవని బ్యాంకు వర్గాలకు తెలిపారు. అంతకుముందు బ్యాంకు ఉద్యోగుల ప్రధానికి స్వాగతం మిచ్చారు.

కేరళ ప్రతిష్టంభన పరిష్కారానికి

మార్క్సిస్టు, కమ్యూనిస్టుపార్టీల చర్చలకు డాంగే ప్రతిపాదన

శ్రీ సుందరయ్యకు భారత కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ టెలిగ్రాం

పరిస్థితి మరింత దిగజారకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 25

కేరళలో ఐక్యసంఘటన ప్రభుత్వం పడిపోవటంతో ఏర్పడిన ప్రతిష్టంభనపై చర్చించేందుకు కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీల నాయకుల మధ్య ప్రత్యక్ష సంప్రతింపులు జరగాలని భారత కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీ యస్. ఎ. డాంగే నేడిక్కడ సూచించారు.

మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్యకు టెలిగ్రాం ఇస్తూ, మార్క్సిస్టు, కమ్యూనిస్టుపార్టీల మధ్య ప్రత్యక్ష సంప్రతింపులు అనంతరం కేరళ, బెంగాల్‌లోని వామపక్ష సంఘటన పార్టీల సమావేశం కూడ జరగాలని శ్రీ డాంగే ప్రతిపాదించారు.

పరిస్థితి మరింత విషమించక ముందే మార్క్సిస్టుపార్టీ కేంద్ర కమిటీ, కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి ప్రతినిధులు వెంటనే సమావేశమయి ప్రతిష్టంభనపై చర్చలు సాగించాలి, అని శ్రీ డాంగే తన టెలిగ్రాంలో పేర్కొన్నారు.

ప్రస్తుత పరిస్థితిపై కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి వర్గం రేపటినుండి రెండు రోజులపాటు చర్చలు కొనసాగించేందుకు రేపిక్కడ సమావేశమవుతున్నది.

మతోన్మాదులు రెచ్చగొట్టే శక్తులపై కఠిన చర్యలు

కేంద్ర మంత్రి హెచ్చరిక

శ్రీనగర్, అక్టోబరు 25

మత ఘర్షణలను రెచ్చగొట్టి, దేశంలో కల్లోలం సృష్టించటానికి ప్రయత్నించే శక్తులను ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా అణచివేస్తుందని కేంద్ర రేడియో సమాచారశాఖ మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా నేడిక్కడ చెప్పారు.

ప్రస్తుతం క్లిష్టపరిస్థితులు ఏర్పడుతున్న దృష్ట్యా, ఎవరినో సంతృప్తిపరచటానికి కఠిన పద్ధతులు అవలంబించకుండా ప్రభుత్వం వూరుకోజాలదన్నారు.

రాష్ట్ర సమాచారశాఖ మంత్రులు రెండు రోజుల సమావేశం నిన్ననే ముగిసింది. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ మతసామ్యం, స్వాతంత్ర్య పరిరక్షణపై ఎలాంటి కఠిన పద్ధతులు అవలంబించటానికైనా పనం సందేహించగూడదని చెప్పారు.

మతతత్వం రెచ్చగొట్టే పత్రికలపై కఠిన చర్య తీసుకొనటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమావేశంలో నిర్ణయించాయని శ్రీమతి తెలియజేశారు.

మేజిస్ట్రేట్లు అధికారాలను హెచ్చించి [illegible] చేసేవిధంగా అందుకు సంబంధించినవారి దృష్టికి తేవటం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు.

పత్రికల ఆర్థిక కార్పొరేషన్ గూర్చి మాట్లాడుతూ, అవి స్వయంపాలన ప్రతిపత్తిగల కార్పొరేషన్ అని తెలియజేశారు. దీనిలోని సభ్యులకు ప్రధాన న్యాయమూర్తి, ప్రెస్‌కౌన్సిల్ అధ్యక్షుల సలహాపై నియమించబడటం జరుగుతుందన్నారు.

చిన్న పత్రికలకు, మధ్యతరగతి పత్రికలకు తగ్గకార్పొరేషన్ సహాయం చేయగలదని చెప్పారు. ఈ విషయంలో భిన్న ప్రదేశాలను దృష్టిలో పెట్టుకోకుండా సహాయం చేయటం జరుగుతుందని మంత్రి చెప్పారు.

వాతావరణం

కోస్తా ఆంధ్రలో విస్తృతంగా వర్షాలు

పూనా, అక్టోబరు 24

కోస్తా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా ప్రాంతాలలో విస్తృతమైన భారీవర్షాలు కురిసే అవకాశాలు వున్నాయి.

రేపు సాయంత్రంలోపల ఆంధ్రప్రదేశ్‌లో విస్తృతమైన వర్షాలు కురవవచ్చునని వాతావరణ పరిశోధన కార్యాలయం నేడిక్కడ ప్రకటించింది.

డిసెంబర్ 26 న ఆంధ్ర యూనివర్శిటీ స్నాతకోత్సవం

వాల్తేరు, అక్టోబరు 26

వచ్చే ఆంధ్ర యూనివర్శిటీ స్నాతకోత్సవం సమావేశంలో బొంబాయి అణుశక్తి కమిషన్ చైర్మన్ డాక్టర్ విక్రం సారాభాయి అధ్యక్షోపన్యాసం మిస్తారు.

స్నాతకోత్సవం వాల్తేరులో 1969 డిసెంబర్ 26వ తేదీ సాయంత్రం 5 గంటలకు ప్రారంభమవుతుంది.

లారీ ప్రమాదంలో ముగ్గురి మరణం 98మందికి గాయాలు

హైదరాబాదు, అక్టోబరు 25

మహబూబ్‌నగర్, కోయిల్‌కొండరోడ్డుపై నిన్న ఉదయం జరిగిన లారీ ప్రమాదంలో ముగ్గురుమరణించారు 98మంది గాయపడ్డారు.

ఇరువురు అక్కడి కక్కడే ప్రాణాలు వదిలారు. మూడవవ్యక్తి తదుపరి మృతి చెందారు.

లారీనిండా మనుష్యులతో శీతాపలాలు తీసుకొనిరావడానికి అడవికి వెళుతుండగా ఏదో ఎదురుతగిలి లారీ బోల్తాపడినట్లు చెప్పబడుతున్నది.

సమాచారం అందగానే పోలీసులు వెళ్ళి గాయపడినవారికి ప్రాథమిక చికిత్సచేయించి మహబూబ్‌నగర్ ఆస్పత్రికి చేర్చారు. గాయపడిన వారి సంఖ్య అధికంగా వున్నందున అదనపు వైద్య సహాయం అవసరమైంది. డాక్టర్ల బృందం అవసరమైన మందులు, ఇతర సామగ్రితో మహబూబ్‌నగర్ వెళ్ళారు.

డ్రైవరు, లారీ యజమాని వరాలి అయినాడు. డ్రైవరుపై కేసు పెట్టబడింది.

నెల్లూరుజిల్లాలో 100 చెర్వులకుగండ్లు

హైదరాబాద్, అక్టోబరు 24

నెల్లూరుజిల్లాలో గత వారంగా కురిసిన భారీవర్షాల మూలంగా 100 పెద్ద, చిన్న చెరువులకు గండ్లుపడినాయి నెల్లూరు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ యస్. చంద్రశేఖరరెడ్డి నేడు నెల్లూరులో ఒక పత్రికా గోష్ఠిలో ఈ విషయాన్ని తెలిపారు.

ఇంతకు మునుపెన్నడూ ఎరుగని వర్షం పడినిందని, 350 మి. మీ వర్షం కురిసిందని ఆయన అన్నారు.

భారీవర్షాలవలన జిల్లాలో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. అనేక రూట్లలో రోడ్లకు గండ్లుపడిన పరిణామంగా గత రెండు రోజులుగా రవాణాను రద్దుచేశారని చెప్పారు.

గత బుధవారంనాడు అనేక ప్రాంతాలలో పంటపొలాలు నీటమునిగి ఉన్నాయి. పైర్లు దెబ్బతిన్నాయి.

చెరువులకు, రోడ్లకు గండ్లుపడిన పరిణామం కలిగిననష్టం, పైర్లకు సంభవించిన నష్టాన్ని అంచనావేస్తే రు. 2 కోట్లు ఉండవచ్చునని అన్నారు.

గూడూరులో ఒక్కరోజే జూన్ 20 దుక్కుం వర్షం కురిసింది. గూడూరు తాలూకా స్వర్ణముఖినదికి నాయుడు చోట్ల గండ్లు పడ్డాయి. ఈనాటి ఉపనది చల్లకాల్వకు కూడా గండ్లు పడ్డాయి. ఇక్కడ ప్రజా సహాయ కార్యక్రమాలకు పెద్దస్థాయిలో ప్రభుత్వంపాయం చేయాలనిపరిషత్ అధ్యక్షులువిజ్ఞప్తి చేశారు.

రిక్విజిషన్ పై శ్రీ నూకల, చెన్నారెడ్డి ప్రభృతుల సంతకాలు

ప్రధాని వర్గంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రవేశం

హైదరాబాద్, అక్టోబరు 25

కాంగ్రెసుకు క్రొత్తఅధ్యక్షుణ్ణి ఎన్నుకొనడానికి ఎ.ఐ.సి.సి.ని సమావేశ పర్చాలని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్పకోరుతూ ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రులు శ్రీయుతులు నూకల రామచంద్రారెడ్డి, యం. చెన్నారెడ్డి రిక్విజిషన్‌పై సంతకాలు చేశారు.

దీనిపై సంతకాలు చేసినవారిలో ప్రధాని శ్రీయుతులు వి. వి. రాజు, తెలంగాణా ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు శ్రీ కె. బ్రహ్మానందరావు, పోటీ తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు, కార్యనిర్వాహక శ్రీయుతులు కొండా లక్ష్మణ్ బాపూజీ, డి. రాజారాం సంతకాలు చేశారు.

ఈ సంతకాల సేకరణ ఉద్యమాన్ని శ్రీ వి. వి. రాజు ప్రారంభించారు.

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అనుయాయులు కూడ సంతకాలసేకరణ ఉద్యమాన్ని విడిగా ప్రారంభించారు.

సంయుక్త రిక్విజిషన్ లేఖపై సంతకాలు చేయడానికి ముఖ్యమైన తెలంగాణా నాయకు లందరూ కలిసికట్టుగా వస్తున్నారని, ప్రత్యేకించి తెలంగాణాకు ప్రయోజనకరమైన యితర విషయాలలో కూడ ఇలాంటి వైఖరి ప్రతిబింబించాలని పోటీ తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామచంద్రారెడ్డి నేడొక ప్రకటనలో తెలిపారు.

ఎ. ఐ. సి. సి. సభ్యులలో ముఖ్యమంత్రి అనుయాయులైనవారు సంతకాలు చేసిన రిక్విజిషన్ ప్రత్యామ్నాయంగా లేదా రేపుగాని సంపించవచ్చునని తెలుస్తున్నది.

రిక్విజిషన్‌పై 450 మంది సంతకాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 25

శ్రీనిజలింగప్ప నదపిలాలం తగ్గించేందుకు ప్రత్యేక ఎ. ఐ. సి. సి. సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ కాంగ్రెసు అధ్యక్షునికి సమర్పించే రిక్విజిషన్ నోటీసుపై 450 మందికి తక్కువ కాకుండ ఎ. ఐ. సి. సి. సభ్యులు సంతకం చేయగలరని సంతకాల సేకరిస్తున్న వారి ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియజేశారు.

ఎ. ఐ. సి. సి.లో మొత్తం 701 మంది సభ్యులు వున్నారు. రిక్విజిషన్ నోటీసుపై సంతకాల కార్యక్రమం అక్టోబర్ 29 లోపల ముగుస్తుంది.

దాదాపు 81 మంది సభ్యులు సంతకాలు చేసిన రిక్విజిషన్ నోటీసులు ఇప్పటివరకు అందాయని, కొద్దిరోజులలో మిగతా వారి సంతకాలతో నోటీసులు అందగలవని ఆ ప్రతినిధి తెలియచేశారు.

హర్యానాకు చెందిన 12మంది ఎ.ఐ.సి.సి. సభ్యులలో 10 మంది రిక్విజిషన్‌పై సంతకం చేశారు. హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన మొత్తం (అరుగురు) సభ్యులు సంతకం చేశారు.

ఉత్తరప్రదేశ్‌లో

లక్నో, అక్టోబర్ 24

ఉత్తరప్రదేశ్‌లోని 114 మంది ఎ. ఐ.

(మిగతా 7 వ పేజీలో)

కాంత గ్రామ సత్యాగ్రహులకు జైలు శిక్ష

ద్విగుణీకృత ఉత్సాహంతో సాగుతున్న బంజరు పోరాటం

హైదరాబాద్ అక్టోబర్ 25

బంజరు సత్యాగ్రహం సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా, బోథ్ తాలూకా కాంత గ్రామంలో అక్టోబర్ 21వ తేదీన అరెస్టు చేయబడిన 10 మంది వ్యవసాయ కార్మికులకు ఆదిలాబాద్ మేజిస్ట్రేట్ 10 రోజుల జైలుశిక్షను విధించారు. మేజిస్ట్రేట్ అక్టోబరు 22 వ తేదీన సత్యాగ్రహులకు జైలుశిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

పోలీసులు చేసిన ఈ అరెస్టులు ప్రజలలో మరింత ఉత్సాహాన్ని కలుగజేశాయి. సత్యాగ్రహ ప్రచార కార్యక్రమం మరింత విస్తృతమయి జిల్లాలోని అన్నిగ్రామాలకు వ్యాపిస్తోన్నది. అరెస్టులు జరిగిన మరునటి రోజు కాంత గ్రామంలో 400 మంది ప్రజలు కార్యాచరణలోకి దిగారు.

కాంత సత్యాగ్రహంలో స్త్రీలు కూడ పాల్గొన్నారనే వార్త యితర ప్రాంతాలకు వ్యాపించటంలో యితర కేంద్రాలలో జరిగే సత్యాగ్రహంలోకూడ స్త్రీలు పరిపిగా పాల్గొంటున్నారు.

కాంత సత్యాగ్రహంలో 22 వ తేదీన దాన్నూరు గ్రామంలో 150

[మిగతా 7 వ పేజీలో]

చండీఘర్ సమస్యపై చావన్ చర్చలు కొనసాగింపు

— హర్యానా, పంజాబ్ నాయకులతో

న్యూఢిల్లీ, అక్టోబర్ 25

చండీఘర్ సమస్యపై హోంమంత్రి శ్రీ వై. బి. చావన్ నేను రెండవ రోజు కూడా హర్యానా, పంజాబ్ నాయకులతో చర్చలను కొనసాగించారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ రావు వీరేందర్ సింగ్ నాయకత్వాన 20 మంది సభ్యులుగల హర్యానాకు చెందిన అఖిల పక్ష ప్రతినిధివర్గం యీ రోజు హోంమంత్రి శ్రీ వై. బి. చావన్‌ను కలుసుకున్నది.

హోంమంత్రి శ్రీ వై. బి. చావన్‌తో ఈ ప్రతినిధివర్గం ఒక గంటసేపు చర్చలు జరిపింది.

శ్రీ చావన్ అమృతసర్‌కు చెందిన యస్. యస్. పి. నాయకుడు శ్రీ రత్తన్ సింగ్‌భోగిలో కూడ చర్చలు జరిపారు.

ఉదయం శ్రీ చావన్ పంజాబ్ నాయకుడు శ్రీ జ్ఞాన్‌సింగ్ రారేవాలాను కలుసుకుని సంప్రదింపులు జరిపారు.

సమావేశానంతరం శ్రీ రావువీరేందర్ సింగ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తదివ్యత్త కార్యాచరణను రూపొందించేందుకు హర్యానా నాయకులు రోహ్తక్‌లో రేపు సమావేశమవుతారని తెలియజేశారు. షాకమిషన్ నివేదికను అమలుపరచి చండీఘర్‌ను వెంటనే హర్యానాకు యివ్వాలనే తమ డిమాండ్‌ను హోంమంత్రి అంగీకరించలేదని శ్రీ రావు తెలియజేశారు.

సమాజంపట్ల బాధ్యతలు విస్మరిస్తే సర్వనాశనం

బొంబాయిలో పారిశ్రామికవేత్తలకు ప్రధాని హెచ్చరిక

బొంబాయి, అక్టోబరు 25

ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో విప్లవాన్ని త్వరిత మొనర్చటంలో ప్రభుత్వానికి పూర్తిసహకారం యివ్వటం ద్వారా లక్షలాది ప్రజలఆశలు, ఆశయాలు నెరవేరటానికి దోహదం చేయాలని ప్రధాని ఇందిరాగాంధి నేడిక్కడ పారిశ్రామిక వాణిజ్య వేత్తలను కోరారు.

సమాజంపట్ల వాణిజ్యవర్గాలు తమకున్న బాధ్యతలను గుర్తించి, ప్రజల సానుభూతి పొందకపోతే, విప్లవం వచ్చి తుడిచి పెట్టుకుపోతారని హెచ్చరించారు.

పెద్ద ఎత్తున హాజరయిన వాణిజ్య వేత్తలు పారిశ్రామిక వేత్తల వలలో ప్రధాని మాట్లాడుతూ, స్వాతంత్ర్యానంతరం ఇప్పుడే భారతదేశ ఆర్థిక పరిస్థితి ఆశావహంగా వుందని అన్నారు.

అంతకుముందు వాణిజ్యమండలి అధ్యక్షులు ప్రసంగంలో చెప్పిన కొన్ని విషయాలతో ప్రధాని ఏకీభవించలేదు.

స్వాతంత్ర్యానంతరం ఇప్పుడు ఆర్థికాభివృద్ధివేగం పెరిగింపని, అయితే వాణిజ్య, పారిశ్రామిక వేత్తలు సమాజంపట్ల తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నారా? లేదా? అని ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరారు.

దేశప్రజల్లో అధికశాతమున్న నిస్సహాయులు తొలగించటానికి కృషి చేయాలని విడిగా కోరారు.

పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో విప్లవంతోపాటు మన ఆలోచనా విధానంలో మార్పు రావాలని కోరారు.

ప్రైవేటు రంగంవల్ల ప్రభుత్వానికి కష్టమేమీ లేదనీ, యథార్థానికి ప్రయివేటురంగం పట్ల పక్షపాత వైఖరి వుదారంగా వుండబట్టే అది అభివృద్ధి చెందుతూందని చెప్పారు.

'క్రియాశీల విధానం' అనేమాట తరచూ వాణిజ్య వర్గాలనుంచి వినవస్తున్నదని, అత్యధిక సంఖ్యాక ప్రజల ప్రయోజనాలను విస్మరించి, కొద్ది మంది వ్యాపారులకు లాభాలు చేకూర్చటం ఈ మాటల కర్థమా? అని అన్నారు.

బ్యాంకుల జాతీయకరణ అనంతరం ప్రభుత్వ ఆర్థిక విధానంలో వచ్చిన మార్పులను అర్థం చేసుకొని వ్యవహరించవలసిందిగా కోరారు.



విశాలాంధ్ర

1969 అక్టోబరు 26 ఆదివారం

స్వయం కృతాపరాధం

శ్రీ నంబూద్రిపాద్ మంత్రివర్గం పతనమైందంటే అందుకు పూర్తి బాధ్యత ముఖ్యమంత్రీ, ఆయన పార్టీ మార్క్సిస్టుపార్టీయే వహించాలి. ఇది స్వయంకృతాపరాధం.

కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు శ్రీమజీద్ ప్రవేశపెట్టిన తీర్మానం ఒకే అంశాన్ని ప్రస్తావించింది. అవినీతి ఆరోపణలున్న మార్క్సిస్టు మంత్రులపై కూడా విచారణకు ప్రభుత్వం ఉత్తర్వు చేయాలని, ఈ తీర్మానం నెగ్గినంతమాత్రాన ముఖ్యమంత్రి రాజీనామా ఇవ్వవలసిన అవసరంలేదు. ఇది అవిశ్వాస తీర్మానం కాదు. ఐనా శ్రీ నంబూద్రిపాద్ రాజీనామా ఇచ్చాడు.

తన పార్టీ మంత్రులపై అవినీతి ఆరోపణల విచారణకు తిరస్కరించడంలోనే నంబూద్రిపాద్ బలహీనత, పక్షపాతం వ్యక్తమౌతున్నాయి. ముఖ్యమంత్రి నిష్పక్షపాతంగా ప్రవర్తిస్తే అసలీ వివాదం ఇంతదూరం వచ్చేదికాదు.

వెల్లింగ్టన్‌పై అవినీతి ఆరోపణలను మొదటబయటపెట్టింది. మార్క్సిస్టుపార్టీ దినపత్రిక దేశాభిమాని. తీరా విచారణకు శాసనసభలో నొక్కితే అతనికి అంగరక్షకులుగా తయారయిందిగూడా మార్క్సిస్టుపార్టీ. విచారణ జరపాలనే తీర్మానం శాసనసభ ఆమోదించేసరికి, సాక్ష్యాధారాలున్నదీ లేనిదీ పరిశీలించకుండా మరో ముగ్గురు మార్క్సిస్టేతర మంత్రుల్ని ఇతనితో జరచేశ్చారు. తాను ఐక్యసంఘటన ప్రభుత్వానికి నాయకుడననేవిషయం శ్రీ నంబూద్రిపాద్ ఏనాడో మరిచిపోయాడు. ఐక్యసంఘటనలో ఒక ముఠా నాయకుడైపోయాడు. తనకిష్టంలేని తీర్మానం ఆమోదించబడితే రాజీనామా చేయాలనేదే తనసూత్రమైతే అక్టోబరు 3 తీర్మానంతోనే రాజీనామా చేసి వుండవలసింది. అసలుకారణం అదిగాదనేది స్పష్టంగా తెలుస్తూనేవుంది. మార్క్సిస్టేతర మంత్రులమీద బురద చల్లి బయటపడాలనే దురుద్దేశమే దీనికి మూలకారణం.

మేము ఇంతకుముందే వ్యాఖ్యానించినట్లు, మార్క్సిస్టుపార్టీ సోదరపార్టీలపట్ల పెత్తందారీ వైఖరిని ప్రదర్శిస్తున్నది. తామొక్కరమే విప్లవకర పార్టీ అని మిగతా భాగస్వామ్యపార్టీలు, "బూర్జువావర్గ ఏజెంట్లు" అనే అహంకారపూరిత వైఖరిని ప్రదర్శిస్తున్నది. తనపార్టీ పలుకుబడిని విస్తరింపచేసుకునేందుకు సాధనంగా మాత్రమే ప్రభుత్వాధికారాన్ని వినియోగించుకుంటున్నది.

ఈ ధోరణి మంచిదికాదని ఐక్యసంఘటన ఉనికికే హానికరమని, కమ్యూనిస్టుపార్టీ, ఇతర భాగస్వామ్యపార్టీలు పదేపదే హెచ్చరించినా పెడచెవిన పెడుతూవచ్చింది.

మార్క్సిస్టు మంత్రులు ఇంబిచ్చిబావా, కృష్ణన్, గౌరీ ధామస్‌లపై అనేక ఆరోపణలు వచ్చాయి. ముఖ్యంగా రవాణా శాఖ మంత్రి ఇంబిచ్చిబావా, తన శాఖలో ఉద్యోగుల నియామకంలో ప్రదర్శించిన ఆశ్రిత పక్షపాతం అంతా ఇంతా కాదు. ఈ నేరస్తులను వదిలిపెట్టి, ఇతరులపై మాత్రమే విచారణకు ఉత్తర్వు చేయటంతో నంబూద్రిపాద్ ఉన్న పేరు ప్రతిష్టలను కాస్తా ధ్వంసం చేసుకున్నాడు.

ఇది కేవలం వ్యక్తిగతమైన లోపం మాత్రమే కాదు. మార్క్సిస్టుపార్టీ నాయకత్వాన్ని అవహించిన రాజకీయ దురహంకార, దుందుడుకు ధోరణే ఇందుకు మూలం.

ఈ వైఖరిని నేటికైనా, మార్క్సిస్టు నాయకత్వం మార్చుకోకపోతే, ఐక్యసంఘటనలు ఇకముందు కూడా చిక్కులు ఎదుర్కోవలసి ఉంది.

భావసారూప్యంగల పార్టీలు కలిసి ఐక్యసంఘటనను ఏర్పరుస్తాయి. భాగస్వామ్య పార్టీలలో ఏ పార్టీ ఐక్యసంఘటన కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో అమలుజరిపితే, ఆ పార్టీ పలుకుబడి పెరగటం సహజం. వివిధ పార్టీలు అందుకు పాటుపడాలి. అదొక సుహృద్భావపూర్వకమైన పోటీగా కొనసాగాలి.

మార్క్సిస్టుపార్టీ ఈ సూత్రాన్ని పాటించటంలేదు.

ఐక్యసంఘటనలు తాత్కాలికమైన ఎత్తుగడమాత్రమేననీ, తమపార్టీ పలుకుబడిని క్రమక్రమంగా పెంచుకుంటూ, మిగతా పార్టీలను నులిమివేసి ఏకపార్టీ ప్రభుత్వ స్థాపనకు ఇదొక నిచ్చెనఅని మార్క్సిస్టుపార్టీ భావిస్తున్నది.

ఇప్పటికైనా తమ ఆత్మహత్యాకరమైన ఈ వైఖరిని విడనాడగలిగితేనే కేరళ గుణపాఠాన్ని ఆ పార్టీ నేర్చుకున్నదవుతుంది.

జౌళి కార్మికుల సమ్మె : కారణాలు

[6 వ పేజీ తరువాయి]

పలుసార్లు వేతన పునర్నిర్ణయం జరిగింది.

అదే సందర్భంలో అనేకసార్లువర్కులోడ్ పెంచడం జరిగింది.

కాని వేతన విధానం మాత్రం మారలేదు. దేశం అంతటిలోను ఆంధ్రలో జౌళి పరిశ్రమలో వర్కులోడ్ అత్యధికంగా పెంచబడింది అయినప్పటికీకూడా యజమానులు వర్కులోడ్‌ను మరింతగా పెంచాలని చూస్తున్నారు.

వేతనాలు పెంచగలశక్తి

వేతనాలను చెల్లించగల శక్తి తమకులేదని యజమానులు మామూలు గొడవే జేస్తున్నారు. అయితే యజమానులు దాన్ని కార్మికులు అమోదించే స్థితిలోలేరు. తాము హెచ్చు వేతనాలు చెల్లించగలమని యజమానులు ఎప్పుడూ అంగీకరించరు. కేంద్రప్రభుత్వ మాజీ ఆర్థికమంత్రి మూరార్జీదేశాయి కూడా ప్రభుత్వోద్యోగుల జీతాలు పెంచడానికి నిరాకరించారు. కాని బ్రహ్మాండమైన పోరాటాలు, బంద్‌లు జరపడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు 1967 లో రు. 130/. కోట్లు చెల్లించక తప్పలేదు.

1967 జనవరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగులు 4 లక్షలమంది 7 రోజులపాటు సమ్మె జరిపిన సందర్భంగూడా మన రాష్ట్ర ప్రభుత్వం యిదే చేయక తప్పలేదు.

పశ్చిమబంగాల్‌లో ఆ మధ్య జరిగిన దీర్ఘకాలంగా నష్టం సంభవిస్తోందనేదానిలో అధిక ధరలకు దూది కొనుగోలు చేయవలసి వచ్చినప్పుడు మిల్లర్లు యీ గొడవలేదు. కార్మికుల వేతనాల విషయం వచ్చినప్పుడే వాళ్ళు వ్యతిరేకత తెలియజేస్తారు.

తీవ్ర పోరాటం ద్వారానే జౌళి కార్మికులు తమ వేతనాలను పెంపు చేయించుకోవలసి వుందనే విషయం వీరికి తెలుసు.

రాష్ట్రంలోని వివిధ జౌళి పారిశ్రామిక కేంద్రాలలో ఐక్య కార్యాచరణ సంఘం నాయకులు వర్యటిస్తుండగా, ఎ.ఐ.టి.యు.సి. ఐ.ఎన్.టి.యు.సి. హెచ్.ఎం.ఎస్. లకు అనుబంధంఉండిన యూనియన్ల కార్మికులు, స్వతంత్ర సంఘాల కార్మికులు విరసనసమ్మె పట్ల ఐక్యత ఉత్సాహం ప్రదర్శించారు.

గ్రాట్యూటీ, వేతనంలో కనుపుతత్వం కంపాలసీ, సాంవత్సరిక ఇంక్రిమెంట్లుతోనే తక్షణ వేతన హెచ్చింపు కోసం ఏర్పడిన యీ ఐక్యకార్యాచరణ మరింత మూడుకు పోతుందనీ, మరింతగా పటిష్టవంతం అవుతుందనే నిశ్చయం తమకు కలదని సంయుక్త కార్యాచరణ సంఘం జౌళి కార్మికులకు మరొకసారి అభినందనలు తెలుపుతూ స్పష్టం చేసింది.

గణనీయంగా కార్మికుల వేతనాల పెంపుదలకై ప్రభుత్వం కృషి చేయవలసిందిగా సంయుక్త కార్యాచరణ సంఘం విజ్ఞప్తి చేసింది.

మతకలహాల అణచివేతకు యంత్రాంగం

త్వరలో ఏర్పాటు

శ్రీనగర్, అక్టోబరు 24

దేశంలో తల ఎత్తుతున్న మతకలహాలను అణచివేసేందుకు త్వరలో తగు యంత్రాంగం అమలులోకి వస్తుందని ఒక అధికార ప్రతినిధి నే డిక్కడ తెలియజేశారు.

లిఖితపూర్వకంగాను, ప్రసంగాల రూపంలోను మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిపై రాష్ట్ర సమాచార మంత్రుల సమావేశం సూచించిన చర్యలను అధికార ప్రతినిధి వెల్లడిస్తూ, పార్లమెంటు ఆమోదించిన ఆయా చట్టాలను అమలులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు.

మత విద్వేషాలను ప్రాతపూర్వకంగా, ప్రసంగాలద్వారా రెచ్చగొట్టేవారిని శిక్షించడానికి వీలుగా భారత శిక్షాస్మృతిలోని 153 వ నిబంధనను విస్తృతం చేయడం జరిగిందన్నారు.

రెండు రోజులపాటు జరిగిన రాష్ట్ర సమాచార మంత్రుల సమావేశం నేటితో ముగిసింది.

సోవియట్‌చే కాస్మాస్-306 ప్రయోగం

న్యూఢిల్లీ, అక్టోబరు 24

సోవియట్ యూనియన్ నేడు కాస్మాస్-306 అనే ఒక కృత్రిమ భూ ఉపగ్రహాన్ని నేడు అంతరిక్షంలో ప్రయోగించిందని టాస్ వార్తా సంస్థ తెలియచేసింది.

అంతరిక్ష వేదిక ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించడానికి కొన్ని పరికరాలు ఈ ఉపగ్రహం లో ఉన్నాయని టాస్ పేర్కొంది.

కాస్మాస్-306 ఉపగ్రహంనుంచి సంకేతాలు అందుతున్నట్టు బొహుమ్(జర్మనీ) అబ్జర్వేటరీ తెలియజేసింది.

ప్రభుత్వరంగంలో సెక్రటరీ ప్యాకరీ

న్యూఢిల్లీ అక్టోబరు 24

ప్రభుత్వ రంగంలో సెక్రటరీ ప్యాకరీ స్థాపన విషయంలో నూతన విధానంపై రాష్ట్రాలు అభిప్రాయాలు సేకరించేందుకు సాంకేతిక వివరాలతో కూడిన ఒక కమిటీని ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది

నంబూద్రిపాద్ ప్రభుత్వ రాజీనామా

మార్క్సిస్టు పార్టీ పొలిట్ బ్యూరో వ్యాఖ్య

కలకత్తా, అక్టోబర్ 24

భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన నున్న నాలుగు పార్టీల "సీదమైన ఎత్తుగడ" ఫలితంగా నంబూద్రిపాద్ ప్రభుత్వం పతనం అయిందని మార్క్సిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో ఆరోపించింది.

కమ్యూనిస్టులుసహా కాంగ్రెస్‌వాదులనీ, కాంగ్రెస్‌వారి సాయంతో ప్రజా తీర్పును తుడిచిపేయడానికి వారు కుట్ర చేస్తున్నారనీ మార్క్సిస్టుపార్టీ హెచ్చరిస్తూ వస్తున్నదనీ, ఆ హెచ్చరికలు నిజమయ్యాయని పొలిట్‌బ్యూరో ఒక ప్రకటనయిస్తూ తెలిపింది.

శ్రీ సుందరయ్య ప్రకటనను విడుదల చేశారు.

వెల్లింగ్టన్, తదితర మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలను ఐక్యసంఘటన ఉపసంఘంచేత ప్రాథమిక దర్యాప్తు చేయించాలని గత ఆదివారాలుగా తమపార్టీ చేస్తున్న వత్తిడిని ఈ నాలుగుపార్టీలు తిరస్కరించాయనీ ఆలాగాక ఆరోపణలను ప్రత్యక్షంగా విచారణ సంఘం చేత దర్యాప్తు చేయిస్తే ఏ ఐక్యసంఘపర మంత్రి వర్గం అయినా మనుగడ సాగించడానికి అర్హత ఉన్నదా అని తుందని, ఫలితంగా మంత్రి వర్గం కాంగ్రెస్, యితర స్వార్థపర వర్గాలకు బలైపోతుందని తమ పార్టీ తెలిపిందని యీ ప్రకటనలో తెలియచేయబడింది.

మంత్రివర్గాన్ని తాము కూలివేయటమే మని ఆర్. యస్. పి. ప్రకటించి అందరికి నాలుగు పార్టీలలో కలసిపోయి కాంగ్రెస్, యితర అభివృద్ధి నిరోధకుల ఎత్తుగడ అవలంబించిందం విమర్శించినది.

కేరళ ఎజమాన వర్గ ధైర్యం పొందిన అభివృద్ధినిరోధక శక్తులు బెంగాల్లో కూడా అదేరీతిలో ప్రజల ఐక్యతను దెబ్బతీయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపింది. కమ్యూనిస్టు పార్టీ, బంగ్లా కాంగ్రెస్, యస్. యస్. పి. ఫార్వర్డ్ బ్లాక్, వైఖరి అభివృద్ధి నిరోధకులకు తోడ్పడేదిగా వుంది అని తెలిపింది.

ఆర్. యస్. పి. లాంటి పార్టీలు తొడ్పాటును ప్రకటించిన మార్క్సిస్టుపార్టీ నూతన మంత్రివర్గం ఏర్పాటు చేసే అవకాశంలేదని అన్నారు.

"మేము ఒకసారి మా గొంతులు కోసుకొన్నాం తిరిగి చెయ్యం." అని సుందరయ్య అన్నారు.

శ్రీ ఆర్. శంకర్ వ్యాఖ్య

ఇలక ఏమీ దిగమింగడానికి లేదు గనుక మార్క్సిస్టులు మంత్రివర్గానికి రాజీనామా చేశారని మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ నేడు క్విలన్‌లో వ్యాఖ్యానించాడు.

శ్రీ వాడ్ పాయ్

నేటితో కేరళ ప్రజలకు విముక్తి కలిగిందని జనసంఘ అధ్యక్షుడు శ్రీ వాడ్‌పాయ్ నేడు లక్నోలో వ్యాఖ్యానించాడు.

మంత్రివర్గం పతనం కావడానికి మార్క్సిస్టులదే పూర్తి బాధ్యత అని కేరళలో మన్నిర ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం లేదనీ, కనుక రాష్ట్రపతిపాలన విధించి త్వరలో మధ్యంతర ఎన్నికలు జరపాలని అన్నారు.

శ్రీ ఎస్. కుమారన్ వ్యాఖ్య

రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎస్. కుమారన్, నంబూద్రిపాద్ మంత్రి వర్గ పతనంపై తిరువనంతపురంలో వ్యాఖ్యానిస్తూ ఐక్యసంఘటన భాగస్వాముల సహకారంతో ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను పరిశీలిస్తున్నామని కాని కాంగ్రెసు మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే సమస్యే లేదని అన్నారు.

కేంద్రమంత్రి శ్రీ గోవిందమీనన్ వ్యాఖ్య

1967 సార్వత్రిక ఎన్నికల అనంతరం కేరళలో ఐక్యసంఘటన ప్రభుత్వం ఏర్పడినప్పుడే ఇటువంటి పరిస్థితి ఏర్పడుతుందని చెప్పానని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ ఏ. గోవిందమీనన్ త్రిచూర్‌లో వ్యాఖ్యానించారు.

ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి వ్యాఖ్య

కేరళ మంత్రివర్గం పతనం కావడం సుంచి. అది పతనం కావడానికి దారితీసిన పరిస్థితుల నుంచి దేశం ఎన్నో పాఠాలు నేర్చుకోవచ్చునని ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ పాదిక్ అలీ నేడు న్యూఢిల్లీలో వ్యాఖ్యానించారు.

శ్రీ గోరే వ్యాఖ్య

కేరళ ఐక్య సంఘటన పతనం కావడం ఏమంత పెద్ద ఆశ్చర్యపడేదీ కాదని, అది అంతకాలం మనగలగడం ఆశ్చర్యమని సి. ఎస్. పి. ఛైర్మన్ శ్రీ ఎస్. జి గోరే నేడు పూనాలో పేర్కొన్నారు.

బెంగాల్ ఐక్య సంఘటన కూడా ఇదే విధంగా కొద్దిరోజులలో సంభవించి వచ్చునన్నారు.

మార్క్సిస్టేతరులపై మార్క్సిస్టుల దాడులు

అలెప్పీ, అక్టోబరు 25

నంబూద్రిపాద్ ప్రభుత్వం రాజీనామా తడువరి అలెప్పీ, కన్ననూర్, త్రిచూర్ తదితర పట్టణాల్లో మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలు మార్క్సిస్టేతర పార్టీలపై దాడులు జరిపారు.

అలెప్పీలో రెండుచోట్ల వారి దాడుల ఫలితంగా గాయపడిన నలుగురిని ఆస్పత్రిలో చేర్చారు.

అలెప్పి ఉత్తర, దక్షిణ శివార్లలో కొన్ని బోర్డు తాకిడు రహదారులపై వాహనాలు రవాణా గత రాత్రి నిలిచిపోయింది. రహదారుల ప్రక్కన చేరిన మార్క్సిస్టు కార్యకర్తలు వాహనాలను ఆపుచేసినట్లు, అనేక వాహనాలు పైన్లు తొలగించారని పోలీసులు చెప్పారు.

కన్ననూర్‌లో గత రాత్రి కాంగ్రెసువారి ప్రదర్శనపై మార్క్సిస్టులు దాడి చేసి ఇద్దరిని గాయపరిచారు. వారిద్దరినీ ఆస్పత్రిలో చేర్చారు.

ఇక్కడికి సమీపంలోని చాలంలో జరిగిన మరో సంఘటనలో నలుగురు గాయపడ్డారు.

నాలుగు పార్టీల నాయకులు కేరళ ఐక్యసంఘటనకు ద్రోహం చేశారని ఆరోపిస్తూ అందుకు నిరసనగా దేశమంతటా ప్రత్యేకించి కేరళలో నిరసన ప్రదర్శనలు, సభలు జరుపవలసిందిగా మార్క్సిస్టు పార్టీ పొలిట్ బ్యూరో విజ్ఞప్తి చేసింది.

కాంగ్రెస్, కేరళ కాంగ్రెస్, ముస్లింలీగ్ ఆర్. ఎస్. పి. కమ్యూనిస్టుపార్టీ ఐ.ఎస్.పి. లాన్న సభ్యులు ఓటింగ్ ద్వారా ఐక్యసంఘటనను కృతఘ్నంగా హత్యచేశారని మార్క్సిస్టు పార్టీ కేరళ రాష్ట్ర కమిటీ ప్రకటించింది.

ప్రజా సమితిచే ప్రత్యక్ష కార్యాచరణ ఉద్యమం విరమణ

హైదరాబాదు, అక్టోబరు 25

ప్రత్యక్ష కార్యాచరణ ఉద్యమాలకు స్వస్తి చెప్పాలని తెలంగాణా ప్రజా సమితి నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

ఇందు కనుగుణంగానే నిన్నటి నుంచి ప్రారంభించ తలపెట్టిన సామూహిక నిరాహారదీక్షల ప్రతిపాదనను వదులుకున్నారు. సామూహికదీక్షలు చేస్తున్న విద్యార్థి నాయకుల్ని దీక్షలు విరమింప వలసిందిగా కోరారు.

డిసెంబరు చివరివారంలో హైదరాబాద్‌లో ప్రజాసమితి రాష్ట్ర సదస్సు జరపాలని నిర్ణయించారు.

పర్వర్ట్‌బాక్ నాయకునివ్యాఖ్య

కాంగ్రెసేతర ప్రభుత్వం, కాంగ్రెసేతర పార్టీల చేతుల్లో ఓడిపోవడం అత్యంత దురదృష్టకరమని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ ఉపాధ్యక్షుడు శ్రీ, పి. కె మూకర్జీ నేడు మదురైలో వ్యాఖ్యానించారు.

శ్రీ సురేంద్రమోహన్

అవినీతి విషయంలో కాంగ్రెసు ప్రభుత్వానికి ఏమాత్రం తీసిపోదని ఐక్యసంఘటనకు ద్రోహం చేశారని ఆరోపిస్తూ అందుకు నిరసనగా దేశమంతటా ప్రత్యేకించి కేరళలో నిరసన ప్రదర్శనలు, సభలు జరుపవలసిందిగా మార్క్సిస్టు పార్టీ పొలిట్ బ్యూరో విజ్ఞప్తి చేసింది.

కాంగ్రెస్, కేరళ కాంగ్రెస్, ముస్లింలీగ్ ఆర్. ఎస్. పి. కమ్యూనిస్టుపార్టీ ఐ.ఎస్.పి. లాన్న సభ్యులు ఓటింగ్ ద్వారా ఐక్యసంఘటనను కృతఘ్నంగా హత్యచేశారని మార్క్సిస్టు పార్టీ కేరళ రాష్ట్ర కమిటీ ప్రకటించింది.

త్రిచూర్‌లో లాఠీచార్జి

త్రిచూర్‌లో నేడు లాఠీచార్జి జరిగింది. తిరువనంతపురం, కాలికట్, కన్ననూర్‌లలో హర్తాళ్ జరిగింది. నేడు కేరళలో రెండు గంటలపాటు మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలు సమ్మె చేసుకుంటల్లు ఇబ్బంది నడవలేదు.

తిరువనంతపురంలో దాదాపుగా దుకాణాలన్ని మూసివేయబడ్డాయి.

త్రిచూర్‌లో పోలీసులకు విద్యార్థులకు ఘర్షణ జరిగింది, ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసుల స్వల్పంగా లాఠీచార్జి చేశారు.

క్విలన్‌లో రెండు వందలమంది మార్క్సిస్టు కార్యకర్తలు నేడు టార్పిలైట్లతో ప్రదర్శనలు జరిపారు. మార్క్సిస్టేతర పార్టీలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

సంబూద్రిపాద్ ప్రభుత్వం పతనం చెందినందుకు తమ సంతోషం వ్యక్తపరుస్తూ కాంగ్రెసు అధికారప్రతినిధులు కేరళ విద్యార్థి యూనియన్ కూడా ప్రదర్శనలు జరిపింది

కొట్టాయంలో ఈవార్త తెలియగానే సోప్యాక్టరీలలోని మార్క్సిస్టుపార్టీకి చెందిన కార్యకర్తలు బయటకు వచ్చేశారు. తదనంతరం వీరు ప్రదర్శనలు జరిపారు

కేరళలో మార్క్సిస్టుపార్టీ మంత్రివర్గం ఓటమి ప్రభావం ఎట్టిచూబెంగాల్ ఐక్యసంఘటనపై ఏమీ వుండదని పశ్చిమబెంగాల్ కాంగ్రెసేతర పార్టీలు భావిస్తున్నాయి.

కేరళలో నెలకొనిచిన పరిస్థితిని గమనిస్తున్నానని ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ పేర్కొన్నారు.

కేరళ మంత్రివర్గ పతనంవల్ల బెంగాల్ ఐక్యసంఘటన మంత్రివర్గంపై ఎటువంటి ప్రభావం వుండదని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు, కమ్యూనిస్టుపార్టీకి చెందిన మంత్రి శ్రీ సోమనాథ లహిరీ, ఆర్.ఎస్.పి.కి చెందిన శ్రీ నానిభట్టాచార్య పేర్కొన్నారు.

రాష్ట్రపతిపాలన, మధ్యంతర ఎన్నికలు కేరళలో తప్పనిసరి అని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

నిజలింగప్పతో కేరళ కాంగ్రెసు నాయకుల సంభాషణ

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పతో కేరళ కాంగ్రెసునాయకులు నేడు బెంగళూరులో సంభాషణలు జరిపారు.

కేరళలోని ఎన్నికల పరిస్థితి అన్నదు తనకు తెలియజేయ వలసిందిగా నిజలింగప్ప వారిని కోరినట్టు తెలుస్తోంది.

లెనిన్ శతజయంతి సందర్భంగా

సాహిత్య వారోత్సవం

నవంబరు 2 వ తేదీ నుండి

20% ప్రత్యేక తగ్గింపు

సాహిత్య గ్రంథాలు

		రు.
మహోదయం (గురజాడ జీవిత సాహిత్యాలు)	కె. వి. కరుణారెడ్డి	12—00
సాహితీ సుగతుని స్వగతం (వివిధ సాహిత్య వ్యాసాలు)	తిరుమల రామచంద్ర	7—00
స్వరాజ్యంలో పెద్దల బాలశిక్ష	కిషన్‌చందర్	2—00
మధుర స్వప్నం	రాహుల్ సాంకృత్యాయన్	5—00
బాసో కథలు	బాగంటి సోమయాజులు	3—00
పిచ్చేశ్వర్రావు కథలు	అట్లూరి పిచ్చేశ్వర్రావు	3—00
విన్నపీ – కన్నపీ	,,	1—80
పంజరం	పెద్దిభొట్ల సుబ్బరామయ్య	3—00
మృత్యుంజయులు	బొల్లిముంత శివరామకృష్ణ	3—00
శంఖారావం	గజ్జల మల్లారెడ్డి	2—50
ఫల సేకరణ (తాగూర్ ఫ్రూట్ గాదరింగ్స్‌కు అనువాదం)	చలం	3—00
వైతాళికులు	సంకలనం . ముద్దుకృష్ణ	5—00
ఉమర్‌ఖయ్యాం	ముద్దుకృష్ణ	2—50
పది రూపాయలనోటు	కిషన్ చందర్	3—00

—: పోస్టేజి అదనం :—

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

పులివెందుల కాలువ నిర్మాణ పోరాటం

రామకృష్ణారెడ్డి ప్రభృతులకు అభినందన

ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గ తీర్మానం; ప్రభుత్వ అమానుష చర్యల ఖండన

విజయవాడ, అక్టోబరు 24

కడపజిల్లా పులివెందులకాల్వ నిర్మాణం బేషరతుగా జరగాలని కోరుతూ నిరాహారదీక్ష జరిపిన రామకృష్ణారెడ్డి దంపతులను, సత్యాగ్రహంలో పాల్గొన్న ప్రజలను ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం అభినందించింది.

సత్యాగ్రహులపై ప్రభుత్వం జరిపిన అమానుషకాండను ఖండించింది.

విజయవాడలో యిటీవల సమావేశమైన కార్యవర్గం యీ క్రింది విధంగా తీర్మానించింది:

కడపజిల్లా పులివెందుల కాల్వ నిర్మాణం బేషరతుగా జరగాలని కోరుతూ నిరాహారదీక్ష జరిపిన రామకృష్ణారెడ్డి దంపతులను, సత్యాగ్రహంలో పాల్గొన్న ప్రజలను ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం అభినందిస్తూ పులివెందుల ప్రాంతం ప్రజల న్యాయమైన కోర్కెను మన్నించి తక్షణం కాల్వ నిర్మాణానికి పూనుకోవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కార్యవర్గం డిమాండ్ చేస్తుంది.

శాంతియుత సత్యాగ్రహంలో పాల్గొన్న పులివెందుల ప్రాంత ప్రజలపై అమలు జరిపిన అమానుషమైన దమనకాండను, గుడ్డిదాడి విన్న ఇబ్బర్లలో త్రిప్పిన వాళ్ళపక చర్యలను కార్యవర్గం తీవ్రంగా ఖండిస్తోంది.

ఇందుకు బాధ్యులైన పోలీసు అధికారులపై బహిరంగ విచారణ జరిపి తీవ్రంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం కోరుతుంది

పారిశ్రామిక వివాద పరిష్కారానికి గాంధీపథం

రాష్ట్రపతి వి.వి. గిరి ఉద్బోధ

పాట్నా, అక్టోబరు 24

పారిశ్రామిక వివాదాలను పరిష్కరించుకొనుటలో గాంధీ మార్గాన్ని అవలంబించవలసిందిగా రాష్ట్రపతి వి. వి. గిరి నేడిక్కడ ఉద్బోధించారు.

బీహార్ వాణిజ్య మండలిలో మహాత్మా గాంధీ, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూల చిత్రపటాల్ని ఆవిష్కరిస్తూ శ్రీ వి. వి. గిరి గాంధీ మార్గాన్ని అవలంబించవలసిన అవశ్యకతను గూర్చి హెచ్చరించారు.

'తన వ్యూల ద్వారా గాంధీ అదృశ్యవ్యక్తి అయ్యాడు. భౌతిక విజయాలకన్న ఆత్మ వివేకమే గొప్పదని ప్రపంచం గుర్తించేలా నడిచాడు. వీరల మధ్య నిలచి ప్రేమకు చిహ్నం అయ్యాడు. ఎగతీసుకొనే సమయంలో క్షిప్త ముఖ్యమన్నాడు. ఎక్కడైతే అపాయాలున్నాయో అక్కడికే వేగంగా నడిచాడు.' అని అన్నారు రాష్ట్రపతి.

మానవతా సంబంధాలన్నా పారిశ్రామిక సంబంధాలు తక్కువైనవేమీ గావు. పారిశ్రామిక వివాదాలు వెంటనే పరిష్కరించవలసిన అవసరత ఎంతైనా ఉంది. యజమానులు, కార్మికులు తమ వివాదాలను పరిష్కరించుకొనుటలో గాంధీమార్గాలను అవలంబించటం ఎంతో ఉత్తమం' అని అన్నారు

భారతదేశ ప్రథమ రాష్ట్రపతి కీ. శే. రాజేంద్రప్రసాద్ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ 'అయన విజయమైన అజాతశత్రువు' అని కొనియాడారు. 'స్వాతంత్ర్యోద్యమ చిహ్నం. నవభారత నిర్మాత' అని శ్రీ నెహ్రూను కొనియాడారు.

మార్క్ విలువపెంపు

[7వ పేజీ తరువాయి]

మార్కెట్‌లోని అస్థిరతను ఇది తొలగిస్తుందని తెలిపింది.

ఫ్రాన్స్ హర్షం

మార్కు విలువ హెచ్చింపుకు విడిగా ఫ్రాన్స్ హర్షించింది. ఫ్రాన్సు ఆర్థిక వ్యవహారాల మంత్రి ఎడ్మండ్ డీమోంక్ ఇది ఆనందకరంగా దని ఫ్రెంచి ఆర్థిక మంత్రి చెప్పారు.

మారకపు విలువ 8.2888 శాతం హెచ్చింపుచేయడంవలన ఫ్రాంక్‌పై వత్తిడి తగ్గుతుందని. బహుశా ఫ్రాన్స్‌లోనికి విరివిగా విదేశీ పెట్టుబడులు తిరిగిరావడానికి దోహదం చేస్తుందని బ్యాంకర్లు చెప్పారు.

ఫ్రాన్స్‌తో వ్రదాన వాణిజ్య భాగస్వామి అయిన పశ్చిమ జర్మనీ ఆర్థిక వ్యవస్థను దక్కించుకోవటానికి ఇది దోహదం చేస్తుందని ఆశిస్తున్నామని ఫ్రెంచి ఆర్థిక మంత్రి చెప్పారు.

భారత్‌పై ఎటువంటి ప్రభావం వుండబోదు

న్యూఢిల్లీ, అక్టోబరు 25

పశ్చిమ జర్మనీ మార్కు విలువ హెచ్చింపు భారతదేశ ఆర్థిక వ్యవస్థపై ఎటువంటి ప్రభావాన్ని కలిగించదని అధికార వర్గాలు నేడిక్కడ చెప్పాయి.

మార్కు విలువ 8.5 శాతం హెచ్చింపడం వలన భారతదేశ సరకులు జర్మనీలో కొనుగోలు చేయడానికి చౌక అవుతాయి. అయితే ఇంత క్రితం జర్మనీకి అన్య క్రింద సర్వీసింగ్ క్రింద భారతదేశం చెల్లించవలసిన మొత్తం పెరుగుతుంది.

కేవలం అంతర్జాతీయ ద్రవ్యం దృష్టి నుండి చూస్తే మార్కు విలువ హెచ్చింపు అంతర్జాతీయ సుస్థిరతను మెరుగుపరుచుతుంది: కరెన్సీ చెలామణికి సహాయపడుతుంది అని అధికార వర్గాలు తెలిపాయి. ఇంతవరకు పశ్చిమ జర్మనీపైన్న మితిలేకుండా కరెన్సీ నిల్వలున్నాయి.

మార్కుల రూపంలో పశ్చిమ జర్మనీ సహాయాన్ని తిరిగి చెల్లించడానికి భారతదేశం అదనంగా డాలర్లు సంపాదించవలసి వుంటుంది. భారతదేశ సరకులు కొంచెం ఆకర్షణీయంగా వున్నాయని జర్మన్‌లు భావిస్తున్న దృష్ట్యా జర్మనీలోనికి భారతదేశ సరకుల దిగుమతి మెరుగుపడవచ్చునని భావించబడుతుంది.

పశ్చిమ జర్మనీనుండి భారతదేశ ఎగుమతుల అర్జన పెరగనున్న దృష్ట్యా, మార్కు విలువ పెద్ద వ్యత్యాసమేమీ వుండబోదు.

1968 మార్చి 31వ తేదీవరకు భారతదేశానికి రు. 79 80 కోట్ల రుణాన్ని పశ్చిమ జర

విశాలాంధ్ర సాహితీ స్రవంతి

నా కథా రచన

—శ్రీ కొడవటిగంటి

("తెలుగు స్వతంత్ర" సంపుటి 2, సంచిక 6 లో 1949 సెప్టెంబరు 9 న ప్రచురింపబడిన శ్రీ కొ. కు. వ్యాస భాగానికి, తన తొలి రచనలపై స్వయంగా శ్రీ కొ. కు. చేసుకున్న విమర్శను పాఠకుల ఉపయోగార్థం యిక్కడ పొందుపరుస్తున్నాం—సం॥)

"నేను కథలు రాయడానికి పుట్టానను కోవడానికి అవాళలేవు. పదో ఏట ఒక స్నేహితుడికి రొమ్మిది రోజులపాటు తరగని కథ ఒకటి చెప్పాను. పదమూడో ఏట తలా తోక లేని డిటెక్టివ్ నవల, ముందు వాక్యములో ఏమిరాస్తానో నాకే తెలియకుండా కొంత రాశాను. ఏజన్సీ దాన్నిబట్టే నేను కథలు రాయడానికి పుట్టినవాణ్ణి కానని ఎవరన్నా సందేహింప వచ్చు. ఈ విషయం నా పదిహేడవ ఏట గట్టిగా బుజువయింది. నేను ఇంటరు చదువుతుండగా కథ రాయాలని నిజంగా ప్రయత్నించే సరికి నా అశక్తతమీది నాకే ఆశ్చర్యం కలిగింది.

"కథ రాయటం నిజంగా యింత కష్టమైతే కథలు రాసేవాళ్ళు-చదువు కథలు రాసే వాళ్ళు కూడా-చాలా గొప్పవాళ్ళే అనుకున్నాను. ఎందుచేతనంటే నా బుర్రలో ఒక్క వస్తువేశం స్ఫురించలేదు. స్ఫురించినదాన్ని కావ్యాలలో పెట్టడానికి మాటలే వున్నట్టు కనిపించలేదు.

"కథలు రాయాలంటే ఏం చెయ్యాలి? అవి అడుగుదామన్నా నేనేకథకుణ్ణే ఎగస.

"నా కిది సాధ్యమయ్యే పని కాదు అని దణుపు చేసుకొనేటంతకే నేను పని పెట్టుకొని దీక్షగా దణ్ణ కొద్దీ కథలు రాసి చించి పారెయ్య సాగాను. ఈ కృషి శిల్పం అలవరచుకోటానికి పనికి వచ్చింది. అనేక ఏళ్ళపాటు నేను కథలు రాయటంలో శిల్పాన్నితప్ప మరేమీ లక్ష్య పెట్టలేదు.

"మొదటినుంచీ నాకు నేనే విమర్శకుణ్ణి. నా కథలు పత్రికలలో పడటం ఆరంభమైన తరువాతకూడా మా తమ్ముడు కృష్ణమూర్తికి తప్ప యింకెవరికీ నేను కథలు రాస్తున్నానని తెలియదు.

"నేనట్లా దాగి ఉండటానికి కారణం ఉన్నది. తెలుగు పత్రికల్లో ఏదే కథలూ, ఇంగ్లీషు పత్రికల్లో వేరే కథలూ చదివి పోల్చి చూసే తెలుగు పత్రిక ఇంటర్వ్యూ చేస్తూనా [illegible] పత్రికల్లో దాగా చెప్పి తిరిగి, కథనంలో కొంత సామర్థ్యం కలిగేవరకూ అజ్ఞాతంగా ఉండటమే మంచిదనిపించింది. మొట్టమొదటిసారి పత్రికలో అచ్చయిన నా కథ 'ప్రాణాదికం,' దాన్ని శ్రీ ఆంధ్ర కేసరిగిరావుగారు 'గృహలక్ష్మి'లో అచ్చువేయడమే కాకుండా అనేక ప్రకటితమైన కథలలో అగ్ర స్థానం యిచ్చినా, నా భయం తీరలేదు. కథా రచనలో ఆంధ్ర కేసరిగిరావుగారు నాకిచ్చిన ప్రోత్సాహం అంతా ఇంతా కాదు.

"కొత్తగా కథలు రాయడము ఆరంభించినవాడు నామాదిరిగా శిల్పానికి ప్రాముఖ్యం యివ్వటం నా కర్తవ్యంకాదు లేదు, కాని, నా మాదిరిగా సాంఘిక ప్రయోజనాన్ని తృణీకరించమని మట్టుకు సలహా యివ్వను.

"నా కథల్లో అప్పట్లో ఏ ప్రయోజనము లేదని కాదు. జీవితంలో నేను చూసిన మనస్తత్వాలలోని లోపాలు విమర్శిస్తూ మచ్చుతలను సృష్టించేవి 'కుటుంబరావు పాత్ర పోషణలో అద్వితీయ ప్రతిభ మూపుతున్నారు' అన్నమాట కూడా సంపాదించాను. కాని నేనవలంబించిన వ్యక్తివాదం వల్ల నా ప్రయోజనం కొనసాగిదేమోగాని సాంఘిక ప్రయోజనం నా కథల్లో మృగ్యమయింది. ఈ కాలంలో సాంఘిక స్వరూపాన్ని గురించిన విజ్ఞానం ప్రజల్లోనూ వ్యాప్తి చెందింది. వ్యక్తుల దుర్వ్యవహారవల్లనే సమస్యలు అధోగతికి వుంటవని. అది మారితే యిది మారుతుందనీ యీ నాడెవరూ భావించడం అవసరంలేదు. అర్థిక రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా మనకు ప్రవృత్తులుమారుతాయనేది ఈ నాడు అందరూ సులభముగా గ్రహించవచ్చు.

"శిల్పంమీద దృష్టి కేంద్రీకరించడంవల్ల నాలో చాలా దురలవాట్లు కలిగాయి. మొదటిది ఏ విషయం తీసుకుని అయినాసరే కథ రాసెయ్యటము. రెండోది, అప్పయిన కథలను గురించి పట్టించుకోక పోవడము. (నేను రాసిన కథల కట్టింగులు కూడా ఎన్నడూ దాచిపెట్టుకోలేదు - ఈ విధంగా నా పాత కథలు వందకుపైగా పోయాయి.) మూడోది, రాసుకున్నది తిరిగి చూసుకోక పోవడం. నాలుగోది, ఎన్నికథలు రాసినా, వాటిని ఎంతమంది మెచ్చుకున్నా తృప్తిలేక పోవడం, వాటినెవరైనా తిడితే ఈగ వాలినట్టుగా కూడా లేకపోవడం...ఆశక్తిగల కథ కుదికి ఉండవలసిన లక్షణాలు లేవు.

"దీనికి తోడు ఇంకొక ఆలోచన కూడా నన్ను బాధించసాగింది, నేనెప్పుడూ బుద్ధిపూర్వకంగా ఇతివృత్తాలు 'చేతివాటు' చెయ్యలేదు. కాని నేను రాసే కథలలో ఇంగ్లీషు సాహిత్య ప్రభావం లేదా? అని ఇంగ్లీషు కథలకు తర్జుమాలు కాకపోవచ్చు గాక! అయిపోయే అవకాశం లేదా? నా కథల్లో ఏ కథన్నా తీసుకుని 'ఇది తెలుగు వాడు తప్ప రాయలేడు' తెలుగు వాళ్ళలో కూడా నేను తప్ప యింకెవరూ రాసికుంటానికి వీల్లేదు' అనుకోవటానికుందా? లేదు.

"'తారయ్య' అనేకథరాసి చాలాగొప్పపని సినట్టు సంతోషించాను, నా కథ చూచి నాకు తృప్తికలగడం అదే మొదటిసారి. ఆ కథను తెలుగువాడుతప్ప రాయలేడు. తెలుగు వాళ్ళకోసం కూడా నేను తప్ప మరొకరు రాసే అవకాశంలేదు. 'తారయ్య' రాసేటికి నేను కథారచన ఆరంభించి పదేళ్ళైంది! ఆ కథదాకనే నేను దుఃఖప్రపంచంనుంచి వాస్తవిక ప్రపంచంలోకి రావటం మొదలు పెట్టాను. ఈ రావటం పూర్తి కావటానికి రెండేళ్ళు పట్టింది. ఈ మార్పుకంతకూ యుద్ధం చాలా తోడ్పడింది.

"రచయితలకు బిడియాలు (ఇన్‌హిబిషన్స్) ఉంటవాడు. బిడియాలు అభివృద్ధి వికోరకాలు. నేను చాలా బిడియాలతో యుద్ధం చేసిన దాణ్ణి కనుక యీ విషయం గట్టిగా చెప్పగలను. కళ్ళ ఎదుటగా కనిపించే జీవితాన్ని కథల్లోకి ఎక్కించడానికి నాకు బిడియంగా ఉండేది. నా కళ్ళ ఎదుట కాంగ్రెసు ఉద్యమాలు, లాఠీ ఛార్జీలు జరిగితే వాటి గురించి నేను రాయలేదు, దారిద్ర్యం నన్ను వేధిస్తున్న రోజుల్లో నేను ప్రణయ కథలు రాశాను. డబ్బుకోసం రాసుకునే అస్పరిష్టుడు తప్ప కళాదృష్టి ప్రజలకు ఎదుటగా వుండే విషయాలను గురించి రాయగూడదనీ, ప్రజలందరికీ వుండే విశ్వాసాలను బలపరచ కూడదనీ అనిపించేది. కాంగ్రెసునుగురించి వ్రాసిన రెండు కథలలోనూ, కపట కాంగ్రెసు వాదులను అవహేళన చేశానుగాని, కాంగ్రెసు ఉద్యమం ప్రజలలో రేకెత్తించిన ఉత్సాహాన్ని బలపరచలేదు. అట్లాగే జాతీయతను గురించి రాసిన ఒక్క కథలోనూ జాతీయత విషయంగా ప్రచారం చేసే వాళ్ళని అవహేళన చేశాను 'అవతలి' వేపు ఉండే సత్యాన్ని అన్వేషించడంలో వుండే ఉత్సాహాన్ని నాకు 'ఇవతలి' వేపు సత్యాన్ని బలపరచడంలో ఉండేది కాదు. ఇది చాలా నిష్ప్రయోజనకారి అని నేను యీనాడే కథకులకు వేరే తెలియజెప్పవలసిన అవసరం వుందిడు.

"సామ్యవాదమూ, సోషలిజమూ, కమ్యూనిజమూ డయలెక్టికల్ మెటీరియలిజమూ, మార్క్సిజమూ, అనేమాటలు నన్నుచుట్టుముట్టి నప్పుడుకూడా నేను వాటిని గురించి సరియైన అభిప్రాయాలు సంపాదించడానికి ప్రయత్నించనేలేదు. జీవితం నాకు అయోమయంగా కనిపించింది. ఆ అయోమయత్వం జీవితంలో స్వతస్సిద్ధంగా వుంటానే విశ్వాసంతో దాన్ని కూడా కథలలో పెట్టాను. వాటిని తీవ్రంగా విమర్శించినవాడు లేకపోవడం నాదురదృష్టం.

"కాని జీవితము, కళలూ గూడా నిత్యమూ కలిగించే అసంతృప్తి నుంచి బయట పడటానికి ఎన్ని ప్రయత్నాలన్నా చేయవలసి వచ్చింది—మార్క్సు 'కాపిటల్' చదవటంతో సహా మార్క్సిజం గురించి చదవడం నాకు చాలా మేలు చేసింది. సంఘవ్యాధిని గురించి నేను కొంత అర్థం చేసుకో గలిగాను. కాని అది కూడా ముఖ్యవిషయం కాదు నా మాదిరిగా కథలు రాసుకునేవాడికి ముఖ్యమైన సంగతేమంటే, కథలవల్ల సాధించగలిగినసాంఘిక ప్రయోజనం గురించి అంతో ఇంతో స్పష్టమైన అభిప్రాయం లేర్పరచటం.

"ఈపాటి జ్ఞానోదయం కలగగానే నేను చేసిన మొదటి రచన 'కులంగాడి అంత్యక్రియలు', అటు తరువాత రాసిన కథల్లో మన సత్వం గురించి గాని కబుర్లు రాయటం మానేసి అమన సత్వాన్ని ఆడించే సాంఘిక శక్తులనుకూడా చిత్రించడం మొదలుపెట్టాను. 'నీ కథలు వెనక వున్నట్లూగా లేవు. అవే దాగున్నాయి.' అని కొందరు అభిమానులు నన్ను హెచ్చరించసాగారు...

నేను అభ్యుదయ వాదిని సాహిత్యంద్వారా మనుష్యులు ఉత్తేజితు లవుతారనీ, జీవితాన్ని అర్థం చేసుకోగలుగుతారనీ, వారిభావాలు ముందుకుపోతాయనీ నా దృఢ విశ్వాసం.

"ఐతే, నేను మధ్యతరగతి సంస్కారం కలవాణ్ణి. ఈ సంస్కారంతో నేను అభ్యుదయ రచనలు చేయగలనుగాని ప్రజా సాహిత్యమూ గ్రామీకవర్గ సాహిత్యమూ, సృష్టి చేయలేను. అందుచేత నా రచనలు ప్రకాశామాన్యాన్ని, గ్రామీకులనూ ఉత్తేజపరచలేవు. కాని మధ్య తరగతి వారిలో ప్రజా జీవితానికి అనుకూలించే పరివర్తన తెచ్చే అవకాశం వుంది. ఈ పని ఎంత విజయవంతంగా చెయ్యగలిగితే నేనంత ఉత్తమ కథకుణ్ణి అనిపించుకొంటాను.

అజమ్‌ఘోష్ స్మారక భవన శంకుస్థాపన అక్టోబరు 26 న

అజమ్‌ఘోష్ స్మారక భవనపు ప్లానులు ధిల్లీ కార్పొరేషన్‌చే ఆమోదింపబడిన పరిదిలో శంకుస్థాపనోత్సవం అక్టోబరు 26 వ తేదీన కామ్రేడ్ యస్. వి. ఘాటేచే జరుపబడనున్నది. భవన నిర్మాణం వెంటనే ప్రారంభమవుతుంది.

ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, ద్విగుణీకృతోత్సాహంతో నిధి విప్రోగుచేసి, భవన నిర్మాణాన్ని అచిర కాలంలో పూర్తిచేసేందుకు తోడ్పడవలసిందిగా అజమ్‌ఘోష్ స్మారకనిధి కేంద్ర కార్యాలయం కామ్రేడ్సందరికీ విజ్ఞప్తి చేస్తున్నది.

శ్రీ కొడవటిగంటి సాహిత్యం

ఆయన నలుబదేళ్ళ సాహిత్య కృషిపై ఒక పరిశీలన

శ్రీ రాచమల్లు రామచంద్రారెడ్డి

ప్రఖ్యాత అభ్యుదయ రచయిత శ్రీ కొడవటిగంటి కుటుంబరావు షష్టిపూర్తి సందర్భంగా విశాలాంధ్ర ప్రచురణాలయం "సాహిత్య ప్రయోజనం" పేరున శ్రీ కొ. కు. వ్యాసావళిని గ్రంథ రూపంగా ప్రచురించింది. ఆ గ్రంథానికి పరిచయ రూపంగా సాహిత్య త్రైమాసిక 'సంవేదన' సంపాదకులు శ్రీ రాచమల్లు రామచంద్రారెడ్డి వ్రాసిన శ్రీ కుటుంబరావు సాహిత్య సమీక్షను యీ దిగువ యిస్తున్నాం.

—సం॥



కొడవటిగంటి కుటుంబరావు

కొడవటిగంటి కుటుంబరావుగారికి యీ అక్టోబరులో అరవైయేండ్లు నిండుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన వ్యాసాలను యేరి, సంకలనంచేసి, పుస్తకంగా అచ్చువేయాలని రమణారెడ్డిగారూ, విశాలాంధ్ర ప్రచురణాలయం వాళ్ళూ అనుకున్నారు. రమణారెడ్డి నాకు గానీ, ప్రచురణాలయం సంపాదకులైన తుమ్మల వెంకట్రామయ్యగారు గానీ ఒక్కొక్కరే యీ పనిచేయగల సమర్థులు. అయినా యెందుకో యీ పనిలో నన్నూ భాగస్వామిగా వుండమన్నారు. ఆ గౌరవానికి మురిసిపోయి సరేనన్నాను. తీరా తెప్పరిల్లేటప్పటికి యీ సంకలనానికి పరిచయం రాసే భారం నా మీద పడింది.

కుటుంబరావుగారిని నేను పరిచయం చేయడమేమిటి - సూర్యుణ్ణి చూపించడానికి దివిటీ పట్టినట్లు! నా విద్యార్థి దశలో, రాయప్రోలు, దేవులపల్లి, విశ్వనాథ, నండూరి వగైరాల రచనలు చదివి అలౌకిక నంద రెండు చేతులా అందుకుంటూ వుండిన దశలో, చలం, ముద్దుకృష్ణ, రామస్వామి చౌదరిలాంటి వాళ్ళ రచనల మీద విచక్షణతో తర్జన భర్జనలు చేసుకుంటూ వుండిన దశలో, ఒక రోజు హఠాత్తుగా కుటుంబరావుగారి కథల సంపుటి ఒకటి చేతికందినపుడు, యేదో చిత్రమైన అనుభూతి కలిగింది. యేదో కొత్తలోకం నా కనుల ముందు నిలిచినట్లు, కొ. కు. ను నేనే డిస్కవర్ చేసినట్లు, ఒక కొత్త ప్రపంచం మీద నేనే ఆధిపత్యం సంపాదించినట్లు. ఒక విజయ గర్వంలాంటి అనుభూతి అది. అలాంటి కుటుంబరావుగారిని నేను. పరిచయం చేయడమేమిటి?

ఆ మాటకి వస్తే కుటుంబరావుగారికి ఎవరి పరిచయమూ అక్కర్లేదు. సుమారు 40 సంవత్సరాలుగా తెలుగు సాహిత్య ప్రపంచానికి ఆయన ఒక దిగ్గజంలా వున్నారు. అభ్యుదయ సాహిత్యానికి ఇన్‌స్పిరేషన్‌గా, ఆధునిక వచన వికాసానికి పట్టుగొమ్మగా, కథాప్రకారదయతలకు మార్గదర్శకుడుగా, యువకుల సాహిత్య ప్రయోగాలకు గీటురాయిగావున్నారు. ఆలాంటి వాణ్ణి పరిచయం చేయవలసిన అవసరమేమీ లేదు. కాని అనేక దశాబ్దాలుగా ఆయన రాసిన వ్యాసాలను - అన్నిటినీ కాకపోయినా, కొన్నిటినైనా-సంపుటీకరించి, చెల్లాచెదరుగా వున్న ఆయన అభిప్రాయాలకు గ్రంథరూపం ఇవ్వడం తెలుగువారి కర్తవ్యం. ఆయన 60 వ జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని ఐనా తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన సేవనూ, తెలుగు జాతి సంస్కృతి వికాసానికి ఆయన చేసిన దోహదాన్ని కృతజ్ఞతాపూర్వకంగా స్మరించుకోవడం మన ధర్మం. నేను చేస్తున్న పని అదే.

* * *

ఈ వ్యాసాలలో దాదాపు అన్నీ సాహిత్యానికి సంబంధించినవే. ప్రధానంగా సాహిత్య ప్రయోజనానికీ. సాహిత్యశిల్పానికీ సంబంధించి నవి. సమాజానికీ, సాహిత్యానికీగల సంబంధంగురించి అత్యంత స్పష్టమైన అచ్చితమైన అవగాహన వున్నవాడుగానీ సాహిత్య ప్రయోజనం గురించి యింతసూటిగా, ఇంత అసందిగ్ధంగా చెప్పలేము. సాహిత్యం పాఠకుని సంస్కారాన్ని పెంచే ప్రక్రియలో "సంస్కారం పెడగుచున్న కొద్దీ దట్టి రూపమైన న్యాయమూ, నీతి తరిగిపోవాలి, ఇన్నుడు న్యాయ దట్టం చేసేవని అన్నుడు సంస్కారమే చేస్తుంది. (ఈనాడు మనం మన ఆప్తవాళ్ళతో సహగమనంచేయకుండా వుండడానికి ఒక దట్టం అవసరంలేదు)" అని సమాజ పరిణామానికి. సాహిత్యానికీగల సంబంధాన్ని కుటుంబరావుగారు 1937 లోనే చెప్పి కలిగినారు. నాకు తెలిసినంతవరకు, సాహిత్యాన్ని "a great civilizing medium' అన్నగురజాడ తర్వాత, సాహిత్య ప్రయోజనం గురించి యింత స్పష్టమైన అవగాహన గలవాళ్ళు తెలుగులో మరొకరు కనిపించరు. సాహిత్యంలో అభ్యుదయకరమైన మార్పువచ్చినప్పుడు దాన్నికొంతమంది వ్యతిరేకించినారు. దానికి మూల కారణమేమిటో కుండబద్దలు కొట్టినట్లు కుటుంబరావుగారే చెప్పగలరు: "అభ్యుదయ సాహిత్యం ఒక ప్రబలమైన సామాజికశక్తి. సామాజిక శక్తులు పెరగటం సమాజాన్ని దోపిడి చేసేవారికి రుచించదు." అలాగే, సాహిత్య నిత్యయౌవనత్వంయొక్క అవసరాన్ని "ప్రతిరోజు వాళ్ళు తమకు కావలసిన సాహిత్యాన్ని తాము సృష్టించుకోవాలి," అనే వాక్యంలో స్ఫురింపగల వాళ్ళు. "శంకరాచార్యుడయేది ఆయన తాతఅయేది. గడచిపోయిన యుగాల సాహిత్యాన్ని క్రమాణంగా చెప్పే వాడు వంపన చేస్తున్నాడని రూఢిగా చెప్పవచ్చు", అంటూ భక్తి, స్తుతి, పురాణేతిహాసాదియావత్తు పాత సాహిత్యంలోని ప్రమాదం యేమిటో గొంతెత్తి హెచ్చరించగల వాళ్ళు అరుదు"..... జీవితపు మారుమూలలకూ వెలుగు తీసుకరాలేనిది సాహిత్యమేమి?" అని ఒక కుటుంబరావుగారే సాహిత్యాన్ని నిర్వచించగలరు.

సాహిత్యానికీ, శిల్పానికీగల ప్రగాఢ సంబంధాన్ని గుర్తించడంలో కూడా కుటుంబరావుగారు యెప్పుడూ సందేహానికు లోనుగాలేదు. "అభ్యుదయ రచన అన్నట్లయితే అందులో కళాదృష్టి, శిల్పనైపుణ్యమూ అవసరంలేనివి, శ్రామిక వర్గం గురించి రాస్తే ఎట్లా రాసినా అభ్యుదయ రచనేనని, రకరకాల అపోహలు రచయితల్లో వున్నట్లు కనిపిస్తుంది" అని "సాహిత్యవిలాసము కళ్యతంగా మార్చిన మరొక తరగతి వాళ్ళున్నారు. వాళ్ళు ప్రత్యేక రాజకీయ వాదాలకు సాహిత్యాన్ని వాహనంగా ఉపయోగించాలని అభిలషించే వారు. వీరిలో కమ్యూనిస్టులూ ఉన్నారు. కమ్యూనిస్టు వ్యతిరేకులూ ఉన్నారు." అనీ నిర్వచనంగా చెప్పడానికి ఆయన యేమాత్రం వెనకాడలేదు. అంటే, రాజకీయాలు అంటూ లేకుండా సాహిత్యం మనిషి కట్టుబోవాలని కాదు. సాహిత్యం ఒక స్వతంత్ర సామాజిక శక్తి, అది యే రాజకీయానికో పరిచారిక కాకూడదు. సాహిత్యం రాజకీయాల నుండి ఉత్తేజం పొందవచ్చుగాక, రాజకీయాలకు ప్రోత్సాహం యివ్వవచ్చుగాక, రాజకీయ ప్రచారమే సాహిత్యంకాదు. కానీ, సాహిత్యంలో సమాజజీవితమంతా ప్రతిబింబిస్తుంది. గనుక, రాజకీయాలు కూడా ప్రతిఫలించక తప్పదు. సాహిత్యకారులు తమరాజకీయ విశ్వాసాలకు కట్టుబడి యివ్వడమూ తప్పదు. "డిక్టేటర్లూ. నియంతృత్వమూ, లాకౌట్లూ.....యుద్ధాలూ— వీటిగురించి విస్పష్టమైన అభిప్రాయాలు వెలిబుచ్చే అధికారం రాజకీయ వాదులకే ఉన్నట్లు, కళాకారులకు లేనట్లు మాట్లాడటం మూర్ఖత్వం. సాంఘిక దోపిడీ బలాయించే వాళ్ళు యిటువంటి మూఢత్వాన్ని బలపరుస్తున్నారు."

రాజకీయాలూ, రాజకీయ సిద్ధాంతాలూ సాహిత్యానికి నిర్బంధించకపోతే, మరి సాహిత్యానికి గీటురాయి యేమిటి? "సాహిత్యకారుడు నాకు జీవితం ప్రమాణం. సిద్ధాంతంకోసం జీవితాన్ని వక్రంగా చిత్రిస్తే ఆ రచన ఉత్తమరచన ఎట్లా అనిపించుకుంటుందో నాకు యేనాడూ అర్థంకాలేదు." యిది కుటుంబరావుగారి ప్రగాఢ విశ్వాసం. మరి అభ్యుదయ దృక్పథంతో ఆయన యెలా అంతగా సమైక్యం కాగలిగినారంటే, అభ్యుదయ దృక్పథం అనేది వాస్తవ జీవితంనుండి ఉద్భవించిందే గనుక. జీవితవాస్తవం ప్రతిధ్వనించేది అదేగనుక! కుంటూ, మతమూ, సంప్రదాయమూ మొదలైనవి జీవితంమీద కప్పిన మాయముసుగులను తొలించి, జీవిత వాస్తవాన్ని నగ్నంగా దర్శించడమే అభ్యుదయ దృక్పథం కనుక.

* * *

కుటుంబరావుగారి రచనలలోని సూటిదనమూ, నిరాడంబరత్వమూ యెవరైనా గుర్తించవచ్చు. కానీ, అమాయక శైలి ఉన్నట్లు చాలామంది గుర్తించరు. యెందుకంటే Rhetoric అనేదే శైలి అని చాలా మంది కున్న అపోహ. కుటుంబరావుగారికి Rhetorical శైలికి చుక్కెదురు! కనుక ఆయనకు శైలిస్పృహే లేదని చాలా మంది అనుకుంటారు.

సాధారణంగా రచయితలు వలిగట్టుకొని సాధనచేసి యేదో ఒక రచనా విశాలాన్ని అలంకరిస్తారు. దాన్నే శైలి అంటాం. శైలికి గాంభీర్యమూ ఉదాత్తతా, వేగమూ ఉద్రేకీలాంటి గుణాలు జతకూడి వున్నట్లుగా ఆ శైలి పాఠకులను ఉపేక్షకుండా ఉక్కిరిబిక్కిరిచేసి భళి అనిపించుకుంటుంది. డి. యం. కె. నాయకుల వాగ్ధాటిలాగా. Rhetoric అంటే అదే. అది మామూలు మనుషులను ఉక్కిరి బిక్కిరి చేస్తుంది గనుకనే, దాన్ని యెవరైనా సులభంగా గుర్తించగలరు. Rhetoric కాని శైలి భేదాలను గుర్తించడం కొంత కష్టం. లాలిత్యమూ, మార్దవమూ, వడుపూ, బిగువూ మొదలైన గుణాలు కల వాటిని, ప్రసన్నతా సుబోధకతా, అరమరికలులేని అమాయకత్వమూ, ఆకంఠరవలేని సరళత్వమూ లాంటి గుణాలను గుర్తించడం మరీ కష్టం.

విజ్ఞానికి Rhetorical శైలివల్ల యీ నాడు వారికి ప్రపంచ మంతటా విముఖత్వం యేర్పడింది. ఉద్బోధకూ, అతిశేషణకూడ, దాన్ని సాధారణంగా యెరుగ వారు. ఆ శైలి కృతిమమైందని యీ నాటి సంస్కారవంతుల అభిప్రాయం. ఒకనాడు రాజులూ నవాబులూ ధరించిన కిరీటాలూ, ఝుంకీర్తులూ, ఝుమ్కీకోట్లు, వేసుకొని యీ నాడు బజార్లో తిరగటానికి మనం సిగ్గుపడినట్లే. ఆశైలి లోని ఆడంబరాన్ని, పటాటోపాన్ని ఆధునిక రచయితల సంస్కారం ఆమోదించదు. అందువల్లనే ఇంగ్లీషు రచయితలెవ్వరూ యీ నాడు మెకాలేలాగా, జాన్సన్‌లాగా, రస్కిన్‌లాగా రాయడంలేదు. న్యూమన్‌లాగా అనే మాటకు (దాని మొదటి అర్థంతోపాటు) Rhetorical, false, showy, artificial, inflated, insincere అనే అర్థాలుకూడా యేర్పడినాయి.

ఈ నాటి ఇంగ్లీషు రచయితల్లో rhetoric లేకపోయినా శైలి అనేదివుంది. ఆధునిక శైలి ఆడంబరంలేకుండా సడువుగా, ప్రసన్నంగావుంటుంది. పాఠకులను వశీకులను చేయకుండా, ఆహ్లాదం కలిగిస్తుంది; సుదంగ సంగీతంలాగ తన్మయత్వం కలిగించకుండా, చెప్పే విషయం మీద శ్రద్ధాసక్తులు కలిగిస్తుంది. బెర్ట్రాండ్ రసెల్, సామర్‌సెట్ మామ్ లాంటి వాళ్ళలో ఆధునిక శైలిని స్పష్టంగా గుర్తించవచ్చు ఆధునిక శైలిలో ముఖ్యమైన గుణం కృతిమత్వం లేకపోవడం - అంటే, నిత్యజీవితంలోని వ్యవహారానికి దగ్గరగా వుండడం, వీలైనంత వరకు నిత్య వ్యవహారంలోని మాటలేవాడటం వీలైనంత వరకు నిత్యవ్యవహారంలో వినాకూనిర్మాణపద్ధతులే అవలంబించడం. నిత్యవ్యవహారంలోనిరంలో మాట్లాడుకునే భాష యెల్లప్పుడూ పేపంగానే వుండదు. ఉదాహరణకు మా వూరి వీధి కొళాయిదగ్గర కొట్లాడుకునే ఆడవాళ్ళ శైలిని పేపం అని జాన్సన్ కూడా అనలేరు. బైబిల్‌ను మించిన అర్థపుష్టి, భావసాధారణంగా పేపంగావుంటుంది గనుక ఆ పేపత్వాన్ని పరిహరించడానికి కొంత శ్రద్ధ తీసుకోవడం - యిదీ శైలిని గురించి ఆధునికులు అవగాహన ఆధునిక శైలీభేదాలు యెన్నివున్నా యీ అవగాహనకు లోబడే వుంటున్నాయి.

మామూలు మనుషుల నిత్య వ్యవహారకమ్యూనిస్టు మానిఫెస్టోను మించిన జనపాఠపు దూసుకూ ఆశైలిలో వుంటాయి. అసంస్కారులు ఆవేశ జలంవల్ల వచ్చిందే ఆ శైలి, కానీ ఆవేశం లేనప్పుడు కూడా నిత్యవ్యవహారంలోని భాష పట్టి చూస్తేరంటలాగావుండనక్కరలేదు పాదువూ సంస్కారవంతుడూ అయిన వ్యక్తి సహజంగా మాట్లాడే భాష ప్రసన్నంగా వుంటుంది. ఆ వ్యక్తి మిత్రులతో మాట్లాడే భాష మరింత ధారాళంగా, సరసంగా ఉంటుంది. ఆ వ్యక్తి మితభాషి కూడా అయితే ఆ భాష బిగువుగా, గంభీరంగా కూడా ఉంటుంది. ఆ వ్యక్తి విద్యావిజ్ఞాన సంపన్నుడై తనకు కరతలామలకమైన విషయం గురించి మాట్లాడేటప్పుడు మాటలకు తనుకోవడమూ, తడబాటూ లేకుండా, అప్రయత్నంగా మనసులో కలిగిన భావాలు అప్రయత్నంగానే వాగ్రూపంధరిస్తాయి గనుక, ఈ భావోక ప్రవాహ గుణం, ఒక దారాళతనం ఏర్పడుతుంది. అదే కుటుంబరావుగారి శైలి.

కుటుంబరావుగారి భావ వచ్చి వ్యావహారిక మని అందరికీ తెలుసు. కానీ, చాలామంది గుర్తించని విషయమేమిటంటే, అంత క్షుద్రమైన, అంత పొట్టవమైన వ్యావహారికం రాయగలవాళ్ళు తెలుగుభాషలో మరొకరులేరు. రచయిత లందరూ తమ నిత్య జీవితంలో సాధారణంగా యెంతో సహజమైన వ్యావహారిక భాషే మాట్లాడుతూంటారు. కానీ వాళ్ళే కలం పట్టుకునేటప్పటికి శైలిసొరకు చేసే ప్రయత్నంలో, అనగా చెప్పేదేదో దాగా చెప్పాలనే ప్రయత్నంలో, తమకు సహజమైన వ్యావహారిక భాష మరిచిపోతుంటారు. శైలి కొరకు ప్రయత్నం చెయ్యనివాళ్ళకుకూడా ఒక self-consciousness వచ్చి శైలి మీద కూర్చొని తమ సహజ వ్యావహారిక భాషకు వాళ్ళను దూరం చేస్తుంది. Self-consciousness ను జయించేటప్పు స్వతస్సిద్ధమైన వ్యావహారిక భాష—ముఖ్యంగా వ్యవహారంలోని సుడిరామూ, వాక్య నిర్మాణ పద్ధతులూ—చేకూరదు. యెంతో రచనా సామర్థ్యమూ, తత్ఫలా అత్మ విశ్వాసమూ గలవాళ్ళు దాన్ని జయించవచ్చునేమో గాని. కుటుంబరావుగారి పరిస్థితి అదికాదు. ఉద్యోగంకొరకు ఇంటర్వ్యూకు వెళ్ళిన అభ్యర్థికీ, పెండ్లి చూపుల పరీక్షకు నిలబడిన ఆడపిల్లకూ Self-consciousness వుంటుంది కాని, దుమ్మరికీ, కమ్మరికీ, దాకలికీ, మంగలికీ తమ తమవృత్తులు చేసుకునేటప్పుడు అదియే కోరానావుండదు. తాము చేసే పనిలో శ్రేష్ఠం అనేది అణుమాత్రం కూడా లేనివాళ్ళకు Self-consciousness అనేది అంటదు; దాన్ని జయించడం అనే సమస్యే వాళ్ళకు కలగదు. కుటుంబరావుగారి తత్వం సరిగా అలాంటిదే. ఆయన వ్యక్తిత్వంలో కృత్రిమత్వంఎక్కడాలేదు గనుకనే, ఆయన రచనా వ్యాసంగంలో శ్రేష్ఠం ఏర్పాటా లేదు గనుకనే, ఆయనకుఅంతస్వచ్ఛమైనవ్యావహారిక దాపఅబ్బింది. అది ప్రయత్న పూర్వకంగా స్వాధీనం చేసుకున్నది కాదు. ఆయన వ్యక్తిత్వంలోనుండి సహజంగా ఉద్భవించింది.

కుటుంబరావుగారి అభ్యుదయ దృక్పథం కూడా అంతే. శాస్త్రీయమైన ఆలోచన వివేచనమూ, మార్క్సిస్టు సామాజిక దృక్పథమూ, మానవతావాదమూ ఆయన వ్యక్తిత్వంలో భాగాలు. ఇవన్నీ కలిసే అభ్యుదయ దృక్పథం ఏర్పడుతుంది. తన విశ్వాసాలు తన వ్యక్తిత్వపు లోతులనుండి ఉద్భవించినవే కాకపోతే, అవి కేవలం పుస్తకాలనుండి సంగ్రహించినవే ఐతే, 'పద్మనోటు' లాంటి కథలుగానీ, 'వారసత్వం' లాంటి నవలలుగానీ ఆయన రాయగలిగేవాడు కాదు.

అభ్యుదయ సాహిత్యాన్ని ఒకఉద్యమంగా చూసినప్పుడు, అందులో కుటుంబరావుగారి కంటే కార్యకర్తలు, ఉద్యమ నిర్వాహకులు అనేకులుపుండవచ్చు. కానీ అభ్యుదయ సాహిత్యమంటే ఏమిటో, దాని వరమార్థం యేమిటో, దాని స్వరూప స్వభావాలు ఏమిటో అయనకున్నంత స్పష్టమైన, నిశ్చితమయిన అవగాహన మరెవరికీ లేదేమో అనిపిస్తుంది అభ్యుదయ సాహిత్యాన్ని వివరించడంలో గాని. అవసరం వచ్చినప్పుడు సమర్థించడంలోగాని. అభ్యుదయ వ్యతిరేకమైనదాన్ని సూటిగా యెదిరించడంలోగాని. సూటి సూటి మాటలతోనే మన్ను కరిచేటట్లు చేయడంలో గాని ఆయనకు ఆయనేసాటి. ఈ సామర్థ్యం ఆయనకు కేవలం తెలివి తేటలవల్లా, పాండిత్యంవల్లా వచ్చిందికాదు. అభ్యుదయ దృక్పథం ఆయన రక్తంలో జీర్ణమైంది. అదృక్పథంలో ఆలోచించడం ఆయన స్వభావంలో భాగమైంది. యీనాడు కొంచెం విజ్ఞాయికీ, కొంచెం మానవతా దృష్టిపున్న వ్యక్తి యెవరైనా అధునిక విద్యనాన్నికొంతవరకైనా అర్థం చేసుకుంటే, అభ్యుదయవాదికాక తప్పదు. యీమాదు గుణాలు నిండుగా వున్నప్పుడు అభ్యుదయ దృక్పథం అనేది ఆ వ్యక్తి స్వభావంలో భాగమౌతుంది. కుటుంబరావుగారిలో జరిగింది అదే.

శ్రీ కొ. కు. జీవితంలో కొన్ని ఘట్టాలు

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు 1909 వ సంవత్సరం అక్టోబరు నెలలో తెనాలిలో జన్మించారు. వీరి తల్లి దండ్రులు బా

చిగురించనున్న చిరకాలస్వప్నాలు

సోయుజ్ 6, 7, 8 ల ప్రయోగ ఫలితాలపై ఒక సమీక్ష

అమెరికన్ అంతరిక్ష యాత్రికులు తండ్రుమీద కాలూని, నమూనా చంద్ర శిలలతో మురిపెంగా భూమికి దిగివచ్చిన దరిమిలా అంతరిక్ష పరిశోధన పోటీలో అమెరికన్లు తన్ను రష్యన్లు వెనుకబడ్డారన్న అపోహ ప్రజల్లో వ్యాపించింది. బిలన్‌లోని టోక్రెడ్యాంకు అంతరిక్ష పరిశోధనకేంద్రం డైరెక్టరు ప్రొఫెసర్ పర్ బెర్నార్డొవెల్ ఆ సందర్భంలో "అంతరిక్ష పరిశోధనా రంగంలో రష్యన్లకూ, అమెరికన్లకూ మధ్య జరుగుతున్న పోటీలో అమెరికన్లు విజయం సాధించారనీ అమెరికన్ శాటర్న్ రాకెట్లు వెళ్ళగలిగిన ఎత్తుకు యింతట్లో రష్యన్ రాకెట్లు వెళ్ళగలిగిన దిశిలో లేవనీ" అన్న మాటలు ఈ విషయం వాదాన్నే బలపరచాయి

అయితే యీ వాదంలో పెద్ద లోపం కలుగు. అనినుండి అంతరిక్షయాన పరిశోధనలు సాధించిన విజయాలను అమెరికన్లు కేవలం అనుసరిస్తున్నారు. ఆ అనుసరణ క్రమంలో ఒక్కొక్క మాయ ఒక అడుగు వదలి, మరో అడుగు ముందుకు వేస్తున్నారని చెప్పవచ్చు.

రష్యన్, అమెరికన్ ప్రయత్నాల్లో మరో ముఖ్యమైన తేడా కూడా కనిపిస్తుంది. పెట్టుబడిదారీ దేశమైన అమెరికా తన ప్రయత్నాలు దీర్ఘము గొలిపేవిగా, బృహత్తరమైనవిగా, సాహసోపేతమైనవిగా, ప్రమాద భూయిష్టమైనవిగా, మిక్కిలి అర్థుతోకూడినవిగా ఎంచుకుని ప్రపంచప్రజల దృష్టిని ఆకట్టుకునేందుకు అదినుండి ప్రయత్నిస్తున్నది. కమ్యూనిస్టు దేశమైన రష్యా యిందుకు పూర్తి విరుద్ధంగా, అతి తక్కువఖర్చుతో, యాత్రికుల సంక్షేమం దృష్ట్యా, దీర్ఘకాల ప్రయోగాలవల్ల వచ్చే ఫలితాలను పరిశీలించడంలో నిమగ్నులయ్యారు.

1961లో ఫ్రెంచ్ టిటోవ్ భూమిచుట్టూ 17 సార్లు ప్రదక్షిణం చేసిన సందర్భంగా "భవిష్యత్తు" అంతరిక్ష నౌకల ప్రయోగాలకు కాలాతీతమనీ, అంతరిక్ష యాత్రికులు పరిశోధనలు కాదలిచారని చెప్పిన జోస్యం నేను యదార్థమైంది.

సోయుజ్ 6, 7, 8 ప్రయోగ ఫలితాలు

ఈ ప్రయోగాలవల్ల మానవుడు సాధించిన ప్రయోజనాలేమిటో పరిశీలిద్దాం.

అంతరిక్ష పరిశోధన ఆదిగా కొద్దీ భూమిపై వాతావరణాన్ని అదుపులో పెట్టుకోవటం, మార్గంలో నిక్షిప్తమైయున్న రేడియేషన్లను కనుగొనటం సులభసాధ్యమవుతుంది

అంతరిక్ష వేదికనుండి పరిశీలించి తుపానులు, వరదలు, సుడిగాలులను గురించి సకాలంలో ముందుగా హెచ్చరించడం సాధ్యమవుతుంది.

అంతరిక్షయానం సులభతరము, సుఖతరము అవుతుంది.

టెలివిజన్ ప్రసారాలు ప్రపంచ వ్యాపితమవుతాయి

అంతరిక్ష వేదికలపై దృశ్య, శ్రవ్య పెరిస్కోపులను ఏర్పాటు చేసుకోవచ్చు. వాతావరణంలో మామూలుగా దృష్టికి తగిలే అవరోధాలుండవు కాబట్టి ఆక్కడినుండి జరిపే ఖగోళ పరిశోధనలు మరింతమందాయకంగా వుంటాయి.

అమెరికన్ వర్గాల గుండెదడ దేనికి?

రానున్న కొద్ది మాసాల్లోనే సోవియట్ యూనియన్ అంతరిక్ష వేదికను రక్షించగలుగుతుందని అమెరికా వర్గాలు భావించి, తమ పరిశోధనలను, ప్రయోగాలను కొనసాగిస్తోంది.

తండ్రుమీద మనిషి కాలి గుర్తులన్ని వినాదం చాలా ఆకర్షణీయమైనది. అపేక్షణీయమైనదే అయినప్పటికీ, మానవులందరి అవసరాలను తీర్చుటంలో, సాధ్యమైనంత తక్కువ ఖర్చుతో అంతరిక్ష యాత్రికుల క్షేమాన్ని మరింత ఎక్కువగా దృష్టిలో పెట్టుకుని యీప్రయోగాలు జరగటం బాంధవీయంకాదా? సోవియట్ యూనియన్ అంతరిక్ష ప్రయోగాలవల్ల సరిగా సమునితమైన యీ పైపిరినే అవలంబిస్తోంది.

గ్రహాలకు నిచ్చెనలు

ప్రవరదమ కృత్రిమ ఉపగ్రహ ప్రయోగం తర్వాత సహజంగానే, దీర్ఘకాల అంతరిక్ష (కాస్మిక్) కిరణ ప్రసారం వలితంగా మానవులిలో వచ్చే పరిణామాలను తెలుసుకోవలసిన అవసరం కలిగింది. దీనికొరకునుఅంతరిక్షవేదిక నిర్మాణం ఒక మెట్టు. ఈ మెట్టు వెయ్యటమంటే చంద్రుడికి నిచ్చెన వెయ్యటమే! అంతరిక్ష వేదికను నిర్మించుకున్నవారు మానవులు చంద్రుని మీదకు గాని, మరో గ్రహంమీదకుగాని నిచ్చెన మెట్లెక్కి పైకి పోయినట్లు అవలీలగా, సునాయాసంగా వెళ్ళగలుగుతాడు, ముందు ముందు అంతరిక్ష వేదికలపై మానవ నగరాలను నిర్మించుకోగలుగుతాడు.

రష్యన్లు యీనెల 11, 12, 13 తేదీల్లో విజయవంతంగా చేసిన ప్రయత్నం సరిగా యిదే 48 గంటల వ్యవధిలో మూడు రోజుల్లో ఏడుగురు అంతరిక్ష యాత్రికులు 6, 7, 8, సోయుజ్ నౌకల్లో భూమికి 207 నుండి 226 కిలోమీటర్ల దూరంలో పరిభ్రమిస్తూ, ఒకదాన్ని మరొకటి సమీపించి, బృంద విన్యాసాలు జరిపాయి. 1957 అక్టోబరులో చరిత్రలో ప్రప్రథమ వ్యాయోగం సోవియట్ యూనియన్ స్పుత్నిక్‌ను అంతరిక్షంలో కి ప్రయోగించి, అంతరిక్ష ప్రయోగాలకు నాంది వాచకం పలికిన పిమ్మట పన్నెండేండ్లకు మళ్ళీ యిప్పుడీ బ్రహ్మాండమైన ప్రయోగం జరిపింది. ఎడుగురు అంతరిక్ష యాత్రికులలో జార్జిపోనిన్, వాలెరీబికోవ్స్కీ, అనటోలీ ఫిలిప్‌చెంకో, వ్లాడిస్లావ్ వోల్కొవ్, విక్టర్ గోర్బాట్కో, వ్లాడిమిర్ షతలోవ్ అలెక్సీ ఎలిస్యేవ్‌లు) మూడు అంతరిక్ష నౌకల సమన్వయతో విన్యాసాలు జరుపుతూ, అనేక శాస్త్రీయ పరిశోధనలను పూర్తి చేశాయి.

అంతరిక్షంలో వెల్డింగ్

ఈ సందర్భంగా సోయుజ్-6 శూన్యంలో వాతావరణ స్థితిలో జరిగిన వెల్డింగు ప్రయోగం విజయవంతమయింది. ఈ వెల్డింగ్ ఉద్యమదంగా జరగటానికి దగ్గర దగ్గరగా వచ్చిన అంతరిక్ష నౌకల లోపలి భాగంలో మిక్కిలి పరిశుభ్రంగా వుండాలి. ఏ మాత్రం జిడ్డు వాటికి అంటరాదు. అలాంటి సందర్భాల్లోనే వాక్యూమ్ పెక్నాలజీ అవసరం ఏర్పడుతుంది

సోయుజ్-7 యాత్రికులు అంతరిక్షంలోని వలు గోళాలకూ, భూమికీ సంబంధించిన అనేక వైజ్ఞానిక విశేషాలను, నక్షత్రాల కాంతి పరిమితులను, తదితర విశేషాలను పరిశీలించడంలో నిమగ్నులయ్యారు.

8

పకోడీ ప్లేటు మరోటి రావడంతోనే, బాస్కో తన కథనాన్ని మళ్లీ కొనసాగించాడు: 'వెనకోరారి. ముసలి పార్టీ మిత్రీ వాడా దగ్గర నాలుగు నాలా కాయలూ, ఓపాతిక రూపాయల నగదూ పట్టుకొచ్చాను - సెంట్రీ నదాకిన్ హరం వేసుకొచ్చేసింతో, నేను అబ్బుల్‌నికూడా తీసుకెళ్ళి గ్లోబ్‌క్యారేజిలో దొంగతనం చెయ్యటానికి ప్లాను వేశాను - ఆప్లాను పెయిలై పోయింది - అరోజా నీకు డ్రామాకముందా పాంట్ మాస్టర్?'

'ఔనాను'

అరోజునుండి చూసుకోవాడూ' పార్టీ ముందాకొచ్చుకు ఆ పాతిక రూపాయలూ తిరిగి యిమ్మనీ. నాలుగు సారాకాయలు డబ్బూ కక్కమనీ నీకంటిగా కూర్చోబెట్టి మాటాడేస్తాను. కాయలేమో తాగేశాం. డబ్బేమో మాయమై తినేశాం. మాకేమన్నా ధ్యానం అక్కొచ్చట్లున్నాయా, ఏ చెక్కోరానీ. నౌకరుకిచ్చినట్లు కెప్పెంపు నీకుపెట్టాలనికి. ఎప్పుడో ఎవో అవకాశం చూసుకుని, ఏ దొంగతనమో, గట్రో చేసి నీ దాకా తీర్చేస్తాం అని చెప్పాను - ఏమంటావు నంబుగాలేదూ నేను చెప్పినమాట?' అని అడిగాడు బాస్కో.

'చాలా నంబదైన మాట' అన్నాను.

'ఆ ముసలి పార్టీ ముందాకొచ్చుకు పని దావలేదు. తిన్నడు వట్టుకుని పకాయించ నారంభించాడు.

పోలీసులకు రిపోర్టుచేసి. అరెస్టు చేయిస్తానన్నాడు. దానిమీద నేను-నువ్వు నన్ను కొట్టో మాయించే ప్రయత్నమేచే స్తే, నిన్ను నేను పొడిచి చంపకపోతే నన్ను మాపేరున పిలవ అన్నాను. ఆ ముసలి వతను-నేను చావనైనా చస్తానుగాని, నీ పాతిక రూపాయలబాకీ. నాలుగు సారాసీసా ఖరీదూ వదలనంటే వదలను- అన్నాడు. దానితో తీసుకోమంటా ఆ ముసలివాడు మహేంద్రగ్రా బయటపుంటాడే- జాహిర్‌భాయి అనే గూండాఆయనను నా దగ్గరకు వట్టుకొచ్చాడు జాహిర్‌బాయి మరెవరో కాదు. నాకుదొంగతనం నేర్పిన గురువుగారు. ఆయనదగ్గర వృత్తి నేర్చుకున్నాం కనకగానీ, లేకపోతే ఆకలితో అంతవరకూ చస్తూండే వాళ్ళం. మా గురువుగారు రాగానే. ఆయనకి బాలామర్యాద చేశాను. "రేయ్‌దాస్కో, నువ్వు మిత్రీబాబాకు బాకీ సొమ్ము చెల్లించావాసరే. లేకపోతే బాబుతో నీ పని ఖతం చేస్తాను. నీయక్క, మాట తప్పేందుకు మనసేమన్నా గొప్పంటివాళ్ళనూ ఏమిట్రా! అలా మాట తప్పేందుకు మనం రాష్ట్రపతి కాదు. ప్రధానమంత్రి కాదు, హోంశాఖ యజమానులం కాదు, దుకాణదార్లం కాదు, ఫ్యాక్టరీ యజమాన్లం కాదు, ఆఫీసర్లంకాదు. మనం మామూలు దొంగలం. గూండాలం. మనం దొంగతనం చెయ్యటం మాత్రమే. మనమే నాలుకమడతేసి మాటతప్పినవాడు యింక ప్రపంచంలో వృత్తులలో నడుస్తాడురా" అని విలేకరాడు జాహిర్‌బాయి.

భేషైన మాటచెప్పాడు అన్నాను.

'గురువుగారన్నమాట ఒక్కొక్కటి నాగుండెల్లో తూటా గుండులా దూసుకుపోయింది. నేను మిత్రీబాబు మరో రెండురోజుల్లో మాత్రం గడువిమ్మనికోరాను. పీకుగాని, నీ అర్థరు పొందినవారికిగాని రెండు కొత్తపైన్లు తెచ్చి స్తానని వాగ్దానంచేశాను. ఈ సారి మాట తప్పితే, ఆయన పాతికరూపాయలూ మీద్వారా తిరిగి యిస్తానని మిత్రీబాబా బాడీగార్డుగావచ్చిన మా గురువుగారితో చెప్పాను. ఆయితే యీ రెండురోజులూ రెండువూడలూ రెండువూడలూ ధాంచెయ్యటానికి సరిపడ మరో అయిదు రూపాయలు కూడా అప్పిస్తుందని వరత పెట్టాను. పాతికతోబాటు, యీ అయిదు రూపాయలు కలిపి మొత్తం ముప్పయి రూపాయలు తిరిగి యిస్తానని చెప్పాను. లేకపోతే నీమోటారుకు సరిపడే రెండు కొత్త పైన్లు తెచ్చిస్తానని చెప్పాను.

జాహిర్‌బాయి నిపారను చేసిన మీదట మిత్రీబాబా మరో అయిదు రూపాయలు నాకు మడతపెట్టాడు. ఆరోజుల్లో ఆలోచిస్తూనే హడ్డున్నాను. రాత్రి తెల్లవార్లూ తిరిగాను, వాయిదా రెండు రోజుల్లోనూ ఓ వగలూ, ఓ రాత్రీ గడిచిపోయాయి. కాని, దొంగతనానికి ఎదుటంటి ఆస్కారం, అవకాశం కనిపించలేదు. దానమ్మ. యీ మధ్య దొంగతనంకూడా కష్టమైపోయింది కదా!'

నేను 'నిజమే. ఈ మధ్య కడుపులు కొట్టడం తేలికైంది గాని, జేబులు కొట్టడం కష్టమైపోయింది. పదిలక్షల విలువైన బంగారం స్మగుల్ చెయ్యడం తేలికైంది, పాతిక రూపాయల కోసం దొంగతనం చెయ్యడం కష్టమైపోయింది. తిన్నగా హాయిగా బ్రతకడం తేలికైంది, వేళ్ళగా మారినా కూడా బ్రతకడం కష్టమైపోయింది, అన్నాను.

బాస్కో తన కథను పూర్తిచేస్తూ చెప్పసాగాడు - 'రెండవ రోజు కూడా సగం గడిచిపోయింది, 'కాని, ఎక్కడా పాచిక పారలేదు. ఆరోదనలో నా బుర్ర వేడెక్కిపోయింది. చిస్టివరికి రెండవ రోజు రాత్రి సగం అంటలకు దోంగ్రీలో వున్న ఓ లోగం కొంపకు వెళ్ళాలన్న అయిడియా నాకు తట్టింది. సకీనా గాయిని తురకమతం నించి కిరస్తానీ మతంలోకి మార్చి, వయస్సులో వుండగా నేను పెళ్ళిచేసుకున్నాను. నేను దొంగతనం నేరానికిగాను మూడేళ్ళపాటు జైలుకుపోయి కూర్చున్నప్పుడామె కిరస్తానీ మతానికి సలాంకొట్టి, మళ్ళీ తురక మతం తీసుకుని, దోంగ్రీలో వృత్తి ప్రారంభించింది. ఎంత మంచి పిల్లను కున్నావ్, అది? అయితేనేం, పాపం ఏంచేస్తుంది, కడుపుకూడు మహాచెడ్డది కదా. నేనామెను మాచెడ్డయిదిగా ప్రేమించే వాణ్ణి అయితే మటుకేం చెయ్యగలను? నేనేమో జైల్లోవుంది, రెండు పూటలా హాయిగా భోంచేస్తున్నాను. ఆమెకైతే బయట వుండి ఆకలితో చస్తోంది, అప్పటికీ నేనోసారి సకీనా దాయి తో - నువ్వు కూడా ఏదో ఒక నేరంచేసి జైలుకిరా - అని చెప్పాను. అయితేనేం, ఆ పెద్దపిల్ల అమాయకురాలు, మహాభయస్తురాలేమో నా సలహా పాటించలేదు. జైలుకి రావటానికి భయపడింది. అందుకనే మళ్ళీ కిరస్తానీమతం వదలుకుని తురకమతం పుచ్చుకుంది. దోంగ్రీలో వృత్తిచేసుకోసాగింది. వేనాలుగు ఎంత ఏడ్చాడో చెప్పలేను. బహుశా తీవ్రవిరక్తంతట్టి కి సరిపడ ఏడ్చేశాను. అంతే మళ్ళీ జీవితంలో ఎన్నడూ కంటతడి పెట్టలేదు. మానాన్న తచ్చిపోయాడు, అప్పుడు ఏడ్వలేదు. నా చెల్లెలు మొగుడువచ్చి పోయినప్పుడూ ఏడవలేదు. మాఅమ్మకి యాక్సిడెంటు జరిగినప్పుడు కూడా నేనేడవలేదు అంతే, ఆ రోజు నుండి ఏడుపు కట్టిపెట్టేశాను, ఎందుకో తెలుసా? మనం ఏడ్చేదేమీ లేదు'

బాస్కో చెప్పుకు పోసాగాడు. నేను బాస్కోవంకే చూస్తున్నాను. ఆతనూ, నేనూ ఫుట్‌పాత్ మీద ఏళ్ళ తరబడి అర్థంత సన్నిహితంగా గడిపాం. అయితేనేం, నాకు అతని జీవితం విడనిముడిగా వుండేదిన్నేళ్ళూ. ఇన్నేళ్ళ తర్వాత యీ నాడు ముడి సడలింది, బాస్కో జీవిత మనే గ్రంథంలోని పుటలు నా ముందు ఒక దాని తర్వాత మరొకటి తెరుచుకోసాగాయి.

'జైలు నుండి బయటపడ్డాక నేను మళ్ళీ సకీనా ముఖం చూడలేదు. చూడటంలో అర్థమేముంది? చూడటం దేనికి? సకీనా వృత్తి తోరుగా సాగుతోంటన్నంతవరకు విన్నాను. తర్వాతఆమెకప్పుడాలా వెనకేసిందనివిన్నాను. మరి కొంతకాలానికి ఆమె వృత్తి దారిలోకు కుందని విన్నాను మరి ఇప్పుడామె ఏదైన మండుగుడు పిల్లల్ని జేరదీసి, వారితో వృత్తి కొనసాగిస్తోందని విన్నాను. అంతే, నేనటు మళ్ళీ ఎన్నడూ వెళ్ళలేకు ఇన్నేళ్ళుగు పోయిందికదా, మళ్ళీ ఎన్నడూ వెళ్ళలేదు ఎవరితోనైతే నేనొకప్పుడు కలసి వచ్చి ప్రతిజ్ఞచేశానో ఆమె విషయం నాకేమీ మళ్ళీ గుర్తుకొచ్చింది. వృత్తి సరిగా సాగిదావటం లేదు, రోజులు గడవటం లేదు. అలాంటప్పుడేం చెయ్యాలి మరి? ప్రమాణ పత్రం చింపి పారేస్తే దాని కింత విలువవుండదు — అందుకని నేను బాగా ఆలోచించి. ఆలోచించి దోంగ్రీకి వెళ్ళాం. వెళ్లి సకీనాబాయితో స్వయంగా మాట్లాడుదాం. వెళ్లినాటి ఆమె ప్రమాణ పత్రం ఆమెకు తిరిగి యిచ్చేసి, సలహయ్యో. ఏదయ్యో తీసుకుని మిత్రీ దాదా ఋణం కొడదామని నిశ్చయించుకున్నాను. అలా ఆలోచిస్తూ,ఆలోచిస్తూ దోంగ్రీ జేరుకున్నాను.

వాకిలి చేసుకుంటూ, చేసుకుంటూ బాలాసందులో సకీనాబాయి కాపురముంటున్న చోటు జేరుకున్నాను. తిన్నగావెళ్ళి ఆమె యింటిముందాగి పైకిచూశాను. పైన మొదటి అంతస్తులో సకీనాబాయి 'బోతల్' వుంది. క్రింద నేను నిలబడివున్నాను. సందంతా చీకటిగావుంది. ఇంటి కెదురుగా రెండు విక్టోరియా గుర్రబ్బగ్గీ ఉన్నాయి. వెనుక ఒక వ్యక్తిగా టాంగాలిని కప్పినలారీవుంది. నేనలా నిలబడి లోపలికి వెళ్ళటమా, మానటమా అని ఆలోచిందపాగాను. ఆ మె ఏమంటుంది - నేనేం మాట్లాడాలి - నేను జైలుకువెళ్ళినటి కామ నా వైఫ్. మరి యిప్పుడామె నాకే మవుతుంది? అవిరకు నేనే మవుతాను? ఆలా నిలబడి యీ విషయాలన్నీ ఆలోచిస్తూంటే నా కళ్ళలో నీళ్ళు తిరగసాగాయి నేను ఖంగారుపడి. లారీ వెనక్కువెళ్ళి దాక్కున్నాను. లారీయేమో దొక్కుదేగాని వెనకకెడ్డు పరికో తగావున్నాయి.సరిగా మిత్రీ దాదా కావలసినసైజులో కూడా. అమ్మయ్య! గాడ్ ఆల్‌మైటికి కృతజ్ఞత తెలుపుకుని దిక్కు తెరిచి, ప్లీల్‌పాకి తీసే కార్యక్రమం ప్రారంభించాను.

'వంతర్‌పుల్' యిప్పుడింక సకీనాబాయిని కలుసుకునే అవసరం లేదు' అనుకుని, నన్ను నేను అభినందించుకున్నాను.

'పైనున్న వరమాత్ముడు ఆ రోజున నా గౌరవాన్ని కాపాడాడు. ఎలాగైతేనేం, సకీనాబాయి దగ్గరకు వెళ్ళవలసిన అవసరం తప్పిపోయింది. నేనా రెండు పైన్లూ తీసుకుని చీకట్లో దూసుకుపోయాను కొంతదూరం పోయాకవెంగాలోతున్నఒకచోట్లో నాపి. దాని లో పైన్లు వదేసి, దోంగ్రీ దాటి బయట పడాను. అర్ధరాత్రివేళకు మిత్రీదాదా సారాబట్టీకి రెండు పైన్లతోబాటు జేరుకున్నాను.

'మిత్రీదాదా పైన్లు చూసి బాలానంతో పొంగిపుంటాడేమో కదూ' అని నేనుబాస్కో నడిగాను.

'ముందేమో బాలా సంతోషించాడు' ఇప్పుడింక కథలోని యీభాగం చెప్పా, డగా బాస్కో కళ్ళుకూడా హర్షంతో మెరిశాయి. 'నా చేతులు పట్టుకుని. అదే ఎవిగా షేక్‌హాండిచ్చి, మరీ మరీ థాంక్స్ చెప్పాడు — అయితే. పెద్దివంక జాగ్రత్తగా వరకాయించి చూశాక, నెత్తిన చేతులు పెట్టుకుని మొత్తుకో నారంభించాడు.

'ఈపైన్లు నువ్వెక్కడ్డుంచి తెచ్చావ్?' అని ప్రశ్నించాడు.

'దోంగ్రీ నుంచి' అని నేను జవాబు చెప్పాను.

'దోంగ్రీకి ఎక్కడికి నుంచి?' అని మళ్ళీ అడిగాడు మిత్రీ బాబా.

'బాబానందుకోంది...'అని జవాబిచ్చాను. అతను మళ్ళీ బాబానందు చిన్నదీ ఎతకదీ కాదు. చాలా పెద్దది. దానిలో ఎక్కడ్డుంచి తెచ్చావ్?' అని నిలదీశాడు.

'సకీనా బాయి లోతర్ వుంటే, అక్కడ్డుంచి'. అని నేను చెప్పాను.

పకీనాబాయి పేరు చెపగ పడటంతోనే మిత్రీ బాబా నెత్తి బోరు దాడుకుని. 'పెద్ద అవతే వచ్చి పడింది. ఇని నా బండి పైన్లే!' అన్నాడు.

నేను గాలరాగా 'మీ బండివా! నుంచి మరి అక్కడెందుకున్నట్టు?' అని ప్రశ్నించాను.

'మా తమ్ముడులేడూ. వాడు బండి తీసుకొని అక్కడికెళ్ళాడు సకీనాబాయి ప్రొఫెల్‌లో మాట్లాడ వాటాలున్నాయి. వారో వాటలా వాటా, మా తమ్ముడిదో వాటలా వాటా వున్నాయి.' అతను నాప్తు మండిపడుతూ 'నువ్వు బలేవాడివేనేగ? మా తమ్ముడి బండి పైన్లు ఎత్తుకొచ్చి నాకే యిస్తున్నావా?' అని ప్రశ్నించాడు.

'దొంగతనంలో జరిగేది అంతే కదా వేర్. ఒక సోయుడి వస్తువు దోతుంది. అది మరో సోదరుడి వద్దకి జేరుతుంది' అన్నాను.

జమున నవ్వాపుకోలేక పోయింది. నేనూ, చివరకు బాస్కో కూడా ఎడి ఎడి నవ్వునారంభించాం. రెండు మూడు నిమిషాల పాటు మాకు నవ్వుతో కడుపుబ్బినంత పనైంది చివర కెలాగో కష్టమ్మీద నవ్వు కట్టుబాడాక నేను జమునతో ఇలా అన్నాను.

'మిత్రీదాదా అరివై అయిదేళ్ళ ముసలి వాడైనా, చూపుకు చాలా పెద్దమనిషిలా కనిపిస్తాడు.'

జమున నెమ్మదిగా 'అదేరోయ్. పెద్దమనుషులు దగుల్బాజీ పనులు చెయ్యకపోతే వాళ్ళ వృత్తులేలా సాగుతాయి' అని ప్రశ్నించింది.

'ఔనాను'అంటూ తలూపి. బాస్కో మళ్ళీ ప్రారంభించాడు. 'నేను సేర్‌ను-మీరు మాట్లాడితే పెద్ద మనుషులు కదా, మరి యిలాంటి పనులెందుకు చేస్తారు?'అని ప్రశ్నించాను. 'విజమే, మేం పెద్ద మనుషులం కనకనే మా మొహాల్లూ బుజువంటి పనులేమీ చెయ్యకుండా, ఎక్కడోవున్న దోంగ్రీకి పోయాం' అని వివరించాడు మిత్రీబాబా.

'ఆలాగే.దోంగ్రీ పెద్దమనుషుల మహింకి వస్తాడు. అలా యీ పెద్ద మనిషితనం ప్రదర్శించేస్తూ వుంటుంది. అంది జమున.

'సరే, ఆ తర్వాత ఏంజరిగింది? ఇంతకీ ఆ పెద్ద వ్యవహారమేమైంది.? అని నేను బాస్కోను ప్రశ్నించాను.

బాస్కోనవ్వి - 'అమనకి తీసుకోకతప్పలేదు.' అన్నాడు. సేర్, నన్నేం చెయ్యమంటావ్? అదినీ అదృష్టం, ఇందులో నాపాల్ ఏముంది? సేర్ నువ్వు ఒకలా చెయ్యి దోంగ్రీనుండి దొంగిలించుకు వచ్చిన యీ పైన్లన్నాయి చూడు. వీటిని నా పాత బాకీలో జమకట్టు. అప్పటికదిచుస్తా అయిపోతుంది. ఇప్పుడు మళ్ళీ కొత్త కంట్రాక్టు చేసుకుందాం. ఈ కొత్త కంట్రాక్టు మీకు యాభై రూపాయలూ. ఎని మిది సీసాల సారా నాకిస్తుంది. ఎక్కడో ఒక చోట. ఎలాగోఒకలాగ అంటాబడకి దొంగతనంచేసి నీకు సరిగా తప్పెట్ల జత అప్పగించే పూచీనాది' అని నేను మిత్రీబాబాకు చెప్పాను.

'ముందుతరకి ముప్పయి రూపాయలు తీసుకున్న వాడివిప్పుడు యాభై రూపాయలడుగుకున్నావేం?' అనిఅడిగాయిమిత్రీబాబా.

నేనన్నాను కదా,'సేర్ రోజులు మండిపోతున్నాయి బజార్లో తిరిగినాయి ప్రతివస్తువుధరా ఆకాశాన్నంటుకోంది. మరి, అలాంటప్పుడు దొంగతనం రేటొక్కటి మాత్రం మరి కట్టుకుని పెరక్కుండా ఉంటుందా ఏం?'

బాస్కో కోసం నేను మరో కప్పు టీ తెప్పించాను. బాస్కో యింత సేపూ కబుర్లు చెపూ వున్నాడేమో యిప్పుడొక్కసారి కప్పు ఖాళీ చేశాడు. ఆ కాస్సేపూ నేను మాట్లాడకుండా ఊరుకున్నాను. జమున కూడా అటూ యిటూ చూస్తూ నెమ్మది నెమ్మదిగా టీ తప్పరించుకోగింది. నేను బాస్కోను మళ్ళీ ప్రశ్నించాను.

'అది సరేగాని బాస్కో, నువ్వు పైకెళ్లి సకీనాబాయి నెందుకు కలుసుకోలేదు'

బాస్కో ఆఖరి గుక్క టీ త్రాగి, కప్పును దూరంగా నెట్టాడు. అటు తర్వాత కళ్లను నానుండి మరలించి చెప్పసాగాడు.

అతని 'కన్నీళ్లు ఆగటం లేదు'

మేము బ్రాడ్ హార్స్ రెస్టారెంటు నుంచి బయటపడే సరికి వర్షం నిలిచి పోయింది. ఆకాశం ముదురు నీలం దాకెట్టు తొడుక్కున్నట్లుంది. ఆ ఊదాదాకెట్టు పైగా మ్యూజియం భవనపు గుండ్రని గుంబజ్. యువాపస్తోవున్న శ్రీ పక్షులంలా పొడుచుకొచ్చింది. వాయుదేవుని కండ్లు తడితడిగా వున్నాయి. వ్యాకులచిత్తంతో చెవులు దోరబెట్టుకుని వింటున్నట్లు గుర్రాలూ పూలు రెక్కలు విప్పుకుని రోడ్డుపై రాలిపడుతున్నాయి.

ఏడుగుర్రపు పాదపు నీటిలో భవనాలు ప్రతిబింబిస్తున్నాయి. వానచినుకులు ఆకు పత్రపు ఆడంపైగా జారుకుని పూవుల పెదవులను చుంబిస్తున్నాయి... బ్లాక్ హార్స్ రెస్టారెంటు బయటకు వచ్చి కొద్ది అడుగుల దేశాక ఆ వాతావరణంలోని సౌందర్యం ఆమె ఎదకొక బల్లెంలా గుచ్చుకుందేమో నన్నట్లు, జమున వెక్కి వెక్కి ఏడవసాగింది పెద్దా ఆమె ఒక చిన్నపిల్ల వాలిలా ప్రవర్తించసాగింది. నువ్వేందు కేడుస్తున్నావని నేను ఆమెను ప్రశ్నించలేదు. నీకన్న ముందు యిదే ఫుట్‌పాత్‌పైన వేలాదిమంది స్త్రీలు ఏడుస్తూ రోజులు గడిపారు. హృదయాంతరాళాల్లో విషమైన వారి కోర్కెలు మాత్రం తక్కువేమీ కావు. నేనామెను ఎలక్రింద లేకపోయాను మేము బాగా తలలు వంచుకుని. మౌనంగా ఆమె వెంట వెంట వెళ్ళాం. ఆమె ఏడుస్తూనేవుంది. ఒకానొక అజ్ఞాత బుద్ధీ, తంవలె ఆ ఫుట్‌పాత్ మా ముందు సాగుచుంది...'

* * * *

(సశేషం)

స్పందన

(కవితా సంకలనం)

80 పేజీలు : ఒక్క రూపాయి మాత్రం

స్పందన సాహితి,
1.8.17/2. చిక్కడపల్లి
హైదరాబాద్ - 20

కారుచీకటిలో కాంతిరేఖలు

ప్రాంతీయవాదానికి సైతం కాంతి ఏరినేవరం పుట్టగానే యిటీవల అహ్మదాబాద్‌లో జరిగిన హింసాత్మక పోరాటాలలో కూడా ఒక మతానికి చెందిన వ్యక్తులు, సమూహాలూ రెండవ మతానికి చెందిన వ్యక్తులూ, సమూహాలూ, ప్రాణాలను తెగించి నరాయుధ చేసిన మహా త్తరమైన ఎందరెందరో క్రమంగా వెలుగులోకి వస్తున్నాయి. అలాంటి వాటిలో కొన్నిటిని యీ మధ్యన చదివాం.

అహ్మదాబాద్‌లోని ఎరమానంబదాస్ 'దాల్' (ఒక పెద్ద ఆవరణలో వుండే నాలా యిన్నూ దాల్ అంటారు) లో నివసిస్తున్న వారిలో అల్పసంఖ్యాకులు మహమ్మదీయులు. దాని సరసన వున్న మరో దాల్‌లో అధిక సంఖ్యాకులు హిందువులు. ఈ రెండు దాల్సులోనివారూ కమ్యూనిస్టు నాయకుడు తుల్సీదాస్ నాయకత్వాన సమావేశమై తమలో కొందరు కలహించుకోరాదనీ, బయట నుండి వచ్చి తమమీద దాడిచేసే గూండాలను తరిమికొట్టాలనీ తీర్మానించుకున్నారు. వారీ పని విజయవంతంగా నిర్వహించి తమలో అంతరి ప్రాణాలూ, ఆస్తిపాస్తులను కాపాడుకోగలిగారు. అంతేకాదు. పై నుండి వచ్చిన వలువుపు కొండిపీలలకు రక్షణ కల్పించడంలో కూడా వారు కృతకృత్యులయ్యారు.

సబర్మతీ ఆశ్రమంలో

సబర్మతి నది ఒడ్డున గల గాంధీ ఆశ్రమవాసులు కూడా అటువంటి రక్షణ కార్యక్రమానికే పూనుకున్నారు. సెప్టెంబరు 20 వ తేదీ శనివారంనాడు సబర్మతి ఆశ్రమంలో వున్న ఇరువై ఒక్క మహమ్మదీయులు కుర్రవాడిని కూడా మహమ్మదీయుల ఆశ్రమ వాసు లిలాగే కాపాడారు. దాడిచేసిన గూండాలు తరిమివేయబడ్డారు.

హిందూ - ముస్లిం భాయ్! భాయ్!

అహ్మదాబాద్‌లోని దరియాపూర్ కల్లోలాలు విపరీతంగా జరిగిన మరో ప్రాంతం. శాసన సభ్యుడు శ్రీ మనూభాయ్ ఎన్జీనాల కృషి ఫలితంగా ఈ ప్రాంతంలో హిందూ - సమైక్య కాంతి కమిటీ ఒకటి ఏర్పడింది. మహోద్రిక్తమయి భయానకమైన అల్లర్లు జరియాపూర్ ప్రాంతంలో 'హిందూ - ముస్లిం భాయీ, భాయీ' అన్న నినాదాలు వినిపించాయి. అంతేకాదు. జనసంఘానికి చెందిన గూండాలు దాడులను లెక్కచెయ్యకుండా హిందూ యువకులు వీరోచితంగా స్థానిక ముస్లీములను కాపాడారు.

జమాల్పూర్ ప్రాంతంలోని - యీ ప్రాంతం గురించి హిందువులు చేసిన ముస్లిం వ్యతిరేక ప్రచారం యింతా అంతాకాదు. అత్యధిక సంఖ్యాక ముస్లిం కుటుంబాలవారు స్థానిక హిందువుల కుటుంబాలన్నింటినీ కాపాడటమే కాకుండా, కర్ఫ్యూ విధింపబడిన సమయాల్లో వారికి పాలూ, పప్పు, కూరలు మొదలైనవి యిచ్చి ఆదుకున్నారు.

కాపాడిన వ్యక్తిని కాల్చి చంపిన ఘాతుకం

న్యూమెంటల్ లేబర్ కాలనీ ప్రాంతంలో కొందరు కంట్రాక్టర్ల యిళ్ల నిర్మాణంలో వున్నాయి. అక్కడ పనిచేసేవారు వాచ్‌మన్‌గా వున్నారు. ఒక ముస్లిం గుంపు అతనొక్కడూ ఎరికింది చెనక్కు త్రిప్పికొట్టి. వదకొంచు హిందూ కుటుంబాలను కాపాడాడు. అయితే దురదృష్టవశాత్తూ. హిందూమతోన్మాదుల గుంపొకటి అదే సమయాన వాచ్‌మన్‌ను. అతను కాపాడిన వదకొంచు హిందూ కుటుంబాలవారూ ఎంత మొత్తుకున్నా వినకుండా. పశేవసహనం చేసింది.

అనుమానాలు, భయాలు, శంకలు తొలగి పోతున్న కొద్దీ యిటువంటి సంఘటనలు అనేకం వెలుగులోకి వస్తున్నాయి. అవి చెడుకు మరుగుగా వ్యక్త

కేరళ సంక్షోభానికి కారణం మార్క్సిస్టుల పెత్తందారీ దోరణి

కేరళ ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ బెర్లిన్‌నుంచి వస్తారనీ, ఏరి నీకుల పతిడి నుంచీ కల్లోలంనుంచి దూరంగా విశ్రాంతి పొందిన దల్లని చేతితో అంతర్గత పిట్టలలో వేడెక్కిన, ప్రచ్ఛలుకాపున్న ఐక్యసంఘటన బలపరాంతిని కూర్చి కావాడగలదనీ ఆశించ బడ్డది. కాని రాజధానికి వచ్చి 48 గంటలు దాటకముందే ఐక్యసంఘటన చావు ప్రకటన మీద సంతకం చేశాడు.

ఎంతో, సుదీర్ఘమైన వివాదంలో పడ ఆరోగ్యమంత్రి బి. వెల్లింగ్టన్‌కు కమ్యూనిస్టు, ఐ. యస్. పి. మంత్రులను బరి జేర్చ అనీతినేర వి చా ర ణ కు గురి చేయడం. ఐక్యసంఘటనలో మార్క్సిస్టు పార్టీని విమర్శించే వారిమీద ఆలోచించి దెబ్బతీశాడని చెప్పాలి. కమ్యూనిస్టు. ఆర్. యస్. పి; ఐ. యస్. పి; ముస్లింలీగ్ పార్టీలు సాద్ యొక్క మార్క్సిస్టు పార్టీ యొక్క మార్క్సిస్టుపార్టీ రక్షణలోనున్న శ్రీ వెల్లింగ్టన్‌పై ఎనిమిది నెలలుగా సాగించిన అందోళనకు ప్రతిగా. యీ పార్టీల మీద కన్ను తిప్పుకునేందుకు యీ తర్క తీసుకున్నాడని యీ పార్టీలు భావించడం కూడా సహజమే. ఈ నాలుగు పార్టీలకు చెందిన మంత్రులు రాజీనామా పెట్టవలసి వచ్చింది. ఈ నాల్గు పార్టీలూ నంబూద్రిపాద్ ప్రభుత్వానికి తమ మద్దతును ఉపసంహరించాయి.

కష్ట సాధ్యం

నలుగురు పెద్దభాగస్థులను ఐక్యసంఘటన ప్రభుత్వము నుంచి నెట్టివేయడానికి దారి తీసిన యీ మార్క్సిస్టు పార్టీ చర్యకక్షి సాధింపు చర్యేనన్నది స్పష్టమే. నంబూద్రిపాద్ తను తీసుకున్న చర్య వైయక్తిక ప్రేరితమైనదనవచ్చునని శాసన సభలోనే చెప్పాడు. నంబూద్రిపాద్ ప్రకటన తరువాత వివిధ పార్టీలూ మంత్రులందరినీ అనీతి ఆరోపణలు గుప్పించాయి. నంబూద్రిపాద్‌ను కూడా వదలిపెట్టలేదు. కాని ఆయనా ఆయన పార్టీ తనమీద వచ్చిన నేరారోపణలను విర్ర క్ష్యంగా ప్రక్కకు నెట్టి కమ్యూనిస్టు, ఐ. యస్. పి మంత్రులమీద తమ దాడిని కేంద్రీకరించారు.

నేటి కేరళ రాజకీయ సంక్షోభానికి మార్క్సిస్టుపార్టీ ఒప్పుకున్నట్లు దానియొక్క వైయక్తిక భావనా ప్రధానమైన దృక్పథమే ప్రధాన కారణం.

ప్రజల ఆశలు

కేరళ ప్రజలు 1967 లో ఏడు పార్టీల ఐక్యసంఘటనను అధికారాని కెక్కించినప్పుడు ఏదో సోషలిస్టు విప్లవాన్ని సాధిస్తారని ఆశించి చేయలేదు వాళ్లు వాస్తవ దృష్టికలవాళ్ళు. అందుచేత యీ మిశ్రమ [illegible] కర్తవ్యాల నాశం [illegible] ప్రభుత్వం. (2) అనీతికి పాల్పడని పరిపాలన, (3) కనీసపు ప్రజా సామాన్య జీవితం మెరుగుపర్చడానికి. శీఘ్రగతిలో ఐక్యసంఘటన కార్యక్రమాన్ని అమలుపర్చగల పరిపాలన.

ముఖ్యమైన విభేదము

మొదటినుంచి ఐక్యసంఘటనలో ముఖ్యంగా మార్క్సిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీల మధ్య ఐక్యసంఘటన ప్రభుత్వం నిర్వహించవలసిన పాత్ర ఎలాంటిది? అన్న సమస్యమీద తీవ్రమైన అభిప్రాయ భేదాలేర్పడ్డవి. మార్క్సిస్టుపార్టీ సిద్ధాంతకారుల దృక్పథం ప్రకారం కేరళ రాష్ట్రానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేసే వివక్షను ఎదుర్కొని పోరాడటానికీ, కష్టజీవి జనసామాన్యంయొక్క పోరాటాలను ఉధృతంగా రేగకొట్టడానికి ప్రభుత్వాధికారాన్ని సాధనంగా ఉపయోగ పెట్టుకోవాలంటే పరిపాలనమీద కాక పోరాటం మీదనే దృష్టిని కేంద్రీకరించాలని.

కమ్యూనిస్టుపార్టీ అవగాహన

మార్క్సిస్టుపార్టీయొక్క యీ అవగాహనను తీవ్రంగా విభేదించింది కమ్యూనిస్టుపార్టీ. దేశప్రజలకు అత్యవసరమైనసంస్కరణలను సమకూర్చే సాధనం ప్రభుత్వ అధికారమన్ను మాటను విస్మరించడం అత్యశ్యాత్యమని భావించింది.

ప్రజలు తమ బ్రతుకును బాగు చేసుకునేందుకు జరిపే పోరాటాలకు తగినంత సహాయం చేస్తూనే ఐక్యసంఘటన ప్రభుత్వం ప్రజల రైతుల మెరుగుపరచడానికి అవసరమైన పరిపాలనా చర్యలనూ, కావన నిర్మాణ చర్యలూ తీసుకోవాలని పట్టుబట్టింది.

ఈ దృక్పథ విభేదం సహజంగా ఐక్యసంఘటన ప్రభుత్వం యొక్క ప్రారంభ దినాల్లోనే బహిరంగ వివాదంగా పరిణమించింది. ఈ వివాదంలో ఐక్యసంఘటనలో అంతరంగికంగా నూతనమైన విభజన యేర్పడ్డది. ఐ యస్. పి, ఆర్. యస్. పి; ముస్లింలీగ్‌లు కమ్యూనిస్టుపార్టీ దృక్పథాన్ని సమర్థించడం మొదలు పెట్టాయి. దీంతో మార్క్సిస్టుపార్టి కోపోద్రిక్తమైంది.

ఏకపక్ష వక్షమైన కె. టి. ఏ. అఖిలభారత సంయుక్త సోషలిస్టుపార్టీ కాఖయైన యస్. యస్. పి, మాత్రం మార్క్సిస్టుపార్టీ వైపు మొగ్గినవి. విభేదాలూ పెరిగినవి. ఆహారం, వ్యవసాయం, బంజర్ల పంపిణీ, పారిశ్రామికీకరణ చివరకు అవినీతి నిర్మూలన అన్నీ సమస్యలనూ చుట్టేసినవి.

పెద్దపార్టీ దాష్టీకం

కేరళ ఐక్యసంఘటన వైఫల్యానికి మరో ముఖ్యమైన కారణం మార్క్సిస్టుపార్టీ యొక్క పెద్దరికపు దాష్టీకంకూడాను. తన "శ్రామికవర్గ నాయకత్వము"ని ఐక్యసంఘటన మీద పెత్తనం చేయడానికి బాహాటంగా ప్రయత్నించాడానే దేశవాసికల్లా ఏకైక విప్లవాత్మక పార్టీ అని మార్క్సిస్టుపార్టీ అహంభావపడుతూన్నది. అంతటంతటా తన పట్టు మోపడం మొదలు పెట్టింది. దీంతో ఐక్యసంఘటనలోని మిగిలిన పార్టీలలో అసంతృప్తి పొంగి పొరలడం మొదలు పెట్టింది. ఐక్యసంఘటనలోని పార్టీల బలమూ ఎక్కువుండి వాటి వాటి కార్యక్రమ నిర్వహణను బట్టి పెరుగుతుంది. కాని మార్క్సిస్టుపార్టీకి సంఘటనలోని సోదర పార్టీలు ఎక్కి రావడం ఇష్టం లేదనే ఉద్దేశం ఎన్నడూ దాచలేదు. ఎన్నడూ వహించలేదు కూడా. కమ్యూనిస్టుపార్టీ బలంగా ఉన్న కార్మికుల మధ్యకు పోయి యెన్నాన్నో చిల్లర ట్రేడ్ యూనియన్లను పెట్టడమే మార్క్సిస్టుపార్టీ యొక్క ఈర్ష్యా స్వభావానికి తార్కాణం. మార్క్సిస్టుపార్టీ ప్రయోజనాల దృష్టిలోనుగా ఇతర పార్టీలను అణచివేయడానికి పోలీసునూ, పరిపాలనా యంత్రాంగాన్నీ ఉపయోగిస్తున్నారనే విమర్శ చాలా విస్తృతంగానే ఉంది.

అవినీతి

కేరళ ఐక్యసంఘటన ప్రభుత్వం ప్రజలాంచినట్లు అవినీతిని నిర్మూలించలేక పోయింది కాగా ఇటీవలి కాలంలో అవినీతి పరిధిగా పెరిగిపోయింది. మంత్రుల మీద తీవ్రమైన నేరారోపణలు వచ్చినవి. ఆత్మశక్తికరమైన విషయమేమంటే ఆరోగ్య శాఖామంత్రి శ్రీ వెల్లింగ్టన్ మీద అవినీతి ఆరోపణలను మొట్టమొదట ప్రకటించింది మార్క్సిస్టుపార్టీ దినపత్రిక "దేశాభిమాని" యే. అవినీతిని గురించి ప్రజలలో పెత్తరిల్లిన ఏహ్యభావాన్ని పరిగణించినట్లయితే ఏమాత్రం చిత్తశుద్ధిగల రాజకీయ పార్టీయైనా అవినీతి నిర్మూలనకు కృషి చేయాలి.

కాని మార్క్సిస్టు పార్టీయొక్క వైఖరి. నంబూద్రిపాద్‌యొక్క "వైయక్తిక భావ ప్రేరితమైన వైఖరి" వెల్లింగ్టన్‌ను అశాంతంగానూ మొండిగానూ సమర్థించడమూచేసి ఐక్యసంఘటనలో పరస్పరం అనుమానాలనూ విద్వేషాలనూ తీవ్రం చేసినవి.

మార్క్సిస్టుపార్టీ కావాలనే విపరీత పరిస్థితులను సృష్టించింది, దానిని విమర్శించిన వారు ఐక్యసంఘటనలో కొనసాగడం అసంభవమైపోయింది, ఐక్యసంఘటనను వదలి వేయవలసి వచ్చింది.

ప్రభుత్వంకొనసాగడం కూడా అసంబద్ధమైపోయింది, మార్క్సిస్టు నాయకులు మధ్యంతర యెన్నికలు కావాలని ఉవ్విళ్లూరుతున్నట్లు ప్రకటిస్తూ వచ్చారు.

— పేట్రియెట్, 22 అక్టోబరు

పశ్చిమ జర్మనీలో విల్లీబ్రాంట్ ఎన్నిక తదనంతర పరిణామాలు

పశ్చిమ జర్మనీలో ఇటీవల జరిగినపార్టీక ఎన్నికల ఫలితాల విషయంలో ఆశ్చర్యం చెప్పినవారు రెండు సందర్భాల్లో కంగుతిన్నారు. కొన్ని నెలల క్రితం క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీ (నిన్నటిదాకా పాలక పార్టి అయిన సి. డి. యు.) సంపూర్ణ విజయం పొందుతుందన్న ఆశ్చర్యంలాగే, సరిగా ఎన్నికలకు ముందు సోషల్ డెమోక్రటిక్‌పార్టీ పైచెయ్యి సంపాదిస్తుందన్న ఆశ్చర్యకరమైన క్లిష్టత ఓటింగు ఫలితాలపై సమాంతరంగానే ఎనిపించాయి.

ఒకవంక, సి. డి. యు, విదానాలకు కాలదోషం పట్టిందనీ, దేశపు సహజ ప్రగతి వధానికి అది ఆటంకంగా తయారైందనీ ప్రజలు గ్రహించారు. అయితే అంత మాత్రాన పూర్వాపు పరిధాలనుండి అధికార ప్రచార ప్రభావాన్నుండి వారందరూ బయటపడి వ్యతిరేకంగా ఓటు చెయ్యలేక పోవటం మొదటి కారణం. జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్‌లో రాజకీయంగా మిక్కిలి చైతన్యవంతులు, ప్రధాన్యాన్ని భావాలు జరిగినవారైన 18, 21 ఏళ్ళ వయస్సు కల యువకులకు ఓటు హక్కులేకపోవటం రెండవ కారణం. యుద్ధపరిణామాల నాటివారే పురుషులకన్న స్త్రీలు 36 లక్షల మంది అధికం. స్త్రీలలో ముఖ్యంగా వృద్ధ స్త్రీలలో సి.డి.యు ప్రకోరించే దారస్తవ భావాలు. మతభావాలూ చోటు చేసుకోవటం మూడవ కారణం.

మరోవంక, సి. డి. యు! చెప్పుకోదగిన ప్రత్యామ్నాయ ప్రతిపక్షపార్టీ లేకపోవడం కూడా యిందు కొక కారణం.

ఆర్థిక రంగంలో ఎటు చూసినా కార్మిక సమ్మెలు ముమ్మరంగా జరుగుతున్నాయి. నాలుగు లక్షల మంది కొన్నగల కార్మికులూ, ఉక్కుకార్మికులూ సమ్మెలుచేసి 11 14 శాతం జీతాల పెంపును సాధించుకున్నారు.

పబ్లిక్ సర్వీసులకు, రవాణాకు సంబంధించిన 12 లక్షల మంది కార్మికులు చేసిన సమ్మె ఫలితంగా ఎన్నికల ప్రచార సంరంభంలో పడవున్న సి. డి. యు. సోషల్ డెమోక్రటిక్‌పార్టీ నాయకులు దిగి వచ్చి, అదరాదరా మంత్రివర్గ సమావేశం జరిపి కార్మికులకు కొన్ని సౌకర్యాలు కల్పించడవలసివచ్చింది.

రాజకీయరంగంలో పర్శికుల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యంకోసం, ప్యాక్టరీ చట్టం సవరణకోసం, పరిశ్రమ ఎన్నికలు ముందు, అందోళన తీవ్రతరం చెయ్యబడింది, దానితో పోటీ చేస్తున్న పార్టీలు యీ సమస్యలపై తమ అభిప్రాయాలను ఖచ్చితంగా వెల్లడించక తప్పనిసరైంది.

ఎన్నికల్లో మరో ముఖ్యాంశం నేషనల్ డెమోక్రటిక్ పార్టీ (ఎన్. డి. పి.) నయా నాజీజంపై జరిగిన ప్రచార పోరాటం అని చెప్పవచ్చు. నాజీలు ఎన్నికల సందర్భంగా జరిపిన మొత్తం 45 సమావేశాల్లోనూ 36 సమావేశాలను పోలీసు వ్యతిరేక ప్రదర్శకులు భగ్నం చేశారు.

ప్రజల్లో పట్టిన రాజకీయ విభజనను పైపటలనుబట్టి అంచనా వేసుకోలుగుతాం.

పూర్వపు ఎన్నికలకూ ప్రస్తుతానికీ భేదం

పూర్వపు వాటికీ, ప్రస్తుత ఎన్నికలకూ ముఖ్యమైన భేదం ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనటమని చెప్పవచ్చు.

ఛాన్సలర్ కీసింగర్ మొదలుకొని సి. డి యు. నాయకు లందరూకూడా ఎన్నికల సమావేశాల్లో ప్రజల క్రోధోద్రిక్తతను తట్టుకోలేక పలాయనం చిత్తగించవలసివచ్చింది. సాయుధ పోలీసుల మధ్య పిలవబడి మాట్లాడిన కీసింగర్‌ను మాజీ నాజీ అనీ, నయా నాజీకాన్ని బలపరుస్తున్నావనీ ప్రజలు అరిచి, కేకలు చేశారంటే ప్రజల్లో వ్యక్తమైన నాజీ వ్యతిరేకత మనకు అర్థ మవుతోంది.

బడా వ్యాపారస్తులకు ప్రాతినిధ్యం వహించే సి. డి. యు. కార్యక్రమానికీ, ఎస్. డి. పి కార్యక్రమానికీ మధ్య ప్రజలకు పెద్ద తేడా ఏమీ కనిపించలేదు కాగా, నయా నాజీలకు వ్యతిరేకంగా జరిగిన పోరాట క్రమంలో క్రిస్టియన్ డెమోక్రాట్ల బండారం కూడా బయటపడింది.

సి. డి. యు. జాతీయ కార్యక్రమం ప్రజల తక్షణ ప్రయోజనాలకు పూర్తిగా భిన్నంగా వుంది. పర్శికుల యాజమాన్యంలో కార్మికుల భాగస్వామ్యాన్ని ఆ పార్టీ విరోధించటమే కాకుండా, 'లేబర్ లేబుల్' ప్రారంభించి, వాటిలో ప్రతి కార్మికుడు విధిగా చేరాలన్న అద్భుతమైన విరోధకమైన సంస్కరణను ప్రతిపాదించింది

సోషల్ డెమోక్రాట్ల అవకాశాలు

మితవాదులు ఎన్నికల పోరాటంలో దాడి కాచుకునే పరిస్థితిలో పడటం సోషల్ డెమోక్రాట్లకు మంచి పీఠం కల్పించింది. సమ్మెల పర్వహణతో ఆ పార్టీ కెటువంటిసంబంధం లేకపోయినా ఇటీవల విజయవంతంగా జరిగిన అనేక సమ్మెల ఫలితాలలో ఆ పార్టికి భాగ లభించింది. సోషల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షుడైన విల్లీబ్రాంట్ పర్శికుల యాజమాన్యంలో కార్మికుల భాగస్వామ్యానికి బలపడుతూ ప్రకటించాడు.

కీసింగర్ - బ్రాంట్ మంత్రివర్గంలో - సోషల్ డెమోక్రాటిక్‌పార్టీకి చెందిన ఆర్థిక మంత్రి కార్లోవిల్లర్‌కు అప్పగించబడిన ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచే బాధ్యత లభించింది. తమ పార్టీని ఎన్నుకొన్న కార్మికులకు మరికొన్ని సౌకర్యాలు కల్పించనని అతను వాగ్దానం చేశాడు. ఉక్కు నాణెమైన మార్క్ విలువను మార్చబడుతూ మార్కుకు పోవటమూ అన్న అంశం కూడ ప్రాధాన్యత వహించింది.

మార్కు విలువ తగ్గిన ఫలితంగా పశ్చిమ జర్మన్ బడా వ్యాపారులకు పరిశ్రమలలో అమ్మకాల పోటీలో అధిక్యత చేకూరుతుంది. కాగా మార్కు విలువ పెంపులను ఎక్కువ జర్మనీకి చెందిన బడా వ్యాపారస్తుల్లో అధిక సంఖ్యాకులు వ్యతిరేకించారు.

అమెరికన్, బ్రిటిష్, ఫ్రెంచి వర్గాలు మార్కు విలువను పెంచమని ఒత్తిడితెచ్చినా కూడా, కీసింగర్ ప్రభుత్వం, పశ్చిమ జర్మనీ గుత్త వ్యాపారవర్గాల ఒత్తిడికి లొంగి, అందుకు పూనుకోలేదు

కీసింగర్ అనుసరించిన యీ ఏకపక్ష ధోరణి ఫలితంగా, పశ్చిమ జర్మనీ తన మిత్ర రాజ్యాలకు దూరమైంది. పెట్టుబడిదారీ ప్రభుత్వ ద్రవ్యమార్కెట్లు సొమ్మదాన్ని దెబ్బ తీసింది. అంతేకాకుండా, పశ్చిమజర్మనీ సొంతం ధరలు మరింతగా పెరగటానికి తోడుపడ చేసింది

దేశప్రయోజనాల దృష్ట్యా మార్కు విలువను ఉచితమైన మేరకు పెంచాలని విల్లీ బ్రాంట్ వాదించాడు. అయితే, అతని వాదనను కీసింగర్ ప్రభుత్వం తోసిపుచ్చింది. పశ్చిమజర్మన్ గుత్తదారులే ప్రభుత్వ దర్శనపట్ల హర్షం వెలిబుచ్చగా, సాంఘికవేత్తలేమి, మరింత దూరదృష్టిగల పశ్చిమ జర్మన్ అధికవేత్తలేమి అడుగాను వెల్లడించారు. ట్రేడ్ యూనియనును కూడా విల్లీ బ్రాంట్ వాదాన్ని బలపరచటంతో సోషల్ డెమోక్రాట్ల ప్రతిష్ఠ మరింత పెరిగింది.

ఎన్నికల ప్రచారంలో విదేశాంగ విధానం కూడా ప్రాముఖ్యం వహించింది. సి. డి. యు తన ఎప్పటి వాత విధానాన్నే పట్టుకు ప్రాంతాలాడ సాగింది. ఆవరణలో పరిపక్వమైన ఆ విధానాల స్థానంలో కొత్తదారిలోనం ఓటర్లు ఎదురు తెన్నులు చూడసాగారు. జర్మనీ అంతటికీ తానే ఏకైక ప్రతినిధి నన్న 'హాల్‌స్టీన్' సూత్రాన్నీ, బుందెస్వహ్‌రును అణ్వాయుధాల రక్షణ కల్పించాలనటాన్నీ సి. డి. యు పునర్కరణ చెయ్యసాగింది. సరిగా ఎన్నికలకు ముందు అతిగా యూరప్ భద్రతా మహాసభను, అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒడంబడికపై సంతకాలు పెట్టాలన్న ప్రతిపాదనను కీసింగర్ బహిరంగంగా ఖండించాడు, పశ్చిమ జర్మనీ ఆర్థ్యాన్న అభిలషించిన యూరప్ ఏర్పడాలన్న స్టాండ్ ప్రతిపాదనను కీసింగర్ బలపరిచాడు. అలా చెయ్యటమంటే ప్రపంచాన్ని యుద్ధపూరితంగాను తిరిగి వెళ్లటం తప్ప మరేమీ కాదు.

సోషల్ డెమోక్రటిక్ పార్టీ యీ విషయంలో కొంతమట్టు వివేకాన్ని ప్రదర్శించింది. రెండవ ప్రపంచ యుద్ధ ఫలితాలను తరగదోడాలని కోరటం మానకపోయినా, మితిమీరి తత్వాన్ని వదులుకోకపోయినా కూడా, వేదిక మీద మాట్లాడేటప్పుడు అర్థవంతమైన భావాలు కలవారిని ఆకర్షించే పదజాలాన్ని సోషల్ డెమోక్రాట్ నాయకులు వల్లిస్తున్నారు. అణ్వాస్త్ర వ్యాప్తి నిరోధక ఒడంబడికపై సంతకాలు పెట్టే విషయంలో సోషల్ డెమోక్రటిక్ పార్టీ మరింత వాస్తవికమైన వైఖరిని అవలంబిస్తుందని విల్లీబ్రాంట్ 'వెస్ట్‌డెర్ స్పీగెల్' పత్రిక కిచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. హాల్‌స్టీన్ సూత్రాన్ని ఆయన పరిత్యజించి తూర్పు జర్మనీతోను, తదితర సోషలిస్టు దేశాలతోను రాజీ పడాలని తాను కోరుతున్నట్లు ప్రకటించాడు. విదానికి, సోషలిస్టు దేశాలతో సరైన సంబంధాలు పెట్టుకోక పోవటానికి కారణత సి. డి. యు పార్టీదేనని అయన ఆరోపించాడు. ఎన్నికల సభలో ప్రసంగిస్తూ తూర్పుసామ్రాజ్యాలతో యింతకన్న శాంతి యింతమైన సంబంధాలు ఏర్పాటు కోటానికి నోచ్చో అవకాశాలు లున్నాయి. ... అయితేనేం యీ విషయంలో ఏమిచేద్దామన్నా నాకు అటంకాలే కలిగాయి...సి. డి. యు. సహజస్వామిగా అది చేసే ఆర్థరహితమైన పనులకుకూడా మేము తలవంచవలసిన పరిస్థితిలో పడుతూంటే వాళ్ళం" అని చెప్పాడు బ్రాంట్.

ఎన్నికప్రచారసభల్లో సోషల్ డెమోక్రాట్ నాయకులు పాత ప్రభుత్వపు విదేశాంగ విధానాన్ని మారుస్తామనీ, తూర్పు యూరపియన్ సోషలిస్టు రాజ్యాలతో సాదారణ సంబంధాలు పెట్టుకుంటామనీ, యూరపియన్ రాజ్యాల భద్రతాభావ్యవస్థ కోసం కృషి చేస్తామనీ, యూరపియన్ రాజ్యాల భద్రతా మహాసభకు హాజరై అణ్వస్త్రవ్యాప్తి ఒడంబడికపై సంతకాలు పెడతామనీ ఓటర్లకు వాగ్దానాలు చేశారు.

ఈ అంశాలపై వారికి మూడవ బుండ్‌స్టాగ్ పార్టీ అయిన ఫ్రీ డెమోక్రాట్స్ పార్టీ తోడ్పాటు వుంది. ఫ్రీ డెమోక్రాట్ నాయకుడు వీల్ యూరపియంలో మరోఅడుగు ముందుకు వేశాడు. ఆ పార్టీ ఎన్నికల సందర్భంగా "క్రియాశీలము. స్వతంత్రమైన ప్రాచ్య విధానం," "అఖిల యూరప్ భద్రతా మహాసభ", "ఏకైక ప్రాతినిధ్య వ్యతిరేకత" వినాదాలున్న పోస్టర్లను ప్రచురించింది. విదేశాంగా సమస్యలపైనే సోషల్ డెమోక్రాటిక్‌లకు, ఫ్రీ డెమోక్రాట్లకు మధ్య ఏకీభావం కుదిరింది. అదే. వేరా పార్టీలు రెండూ కలిసి సంకీర్ణంగా ఏర్పడటానికి దారితీసింది.

ఎన్నికలకు ముందరి పరిస్థితులకూ ఎన్నిక ఫలితాలకూ వెనుకమన్న కొన్ని అంశాలు పైన వివరించబడ్డాయి. పశ్చిమ జర్మనీ రాజకీయ జీవితంపై యిన్నాళ్ళుగా మింగాడ అధ్యుదయ విరోధక శక్తులు వహిస్తున్న పెత్తనాన్ని తుదముట్టించే అవకాశాన్ని ఆ అంశాలు కల్పించాయి. వాటిని పూర్తిగా వినియోగించుకుంటే, దాన్ ప్రభుత్వ దేశాంగ, విదేశాంగ విధానాల్లో మార్పు తీసుకురావటం సాధ్యమవుతుంది. అయితే, ఈ అవకాశం పూర్తిగా వినియోగించుకో బడిందని చెప్పలేం.

రాజకీయ పరిస్థితిని పరిశీలిస్తే సి.డి యు 'ఆపాను'ను ఎదుర్కోవలసి రావటం స్పష్టం. సి. డి. యు. పూర్తిగా పరాజయం పొందుతుందన్న ఎన్నికల తోస్యాన్ని పూర్తిగా త్రోసిపారేసేందుకువీల్లేదు. అయితే వారు సోషల్ డెమోక్రాట్ల రాజీ విధానాలను సరిగా అర్థంచేసుకొన్నట్లు కనిపించటంలేదు. ఇప్పుడు జరుగుతున్న పోటీ ప్రభుత్వపార్టీకీ, ప్రతిపక్ష పార్టీకీ మధ్యకాదు. మంత్రి వర్గంలోని రెండు భాగస్వామ్య పార్టీలకు మధ్య జరుగుతోంది. కాగా, రాజకీయ శక్తుల బలాబలాల్లో పెద్ద మార్పొచ్చేస్తుందనటం కష్టం.

పశ్చిమ జర్మనీ పరిశ్రమకారులు గోవాలస్ పరిస్థితులను యీ క్రింది సూత్రాల్లో చక్కగా అభివర్ణించారు: "సోషల్ డెమోక్రాట్లు మిశ్రమ ప్రభుత్వంలో జేరకుండా వుండి, సి. డి. యును దాని కర్మానికి దాన్ని వదిలేసి వుంటే వెస్టెంబరు ఎన్నికల్లో వారికిబహుమతైన నిజయాలు లభించి యుండేవి." 'డైటాల్' అన్న వార్తాపత్రిక దీన్నే మరింత స్పష్టంగా వివరించింది. "దురదృష్టవశాత్తు దివాళాకోరుపని. డి. యు విసోషల్ డెమోక్రాట్లు మోస వరాయణులుండి కావాడినట్లయింది."

ఎన్నిక ఫలితాలకు ఎంత ప్రాముఖ్యత వుందో అందరికీ తెలిసినదే. జాన్ రివిజిస్ట్ దర్శకత్వంలో ప్రచురమవుతున్న సి. డి యు పెత్తనంలేనివారిది. విల్లీ బ్రాంట్ నాయకత్వానసోషల్ డెమోక్రాట్లు, ఫ్రీడెమోక్రాట్లూ కలిసి కొత్త తుత్యాన్నిఏర్పాటుచేస్తున్నారు. కొత్త విధానాలు ప్రవేశపెట్టబడే అవకాశముంది. అయితే, ఒక్క విషయాన్నిమాత్రం అందరూ గుర్తుంచుకోవలసి వుంది. సి. డి. యు పై సోషల్ డెమోక్రాట్లు అధ్వితమైన మెజారిటీ సంపాదించకపోయిన పక్షంలో ప్రభుత్వం అస్థిరమైన పరిస్థితిలో కొనసాగుతుంది.

సి డి యు పార్టీకి ఓట్లూ, సీట్లూ, తగ్గినప్పటికీ, యీ నాటికీ దేశంలో అదే అన్నింటికన్న బలమైన ఏకైక పార్టీ. అది కారణంగా అనిగే పోరాటంలో అది అత్యసన్నాహం చేస్తుందనుకోటానికి ఎటువంటి ఆస్కారంలేదు. కొత్త మిశ్రమ ప్రభుత్వం ప్రజలు మూన్నాళ్ళముచ్చట మాత్రమేనని, సి డి. యు త్వరలోనే అధికారంలోకి తిరిగి వస్తుందనీ కీసింగర్ బహిరంగంగానే ప్రకటిస్తున్నాడు.

సోషల్ డెమోక్రాట్లు గణనీయమైన విజయాలు సాధించారు. ఆ విజయాలను, ఫ్రీ డెమోక్రాట్లతో కలిసి, కాపాడుకోటానికి కృతనిశ్చయులై కూడా వున్నారు. కాని, కేవలం 12 మంది సభ్యుల మెజారిటీమాత్రమే గల కొత్త మిశ్రమ ప్రభుత్వం స్థిరంగా వుండనుకోవటం భ్రమమాత్రమే అవుతుంది.

నాజీ ఎన్ డి. పి. కి దెబ్బ

ఇకపోతే కనీసం 50 సీట్లు గెల్చుకుంటానని గప్పాలు కొట్టిన ఎన్. డి. పి సంగతి పరిశీలిస్తే, జర్మన్ పార్లమెంట్ లోందు స్థానంలో దానికి ఒక్క సీటు కూడా లభించలేదు. ఇది పాసిస్టు వ్యతిరేకులకు ప్రధానమైన విజయమనటంలో సందేహమేమీ లేదు. పాసిస్టు వ్యతిరేకులు కృతనిశ్చయంతో చేసిన కృషి ఫలితంగానే నయా నాజీలకు పార్లమెంటు సందీ లేకుండా దెబ్బపడుతున్నా జరిగింది అయినప్పటికీ, వారికి 15 లక్షల ఓట్లు వచ్చాయంటే కొద్ది లేదాలో మాత్రమే 5 శాతం అవరోధాన్ని అధిగమించలేక పోయిందన్నా నయా నాజీల ప్రమాదం యింకా తొలగిపోలేదని బోధపడుతుంది.

ఎన్నికల అనంతరం పరిస్థితి బహు క్లిష్టంగాను, అస్తవ్యస్తంగాను వుంది. ఈ పరిస్థితిలో తన రాజకీయ నొకను ముందుకు నడుపుకు పోవాలంటే కొత్త ప్రభుత్వం పశిష్టమైన ఎట్టుదలను, కృతనిశ్చయాన్నీ ప్రదర్శించవలసి వుంటుంది. అన్నింటికన్న ముఖ్యంగా, తమకు ఓట్లువేసి అధికారంలోకి కలంపిన ప్రజా సామాన్యం పైననే అది ఆధారపడవలసి వుంటుంది.

"పశ్చిమ జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్ విధానంలో వాస్తవికత దిశగా వచ్చిన మొగ్గువలకు సహజంగానే మేము స్వాగతం చెప్తున్నాం," అని అక్టోబరు 6 న బెర్లిన్‌లో చేసిన ప్రసంగ క్రమంలో సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్ చెప్పాడు.

"ఇందుకు సముచితమైన చర్యలు తీసుకునేందుకు మేము సంసిద్ధంగా వున్నాం. అయితే, సైనిక వాదానికీ, పగ సాధింపు విధానాలకూ వ్యతిరేకంగా మేము చేసే పోరాటంలోమాత్రం సూత్రప్రాయంగా ఎటువంటి వెనుకబాటూ వుండదనీ. ఈ విషయంలో రాజకీ ఎటువంటి ఆస్కారం లేదనీ స్పష్టంచెయ్యగోరుతున్నాం.

ఎన్నికల ఫలితాలు ప్రజాస్వామ్యశక్తులకు విజయమన్నది అసందిగ్ధమైన విషయం. బడా వ్యాపారులు ప్రాతినిధ్యం వహించే ప్రధాన పార్టీ అయిన సి. డి. యు. వట్ల ప్రజలు తమ విముఖతను ప్రదర్శించారు. మార్పును కోరుతున్నారు. స్పష్టంగా ప్రదర్శింపబడిన ప్రజాభీష్టాన్ని కొత్త మిశ్రమ ప్రభుత్వం కార్యాచరణలో చూపించగలదా లేదా అన్నదే పశ్చిమ జర్మనీని నేడెదుర్కొంటున్న ఏకైక సమస్య.

('న్యూఏజ్' వ్యాసానికి అనువరణ)

గ్రంథసమీక్ష

(4వ పేజీ తరువాయి)

ఈ యుగంలో ఒక ప్రత్యేకతగా కనిపిస్తున్నది. ఈ గ్రంథాలు ఇప్పటికే హెచ్చు భాగం అమ్ముడైతాయి.

మిగతా అన్ని సంస్థానాల కన్న ఒకఎత్తు విజయనగరం, వీరాపురాల చరిత్ర ఒక ఎత్తు. విన్నా మెప్పుటివరకు. ఈ సంస్థానాధీశులు అవిచ్ఛిన్నంగా సాహిత్య పోషణ పెద్ద ఎత్తున సాగించటమే కాక, ఆధునిక సాహిత్య ప్రక్రియలకు వీరు రోహణం చేయటం కూడా ఇందులోకకారణం. వ్యాసపూర్వోద్యమసారథి బసు గురవాడపాన్నారావుకు, ఆనందగజపతి బోనమదె శే. గ్రాంథిక దాసాదీరమైన ఆంధ్ర సాహిత్యానికి విశ్వపురం రాజా మూల సంతరం. ఈ స్వర్గతో, ఉభయులూ తెలుగు సాహిత్యానికి అపార సేవ చేశారనేదే ప్రస్తుతాంశం.

పరిశోధకాంశాలను వివరించే పండర్యంలో, రచయిత తరచు 'బ' కార ప్రయోగం వాడాడు. పరిశోధక గ్రంథం కనుక ఎంతో అది తూచి, విధ్యరణలు చేయవలసి ఉన్నప్పటికీ అందుకు 'బ' కార ప్రయోగం అవసరంకాదు. సాధ్యమైనంత వరకుండా ఇకనైన అవరోధం సాహిత్య పర్యాకు మరింత ప్రాధాన్యం ఇవ్వగలిగితే, గ్రంథ గౌరవం ఇంకా పెరిగే అవకాశం ఉంది.

పునర్ముద్రణలో రచయిత ఈ మార్పులు చేయగలరని ఆశించవచ్చు.

- ఎన్నోఏండ్లు కృషిచేసి, ఇంతటి అమూల్యమైన గ్రంథాన్ని రచించిన శ్రీ దోణప్పగారు తెలుగు సాహిత్యానికి, చరిత్రకు గొప్ప సేవ చేశారు.

దీర్ఘరోగులకు ఉత్తమ వైద్యము

నవుంసకత్వము, శుక్లనష్టము, హస్త ప్రమోహము, అవసరకాలమందు అంతర్వాప్తి ఉద్భవము, బోధకాస్య, చెవుడు, కనుపొప్పి, శుష్టు, బొల్లి, చర్మవ్యాధులకు పోస్టు ద్వారాకూడా వైద్యము చేయబడును. శ్రీ దాలాజీ వైద్యశాల, డా॥ పి. కుమార స్వామి పేరు. టి.బి రోడ్ తెనాలి (ఎ. పి.)

డాక్టరుగా ఉండండి!

పోస్టు ద్వారా హోమియోపతి చదివి M. D. డిప్లొమా పొందండి

ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి :

HIND HOMEOPATHIC (V.A.)

సినిమా

'తాళిబొట్టు' చిత్రంలో విజయలలిత, సూర్యకాంతం, విజయనిర్మల.

లెనిన్‌పై చిత్రాలకు విమర్శకుల ప్రశంసలు

బల్గేరియా, ఆల్బేనియా, పోలెండ్, ఇథియోపియా, అమెరికా, న్యూజిలాండ్, అర్జెంటీనా, సెనెగాల్ మొదలైన దేశాలు రష్యాకు ఏభయ్యింటికో సోవియట్ కథా చిత్రాలూ, వి. ఐ లెనిన్ జీవితాన్ని, ఆయన విప్లవ కార్యక్రమాలనూ తెలిపే డాక్యుమెంటరీలూ చూపబడుతున్నాయి.

సెర్గెయ్ ఐసెన్‌స్టిన్ తీసిన 'అక్టోబరు', 'లెనిన్ గురించిన మూడు పాటలు', 'అక్టోబరులో లెనిన్', '1918 లో లెనిన్', 'తల్లి ప్రేమ', 'మాతృ హృదయం', 'పోలెండ్‌లో లెనిన్', 'జూలై 6 వ తేదీ', 'ఉసాకి పట్టుకొన్న మనిషి', 'సిరి నోట్లు', మొదలైన కథా చిత్రాలేగాక - 30కి పైగా డాక్యుమెంటరీలు వివిధ దేశాలలో ప్రదర్శింపబడ్డాయి. ప్రేక్షకులలో ఎంతో ఆసక్తి కలిగించాయి. పత్రికలు ఎన్నో ప్రశంసలు పొందాయి.

"జూలై 6 వ తేదీ" గురించి

అమితమైన డాక్యుమెంటరీ సమాచారాన్ని 'జూలై 6 వ తేదీ' లో బహు నేర్పుగా కళగా కూర్చారని లండన్ టైమ్స్ వ్రాసింది బోల్షాయ్ థియేటరులో 1918 జూలై 5, 6 తేదీలలో రేగిన గొప్ప తుఫాణ ఎంతో కళాత్మకంగా చూపబడింది. "పెట్టుబడిదారీ విధానంతో రాజీలేదు, దుర్బలుడు లేడు, మనం వెంటనే ప్రపంచ వ్యాప్తంగా విప్లవ ప్రారంభించాలి"ని అతివాద సోషల్ రివల్యూషనరీ నాయకురాలు మరియా స్పిరిడొనోవా తన పార్టీ ప్రతినిధులు 450 మంది తరపున గర్జించింది. బోల్షివిక్ ప్రతినిధులు 868 మంది తరపున లెనిన్ ఎంతో తెలివిగా - శాంతంగా సమాధానం యిచ్చారు సామ్రాజ్యవాదులు జట్లు రెండూ ఒకరి నొకరు కసిగా, ఆగాదంలోకి వెట్టుకొంటున్న సమయంలో, శాంతి విధానం ఒక్కటే రష్యాకు బలం కూర్చుకొనే వ్యవధి నిస్తుంది - అంటాడు ఆయన.

లెనిన్ తల్లినిగురించి మార్క్‌డాన్‌స్కాయ్ తీసిన చిత్రాన్ని విదేశీయ విమర్శకులు ఎంతో మెచ్చుకొంటున్నారు. ఆయన సోవియట్ యూనియన్‌లో ఎంతో అనుభవంగల కళా దర్శకులలో ఒకడు.

"'మాతృ హృదయం' ఫిలిం ఒక అద్భుత కళాఖండం" - అని ఫ్రెంచి ఫిలిం విమర్శకుడు ఆల్బర్ట్ క్రెర్వోసీ తాను మార్క్‌డాన్‌స్కాయ్‌మీద వ్రాసిన మోనోగ్రాఫ్‌లో అన్నాడు.

"కళా నిపుణుడైన దర్శకుడు దీనిలో లెనిన్ జీవిత ప్రాంతాన్ని మాత్రమే చూపాడు. కాని, అంతర్లీనంగా వుండిన కళా నిపుణతతో విప్లవ పూర్వంనాటి రష్యా విశాల దృశ్యాన్ని, తనకు అందుబాటులో వున్న సినిమా కళా సాధనాలు తెలివిగా వుపయోగించుకొని ఆయన చిత్రించాడు."

"తల్లిప్రేమ" గురించి

"మార్క్‌డాన్‌స్కాయ్ లెనిన్ తల్లి గురించి తీసిన రెండో చిత్రం 'తల్లిప్రేమ' కూడ హృదయ స్పర్శిగానూ వుంది. ఎలెనా వసయేవా తల్లి పాత్రను చాలా ఉజ్జ్వలంగా నిరూపించింది. అది చూస్తే ఎంతో కఠిన హృదయులకు కూడా గోర్కీ మాట - "ప్రజలు వాళ్ళ తల్లుల పిలలే. ఎప్పుడూ తల్లి లేకుండ కవిలేదు వీరయోధుడూ లేడు" అన్నది జ్ఞాపకం వస్తుంది. ఆరోక అద్భుతమైన చిత్రం. అందులో చెప్పిన ప్రతి ఒక్కటీ గుర్తు పెట్టుకోతగి వుంది" - అని ఫిల్మ్ వత్రిక 'హాలీవుడ్ స్టూడియో డైజెస్ట్' వ్రాసింది. వెర్నెమ్ యుత్కేవిచ్ ఫిలిము 'పోలెండ్‌లో లెనిన్' యితర దేశాలలో ఎంతో మెప్పు పొందింది.

'సినిమా. 68' అనే ఫ్రెంచి వత్రిక ఇలా వ్రాసింది. 'లెనిన్ గురించిన ఫిలిములో ఆయన భావాల ప్రభావమూ ప్రపంచంలోని సినిమాలన్నిటా కనబడతుతున్నాయి.

సినిమా ప్రింటుల దొంగ రవాణాతో విదేశీ మారకం నష్టం

శ్రీ ఎ. ఎమ్. తారిఖ్ ప్రకటన

భారతీయ సినిమాను పశ్చిమాసియా ఆగ్నేయాసియా దేశాలకు దొంగతనంగా రవాణాచేయటంవలన దేశానికి కోట్లసంఖ్యలో విదేశీమారకం నష్టం వాటిల్లుతున్నదని భారతీయ చలనచిత్రాల ఎగుమతి కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ ఎ. ఎమ్. తారిఖ్ మద్రాసులో మాట్లాడుతూ చెప్పారు.

ఈ దొంగ రవాణాను నిలువరించడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్య తీసుకోవాలని ఆయన కోరాడు.

అరబ్, ఆఫ్రికా, ఆగ్నేయాసియా దేశాలలో పుంజే భారతీయ చిత్రాల గిరాకీని ఈ దొంగ రవాణాదారులు ఉపయోగించుకొంటున్నారని ఆయన చెప్పారు.

భారతీయ సినిమాల్లోని పాటలు, చిత్రాల దొంగ రవాణాదారులను ఆకర్షిస్తున్నాయని ఆయన అన్నారు.

చిన్న చేపుకాదులపై తీసుకెళ్ళే ఈ ఈ పాటలు.ఇతర దేశాలలో గ్రామఫోను రికార్డులపై ముద్రించి లాభకరంగా అమ్మకాలు సాగుతున్నాయని ఆయన చెప్పారు.

ఈ ఆక్రమ వ్యాపారాన్ని నిరోధించుటకు ప్రభుత్వం - విదేశాల్లోని రాయబార కార్యాలయాలు తీవ్రంగా పరిశ్రమించాలని ఆయన కోరాడు, వ్యాపార ఒప్పందాలలో దలన చిత్రాలఎగుమతిగురించిమాటా వుండాలన్నారు.

పెక్కు దేశాలలో కార్యాలయాలను ప్రారంభించుటకు భారత చలన చిత్రాల ఎగుమతి కార్పొరేషన్ ప్రతిపాదించిందని ఆయన చెప్పాడు. ప్రభుత్వం వారే ప్రతినిధులలో చలన చిత్ర రంగానికి చెందిన ప్రతినిధులుకూడా వుండాలని ఆయన సూచించాడు.

విజయా నాగిరెడ్డి మరొక హిందీ చిత్రం

తెలుగులో విజయవంతమైన 'పాపకోసం' చిత్రకథ ఆధారంగా హిందీలో విజయా నాగిరెడ్డి నిర్మించిన "నన్నా పరిష్టా" చిత్రం ఉత్తరాదిన విజయవంతంగా పోతూ వుంది.

ఇప్పుడు నాగిరెడ్డిగారు అలాంటి మరొక చిత్రాన్ని నిర్మించాలని ఎత్తకం చేశారు ఈ చిత్రకథ రొమాంటిక్ వాతావరణ ప్రధానపాత్ర పొందివుంటుంది.

కలర్‌లో నిర్మింపబోయే ఈ చిత్రంలో బలరాజ్‌సాహ్నీ, మహేష్‌కుమార్, మాస్టర్ సతల్, విజయరాయ్ ప్రధాన పాత్రలు వహిస్తారు. కల్యాణ్‌జీ-ఆనంద్‌జీ సంగీతం సమకూరుస్తారు. 'నన్నా పరిష్టా'కు దర్శకత్వం వహించిన తెలుగు దర్శకుడు శ్రీ టి. ప్రకాశరావే ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు.

ఐ. యస్. జోహార్ రెండవ పెండ్లి

నటుడు, నిర్మాత, దర్శకుడు భారతవలన చిత్ర నిర్మాతల సంఘ అధ్యక్షులు శ్రీ ఐ. యస్. జోహార్ ఢిల్లికి చెందిన 18 సంవత్సరాల వయస్సుగల ఒక యువతిని వివాహం చేసుకున్నాడు. ఆ అమ్మాయి పేరు మిన్నా సంధు. ఐ. యస్. జోహార్‌కు ఇది రెండవ పెండ్లి జోహార్ వయస్సు 31 సంవత్సరాలు

ప్రగతి పిక్చర్స్ సంస్థ తొలి షెడ్యూలు పూర్తి

ప్రగతి పిక్చర్స్ బేనర్ క్రింద సి. వి. ఆర్. ప్రసాద్ నిర్మిస్తున్న యింకా పేరు నిర్ణయించని చిత్రం రౌరి షెడ్యూలు పూర్తయింది. ఈ చిత్రం తొలి షెడ్యూలు మూడింగు హైద్రాబాదు సారధీ స్టుడియోస్‌లో జరిగింది.

ఈ చిత్రంలో విజయనిర్మల కృష్ణ, నాగభూషణం, రేలంగి, విజయలలిత నటిస్తున్నారు. ఈ చిత్రానికి పాణ్యం దర్శకుడు

చలం, శారదకు సన్మానం

రాజమండ్రిలో

దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంలో ఏర్పాటు చేయబడిన సాంస్కృతిక ఉత్సవాల సందర్భంలో, తెలుగు నటుడు చలం, తెలుగువారి అయినా ప్రసిద్ధ మళయాళ నటిగా పేరొందిన శారదకు సన్మానం చేయడం జరిగింది.

ఈ సందర్భంలో జరిగిన సభకు డాక్టర్ ఎ. వి. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

(శీ వ కాలం తరువాయి)

మర్యాదనుకుంటాను" ఎత్తిచిరించాడు.

"మాటలు నేర్చాడు కాని అలా చూడొద్దని చెప్పు...

"నువ్వే చెప్పు"

"నువ్వే చెప్పు..."

వీరి వాదం తారస్థాయిని అందుకుంది. ఇద్దరు ముష్టియుద్ధానికి దిగుతారేమోనన్నట్లు తలెత్తాయి.

"కాదు నువ్వే చెప్పు" బిగ్గరగా అరిచాడు ఎత్తుకుంటలు.

"ఉహూం : ముందు నువ్వే చెప్పు" అంటకంటే బిగ్గరగా అరచింది నంపెంగి.

వీరి హడావిడికి ఆప్రాంతం దద్దరిల్లింది. ఆశ్చర్యత్వంలోవున్న మనోహర్, శశి ఎలిక్కివడ్డారు. తామున్న పరిస్థితికి సిగ్గుపడిపోయారు.

బోటదోర్ దృశ్యాలతో దక్కగా చిత్రీకరించిన ఈ సన్నివేశం నంకీనీ ఫిలిమ్స్ "ఇంటర్ గంటలు" చిత్రంలోనిది. మనోహరంగా కొంతకాలం, శశిరేఖగా అపర, వైకుంఠంగా మోహనరావు సత్యం, నంపెంగిగా శ్యామల నటిస్తున్నారు.

ఈ చిత్రానికి దర్శకుడు శ్రీ కె. ఎస్. ఆర్. దాస్.

నూతన చిత్రాల పేర్లు రిజిష్టరు

దక్షిణభారత ఫిలింఛాంబర్‌లో సెప్టెంబరు మాసంలో క్రింది తెలుగుచిత్రాల పేర్లురిజిష్టరు చేయబడ్డాయి. భాస్కర్ పిక్చర్స్ వారి 'ఇంటిపోటు భీమన్న' దాదా పిక్చర్స్‌వారి 'బంగారు తల్లి' విజయరాజీ కంబైన్స్‌వారి "చిత్రపు పిచ్చోడు" పి.యస్.ఆర్. పిక్చర్స్‌వారి "లక్ష్మీ కటాక్షం", శ్రీ ప్రొడక్షన్స్ వారి "పెళ్ళి కూతురు" యస్. వి. ఆర్. ఫిలిమ్స్ "ఆర్ రాజా".

లక్ష్మీ కటాక్షం

పి యస్. ఆర్. పిక్చర్స్ వారి "లక్ష్మీ కటాక్షం" చిత్రంలో రామారావు, కె ఆర్. విజయ, ప్రభాకరరెడ్డి, కోటేశ్వరరావు, బాలకృష్ణ, హేమలత, తదితరులు నటిస్తున్నారు. వి. విశ్వనాథ్య దర్శకత్వం వహించే ఈ చిత్రానిని పింజల సుబ్బారావు నిర్మాత.

ఆంధ్రలో జయలక్ష్మి పిక్చర్స్ వారు విడుదల చేస్తారు.

బందిపోటు భీమన్న

భాస్కర్ పిక్చర్స్‌వారు నిర్మిస్తున్న బందిపోటు భీమన్న చిత్రంలో రంగాలావు కృష్ణ, విజయనిర్మల, అంజలీదేవి, చంద్రమోహన్, రాజబాబు, మీనాకుమారి తదితరులు నటిస్తున్నారు. దోనేపూడి బ్రహ్మయ్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎం. మల్లికార్జునరావు దర్శకుడు.

ఆంధ్రలో విజయపిక్చర్స్‌వారు వంపిణీదారులు.

"సిపాయి చిన్నయ్య" చిత్రంలో భారతి.

"బొమ్మలాట" చిత్రంలో మనోరమ, చో

చిత్రసీమలో తొలిపరిచయం :

ఆంధ్రలకావు వసంతోత్సవాలలో పాల్గొనేందుకు కళింగ మహారాజు తన కూతురు శశిరేఖతో ప్రయాణం చేస్తున్నాడు. మార్గమధ్యంలో బడదికచేర మజిలీ చేశారు. శశి ఆమె చెలికత్తె నంపెంగి అల్కిడికొరకు దగ్గరలోవున్న సెలయేటికి వచ్చారు. అందంగా స్నానమాచరిస్తున్న సమయంలో శశి అందాన్ని దోచుకొనేందుకు ఎవరో మాటుగా వ్యక్తి అమానుషంగా ఆమెపైకి మీదపడ్డాడు. నంపెంగినమోసుకొనిరాక ఎలుగెత్తి అరిచింది. ఆ క్రోధనే ప్రయాణం చేస్తున్న అంకపురి యువరాజు మనోహర్, అతని చెరిగాడు. వైకుంఠానికి విషయంచెప్పింది. మనోహర్ మెరుపులా ఆ మాటుగా వ్యక్తిపైకి దూకి చితకదాది పారద్రోలాడు. శశి కృతజ్ఞత తెలుపుకొనేందుకు వచ్చి నోటమాట రాక అగిపోయింది. మనోహర్ ఒకసారి ఆమె అందానికి స్తంభించి పోయాడు.

శశిని చూడగానే తను ఉహించుకొన్న ఉహా సుందరి లా తోచింది మనోహర్‌కు. శిల్పిమలిచిన వనితి బొమ్మలా, శశికి మాత్రం తను కలలుగన్న నవమన్మథుని మించు సొగసు లోపల సుందరమైన హృదయం దుల్లుమంది. అప్పటికే యిద్దరిలో ఎవరూ తన్మయత్వంనుంచి తేరుకొనలేదు. వారి పూలు వదాకాష్ఠ నందుకొంటున్నాయి.

ఈ దృశ్యాన్ని దూరాన్నుండి తిలకిస్తున్న నంపెంగి, వైకుంఠానికి తిక్కపుట్టుకొచ్చింది ఇద్దరూ హడావిడిగా అంగబలమేస్తూ వచ్చి నంపెంగి రాకుమార్తెకు, వైకుంఠం మనోహర్‌కు అడ్డుగా నిలిచారు.

"ఏమిటయ్యా మీ మిత్రుడు తినే నేట్లు అదూపు?" ముఖాన్ని కందగడ్డలా చేసి అంది నంపెంగి.

"అవు మా మిత్రుడు తినేనేట్లుమాస్తే మీ అమ్మాయి ఏకంగా మింగేసేట్లుమాస్తున్నదేగా అంతకంటేహడావిడిగాఅరిచాడు వైకుంఠం.

"నోర్మోయ్ అయినా పెళ్ళికాని అలా చూడ్డంమర్యాదకాదు".

ఓహో! పెళ్ళా

(మిగతా [illegible] అనుకూలంగా

కేంద్ర అవినీతి నిరోధకశాఖ వెంటనే విచారణ జరుపుతుందా?

ఏలూరు తాలూకా ఫారెస్టు బంజరు కుంభకోణంలో ప్రస్తుత రెవిన్యూమంత్రి శ్రీ తిమ్మారెడ్డి వాటా ఎంత?

లక్షలు వెచ్చించిన అటవీశాఖవారి 1200 ఎకరాల జీడి మామిడి తోట అదృశ్యం : దొంగపట్టాల సృష్టి ఎలా జరిగింది?

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

నిరుపయోగంగా పడివున్న అటవీ బంజర్లను దున్ని పంటలు పండించడానికి భూమి లేని వ్యవసాయ కార్మికులు, పేదలు పూనుకొంటూంటే ప్రభుత్వం వారిపై కేసులు పెట్టి జైళ్ళలో పెడుతూంది. కాని అవినీతిపరులు, లంచగొండులు, భూస్వాములు ఏకమై దొంగపట్టాలు సృష్టించి ఆ బంజరు భూములను కైంకర్యంచేస్తూంటే ఈప్రభుత్వం కిమ్మన్నా స్తిగా వూరుకోవడమే కాదు- ప్రభుత్వంలో బాధ్యత స్థానాల్లో ఉన్నవారు అందుకు మద్దతుయిస్తూ ఈ అక్రమ సంపాదనలో వాటాలు పంచుకొంటున్నారు.

పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరు తాలూకా బాపిరాజుగూడెం గ్రామానికి చెందిన 2,400 ఎకరాల ఫారెస్టు బంజరు భూమిలో నేడు 1,700 ఎకరాల వరకు దొంగపట్టాలు సృష్టించి కాజేయబడింది. అంతకుముందు ఈ బంజరు భూమిలో లక్షల వ్యయంతో ఫారెస్టుశాఖ వేసిన 1,200 ఎకరాల జీడిమామిడి తోట హతం చేయబడింది.

ఈ కుంభకోణంలో ప్రస్తుత రెవిన్యూమంత్రి శ్రీ తిమ్మారెడ్డి గారికి పాత్ర ఉందనీ ఈ అక్రమార్జనలో ఆయనకు వాటా ఉందనీ అందుచే ఈ కుంభకోణంపై కేంద్ర అవినీతి నిరోధక శాఖవారు గాని, శాసన సభ్యుల కమిటీగాని వెంటనే దర్యాప్తు జరపాలని ఏలూరు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి ఒక ప్రకటనలో కోరుతున్నారు.

ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

నార్త్ వల్లూరు ఎస్టేటు నుండి ఏలూరు తాలూకా బాపిరాజుగూడెం గ్రామాన్ని ఏలూరు వాస్తవ్యులైన శ్రీ బొడ్డు మల్లికార్జునరావు జమీందారు కొన్నాడు. యీ గ్రామం శ్రీ మల్లికార్జునరావు స్వాధీనమైన తరువాత యీ గ్రామానికి చెందిన ఫారెస్టుపిరియాలో రైతులూ కూలీలు అవసరమున్న అనవాయితీప్రకారం పశువులను మేపుకొనుట, పుల్లలు తెచ్చుకొనుట వగైరాలను శ్రీ మల్లికార్జునరావు నిషేధించారని రైతులు ఆయనపై 1934 లో దావా వేశారు.

ఈ దావాలో జమీందారు, రైతులతో రాజీపడి ఫారెస్టును అన్యాక్రాంతం చేయకుండా వుండడానికీ, రైతులు, కూలీలు పశువులను మేపుకొనుట, పుల్లలు తెచ్చుకొనుట వగైరా హక్కులకు అంగీకరించడం జరిగింది. అప్పటి నుండి రైతులు ఈ ఫారెస్టులో ఇతర గ్రామస్తుల వద్దనుండి పుల్లర వసూలు చేసి వచ్చిన సొమ్మును గ్రామ సాముదాయానికి వుపయోగించుకొంటూ వచ్చారు.

1948 లో ఎస్టేటు రద్దు చట్టాన్ని అమలుపరించి బాపిరాజుగూడెం ఫారెస్టు ఎ. 2400- లు. ప్రభుత్వ స్వాధీనం అయింది. అనాటి నుండి ఈ ఫారెస్టు రక్షణార్థం వాచర్లు, గార్డు వగైరాలు అటవీ శాఖవారిచే నియమింపబడి గ్రామములో కాపుర ముంటున్నారు.

అటవీ శాఖవారు 1953 లో లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి 1200 ఎకరాలలో జీడిమామిడి. తోట వేశారు. జీడిమామిడి ప్లాంటేషన్‌ను అనాడు అటవీశాఖామాత్యులుగాయున్న శ్రీ పి. తిమ్మారెడ్డి అటవీశాఖ చీఫ్ కన్సర్వేటర్ స్వయంగావచ్చి యీ ప్లాంటేషన్ సర్వరితాలు నివ్వగలదని సంతృప్తిని ప్రకటించారు.

జీడిమామిడి ప్లాంటేషన్ అభివృద్ధి చెందుతున్న దశలో కాళ్ళగోవరంలో కరణంగా పుండి గవర్నమెంటు సొమ్ము అపహరించి జైలుకు వెళ్ళిన శ్రీప్రసాదరావు ఆంధ్ర రాష్ట్రం ఆవతరణతో జైలు నుండి బయటికి రావటం జరిగింది.

దొంగ పట్టాల సృష్టి

ఆనాడు బాపిరాజుగూడెం కరణంగా తన మేనమామ, కొంతరావుపాలెం కరణంగా తన మిత్రుడు వీరిద్దరి యొక్క సహకారంతో బాపిరాజుగూడెం జీడిమామిడి ప్లాంటేషన్‌కు దొంగపట్టాలు సృష్టించుటకు శ్రీ ప్రసాదరావు మాంత్రికుడుగా తయారై జీడిమామిడి ప్లాంటేషన్‌ను హతమార్చుటం ప్రారంభించాడు.

డిస్మిస్ కరణం శ్రీప్రసాదరావు ఫారెస్టు డిపార్టుమెంటు వారిని సెటిల్‌మెంటు వారిని వలలో వేసుకొని మొట్టమొదట నూజివీడు తాలూకా యల్లాప్రగడ గ్రామస్తులైన రావూరి రామయ్య పేర దొంగపట్టా ఎ.30- లకు పుట్టించాడు. ఈ పట్టాలో పరిధిలోనిదిన మరికొంతమంది వ్యక్తులు ప్రసాదరావు సహకారంతో దొంగ పట్టాలు సంపాదించారు.

	ఎకరాలు
జమ్మంపెట్ట రత్నయ్య, బోగోలు, చింతపూడి తాలూకా	40
వలసపల్లి కోటగాడ్రి, గుళ్ళపూడి మాజేరీసు తాలూకా	175
మేకల రంగయ్య, ఏలూరు, ఏలూరు తాలూకా	175
మాడపాటి వెంకటస్వామినాయుడు, గుంతకల్లు, అనంతపురం	175
ఆలూరి వెంకాయమ్మ, గుండిమెళ, గుంటూరుజిల్లా	175
వేంపాటి రామయ్య, కైకలూరు, కృష్ణా	40
బొప్పన వెంకమ్మ, రామచంద్రపురం	175

ఈ వ్యవహారంలో సహకరించిన వారందరికి పట్టా పొందిన వ్యక్తులు నుండి కొంత భూమిని వ్రాయించి యిచ్చారని దీనికయ్యే ఖర్చులు పట్టా పొందిన వ్యక్తులు పెట్టుకున్నట్లు తెలుస్తూంది.

డి యస్.ఓ. ప్లాటు రెండవ ప్లాటు. కర్తృం ప్రసాదరావుగారి ప్లాటు ఏలూరు ఆర్. ఎమ్. వో. లక్ష్మణరావుగారి ప్లాటు అనే నామకరణంతో పిలువబడే భూములు యీ రకంగా సంపాదించినవేనని తెలుస్తూంది. జమీందారు పట్టా ఫారాలు సంపాదించి దానిపై జమీందారుగారి సంతకం సృష్టించి సెటిల్‌మెంటు పట్టా సంపాదించినట్లు తెలుస్తున్నది.

జీడిమామిడి తోట కూల్చివేయబడింది

ఈవిధంగా ధనపాపంగా 10 మంది వ్యక్తుల పేర సెటిల్‌మెంటు అధికారుల నుండి పట్టాలు విడుదల చేయబడ్డాయి అడవి అంతమైన య. 1200 ల లోని జీడిమామిడి చెట్లు కూల్చివేయబడ్డాయి. వ్యవసాయం ప్రారంభమైనది ఈనాడు అక్కడవున్న మొక్కలను పరిశీలించి నట్లయిన మొక్కకు 4 పస్తాలు కాయలు కాస్తున్నవని చెప్పుచున్నాడు. పట్టా పొందిన వ్యక్తులు తరిగి పెద్ద మొత్తాలకు అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు. ఈ భూములు సంపాదించిన వ్యక్తులు కొంతమంది వారి బంధువుల పేర్లతో వ్రాయించుకున్నారు.

మంత్రి తిమ్మారెడ్డి పాత్ర

పై స్థితిని చూస్తున్న బాపిరాజుగూడెం హరిజనులు వారి నివాసాలకు దగ్గరగా వున్న య. 100 ల ఫారెస్టు భూమిని ఆక్రమించుకొనగా వారిపై ఫారెస్టు డిపార్టుమెంటు వారు కేసులు పెట్టారు. 400/- లు జరిమానా విధించారు.

కృష్ణాజిల్లా విజయవాడ కాపురస్తులు వీరమాచనేని వెంకటేశ్వరరావు గారు బాపిరాజుగూడెం ఫారెస్టులో బోగస్ పట్టాదారువద్ద 60 ఎకరాలు రు. 20 వేలకు కొని ఎరికొంత ఫారెస్టు ఆక్రమించి 200 ఎకరాల ప్లాటుగా మార్చారు. మాడపాటి వెంకటస్వామి నాయుడుగారి బోగస్ పట్టా భూమికి తగులుకుపోయి యీ భూమిని కూడా వెంకటేశ్వరరావుగారు కొన్నారు. ఈ గ్రామంలో కొన్నవిగాని ఆక్రమించినవిగాని మామాడు య. 600 లు ప్లాటు చేసినట్లున్నూ ఖమ్మం ఫ్యాక్టరీ పెట్టినట్లున్నూ ఫ్యాక్టరీలోను వ్యవసాయములోను వస్తున్న రెవిన్యూ మంత్రిగారైన శ్రీ తిమ్మారెడ్డిగారికి వాటా వున్నట్లున్నూ తెలుస్తూంది.

పారిశ్రామిక కేంద్రంపేటతో కొండంరావు పాలెం రిజర్వుఫారెస్టు 500 ఎకరాలు పదిమంది వ్యక్తుల పేర్లతో శ్రీతిమ్మారెడ్డి సహకారంతో 99 సంవత్సరాల లీజుకు పొందుటకు చాలాభాగం కార్యక్రమంపూర్తిచేసినట్లుగాకూడా తెలుస్తూంది రాయన్నపాలెం, కొండంరావు పాలెం గ్రామస్తులు ఫారెస్టును ఆక్రమించడంగా వారిని ప్రవేశించవద్దని వారి గ్రామానికి పునితంగా 25 వేల రూపాయలు యిస్తామని ఈ పెద్దమనుషులు అశచూపించినట్లుగా చెప్పుకొంటున్నారు.

బాపిరాజుగూడెం ఫారెస్టులో జీడిమామిడి ప్లాంటేషన్‌లో సహా 1700 ఎకరాల భూస్వాముల ఆక్రమణలో కి పోయింది. ఇంకా ఏ 700 మాత్రమే యున్నది. స్థానికులైన వీరవాడు సాగు బడికై యీ భూమిని ఆక్రమించడంగా ఫారెస్టుశాఖ వారు భూస్వాముల వత్తిడి వల్ల ఈ వీరవారిని ఆక్రమించనంద అవు చేస్తున్నారు. యీ కాస్త భూమిని కూడా కాజేయటకు దొంగపట్టాల కార్యక్రమం చురుగ్గా జరుగుచున్నదని తెలుస్తూ వుంది.

పై విషయాలను వివరిస్తూ 1968 లో బాపిరాజుగూడెం గ్రామస్తులు అనాటికి రెవిన్యూమంత్రి గారైన శ్రీ వి. వి. రాజగార్కి మెమోరాండం సమర్పించారు. ప్రస్తుత రెవిన్యూ మంత్రి శ్రీతిమ్మారెడ్డిగారిని వీరమాదనేని వెంకటేశ్వరావుగారు బాపిరాజుగూడెం అహ్వానించిన సందర్భంలో యువజనకాంగ్రెసువారు పారెస్టు అన్యాక్రాంతమును అవుచేసి వీరంకు పట్టాలివ్వవలసినదిగా మెమోరాండం సమర్పించటం జరిగింది. రెవిన్యూశాఖ్ధ మంత్రులైన శ్రీ బి. జె. నాయుడుగార్కి కూడా మెమోరాండం యివ్వటం జరిగింది.

1961 అక్టోబరులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారికి - బాపిరాజుగూడెం పారెస్టు పై యివ్వబడిన దొంగ పట్టాలను "స్టే" చేస్తూ సెటిల్‌మెంటు ఆఫీసరువద్ద గవర్నమెంటు తరపున జిల్లా కలెక్టరుచే రివిజన్ పిటిషన్ దాఖలు చేయించవలసినదిగా కోరుతూ బాపిరాజుగూడెం గ్రామస్తులు పిటిషన్ వంపుకున్నారు. గాని యింతవరకు ప్రభుత్వం కదిలి ఎట్టిచర్య తీసుకోనలేదు.

డిస్మిస్ కరణం ప్రసాదరావు మినిగిన పారెస్టును కూడా కాజేయవలెనని, తన అక్రమాలను బైటపడకుండా కాపాడుకొనవలెనే తలంపుతో స్థానిక వీరవరు అటవిలో ప్రవేశించకుండా బెదిరించుతూ కొంతమందిపై నక్సలైట్లు అని టెలిగ్రామ్‌లు యిస్తున్నారు. కొంతమంది వ్యక్తులకు పారెస్టు భూమిని తన కార్య పేరుతో రిజిష్టరు చేయించి యిస్తున్నారు.

తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి ప్రకటన

ఇందుపై ఏలూరు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పులవర్తి విజయపారది ఒక ప్రకటన చేస్తూ, ప్రభుత్వం వెంటనే తోక్యం కలుగజేసుకొని యింతవరకూ యిచ్చిన పట్టాలను రద్దు చేసి యీక్రింది విషయాలను కేంద్ర అవినీతి నిరోధకశాఖ ద్వారాగాని లేక శాసన సభ్యుల కమిటీ ద్వారాగాని దర్యాప్తు జరిపించాలని కోరారు. శ్రీ పారిది ప్రభుత్వాన్ని ఈ విధంగా ప్రశ్నలను అడుగుతున్నారు.

1. ప్రభుత్వానికి య 2400 లు ఫారెస్టు భూమి స్వాధీనం కాబడిన తరువాత సెటిల్‌మెంటు పట్టాలు ఎలా యివ్వటం జరిగింది?

2. ప్రభుత్వ ఫారెస్టుగా నమోదు కాబడి, అటవీశాఖవారి కాపుదలలో వుండి, అటవీశాఖవారిచే లక్షలు రూపాయలు ఖర్చు పెట్టబడి య. 1200 లలో జీడిమామిడి ప్లాంటేషన్ వేయబడిన భూమికి సెటిల్‌మెంటు పట్టాలు ఇస్తుంటే వారు జీడిమామిడి చెట్లు నరికి వేస్తుంటే ఫారెస్టువారు ఏం చేస్తున్నారు?

3. ఫారెస్టుభూమి ప్రభుత్వ స్వాధీనం కాకముందు, సెటిల్‌మెంటువారి దర్యాప్తులో యుండగా జమీందారీ పట్టాలున్నవారు సెటిల్‌మెంటువారి ఎదుట ఎందుకు రాజీలు చేయలేదు?

4. శ్రీ బొడ్డు మల్లికార్జునరావు జమీందారుగార్కి రైతులకు జరిగిన దావాలో రాజీకి వ్యతిరేకంగా ఫారెస్టుకు పట్టాలు ఎలా పుట్టినవి?

5. రైతులకు పట్టాలున్న భూమిలో అటవీ శాఖవారు లక్షలరూపాయలు ఖర్చు పెట్టి జీడిమామిడి ప్లాంటేషన్ ఎందుకు వేశారు?

6. డిస్మిస్డ్ కర్తృంగారు ఏ హక్కుగలిగి తన దార్యద్వారా ఫారెస్టు భూములను కొంతమంది వ్యక్తులకు రిజిష్టరు చేయించమన్నారు?

పై విషయాలను దర్యాప్తు జరిపి దొంగ పట్టాలను రద్దుచేసి, స్థానికులైన వీరవారికి పట్టాలిస్తూ సక్రమ జంజరు సంపదకాన్ని అమలు జరుపవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

కొండంరావుపాలెం రిజర్వు ఫారెస్టు య. 500లు భూమిని పారిశ్రామిక కేంద్రం పేరుతో భూస్వాములకు కట్టబెట్టకుండా స్థానికులైన వీరవారికి పట్టా లివ్వవలసినదిగా కోరుతున్నాను. ప్రజాస్వామ్యవాదులంతా పై అక్రమాలను అపుచేయటకు గాను ప్రభుత్వంపై వత్తిడి తేవలసినదిగా కోరుచున్నాను.

జౌళి కార్మికుల సమ్మెకు దారితీసిన పరిస్థితులు

హైదరాబాదు అక్టోబరు [illegible]

ఆంధ్రప్రదేశ్‌లోని 32 జౌళిమిల్లులలో పనిచేసే సుమారు 20 వేలమంది కార్మికులు జౌళి కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ సంఘం విజ్ఞప్తి మేరకు అక్టోబరు 27 వ తేదీన నిర్వహించిన సమ్మె జరుపుతారు.

ఎ. పి. టి యు సి; ఐ. యన్. టి యు సి; హెచ్ ఎం. ఎస్. లకు చెందిన జౌళికార్మిక సంఘాలు యీ ఐక్య కార్యాచరణ సంఘంలో భాగస్వాములు.

జౌళి పరిశ్రమ ద్వితీయ వేతనసంఘ సిఫారసులు దృష్ట్యా, జౌళికార్మికులలో దేశవ్యాపితంగా సందడి ఏర్పడింది యజమానులకు అమ్ముడుపోయే వేతన స్తంభనను ఏమాత్రం లేదిపోవు జౌళి వేతన సంఘ సిఫారసులవల్ల సర్వులూ కోసం వ్యక్తం చేశారు. ఎందుచేత నంటే వారి సిఫార్సులవల్ల ప్రధాన జౌళి కేంద్రాలలోని కార్మికులకు ఒక్క పైసాకూడా హెచ్చింపలేదు. కనుక కుత్యం నెలకు రు. 140/-లకు తక్కువ వుండేకేంద్రాలలో బహుసంవత్సరాల కాలంలో సమానపాయిదాలలో రు. 15./రు హెచ్చింప వలసిందిగా నామమాత్రమైన హెచ్చింపును సిఫార్సు చేసింది.

జౌళి పరిశ్రమలో ఆంధ్రప్రదేశ్‌లో వేతన స్థాయి చాలా తక్కువగా వుంది. అదే సమయంలో బొంబాయి, అహమ్మదాబాద

సోషలిజం సాధనలో కార్మికవర్గం పాత్ర

బొంబాయి విమానాశ్రయంలో ప్రధాని ప్రసంగం

బొంబాయి, అక్టోబర్ 25

సోషలిజం ఉత్పత్తి సాధనకు అన్ని రంగాలలోను ఉత్పత్తిని పెంచాలని, పొదుపు పనిచేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు.

విమానాశ్రయం ఎదుట వారికి కార్మికుల సభలో ప్రసంగిస్తూ ఆమె విధంగా అన్నారు. బొంబాయిలో వర్క్‌షాపు వద్దకు ఆమె నేటి ఉదయం యిక్కడ వచ్చారు.

వివిధవర్గాలమధ్య వ్యత్యాసాన్ని తగ్గించడానికి తీసుకునే చర్యలో బ్యాంకుల జాతీయకరణ మొదటి చర్య మాత్రమేనని ప్రధాని అన్నారు.

ఆర్థిక సాధనమార్గం కష్టతరమైనదనీ, దీర్ఘకాలికమైనదనీ, లక్ష్యసాధనకు ఎక్కువ ఉత్పాదక శక్తి ద్వారా కార్మికవర్గ సహాయాన్ని, తోడ్పాటును ఆహ్వానిస్తున్నాం. కార్మికులతోపాటు సక్రమమైన హేతావరణాన్ని సృష్టించడం యజమానుల బాధ్యత అని ఆమె చెప్పారు.

సోషలిస్ట్ లక్ష్యసాధనకు ఒక్కొక్క అడుగువేస్తే పురోగమించారని. బ్యాంకుల జాతీయకరణ విజయవంతం కాదని కొందరు భావిస్తుంటే, అదేమీ ఒక్కసారే జరిగిపోదని కొట్టిపారేస్తున్నారు. ప్రజలసహకారంతో సోషలిజాన్ని సాధించగలమనే విశ్వాసం తనకు వున్నదని తెలిపారు.

కొందరు వ్యక్తులు ప్రగతి పథానికి అడ్డుగస్తున్నారు. దేశం సోషలిజంవైపు పురోగమిస్తున్నది. ఈ క్రమంలో ఎవరి పతనాన్ని తాను వాంఛించడం లేదు. నవ భారత దేశం రూపొందుతున్నదనీ, దీనిలో కార్మికులు పెద్ద పాత్ర నిర్వహించవలసి ఉన్నదని ప్రధాని ఉద్బోధించారు.

సోషలిజం వైపుగా సాగుతున్న పురోగతికి మతోన్మాదం, ప్రాంతీయ దురభిమానం, ఆటంకాలను సృష్టిస్తున్నాయి ప్రభుత్వం నిర్మించడానికి ప్రయత్నిస్తున్న ప్రాథమిక ఆర్థిక సమస్యలనుంచి జనుల దృష్టిని మతోన్మాదం, ప్రాంతీయ దురభిమానం మళ్ళిస్తున్నాయి. ఇలాంటి శక్తులకు చోటివ్వరాదని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కార్మికుల సమస్యలు తరువాత శ్రీయుతులు ప్రభాకర్ మంత్రి, మనోహర్ జోషీ స్వాగతం చెప్పారు.

ప్రధానికి ఘన స్వాగతం

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేటి ఉదయం యిక్కడకు ప్రత్యేక విమానంలో వచ్చారు. కాంతాక్రజ్ విమానాశ్రయంలో మహారాష్ట్ర గవర్నర్ తెలియజేసింది. అయితే మార్చిన్నట్లు లేని ప్రభుత్వంలో తాము చేరబోతున్నామని ఆర్. యస్.పి. మాజీ మంత్రి శ్రీ దివాకరన్ చెప్పారు.

తరువాత బొంబాయి రావడం యిదే ప్రథమం.

'రాష్ట్రపతిపాలనను నివారించే సమస్యపై నేనేమీ చెప్పలేను'

శ్రీ సంబూర్ణానంద్ ప్రకటన

తిరువనంతపురం, అక్టోబర్ 25

ముఖ్యమంత్రిగా తన రాజీనామా సమర్పించి కేరళలో రాష్ట్రపతి పాలనను నివారించే విషయంలో తన పార్టీ వైఖరిని గురించి తాను చెప్పలేనని, ప్రస్తుతం పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశ మౌతున్నదని శ్రీ సంబూర్ణానంద్ నేడిక్కడ విమానాశ్రయంలో విలేకరులతో అన్నారు.

కేంద్ర కార్యవర్గ సమావేశానికి హాజరు కావడానికి ఆయన కలకత్తా వెళుతున్నారు.

నవంబరు రెండవ వారంలో మాత్రమే బహుశా తానిక్కడకు తిరిగి రావచ్చునని కూడా తెలిపారు.

తాము అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించలేదు గనుక శ్రీ సంబూర్ణానంద్ రాజీనామా చేయాల్సిన అవసరంలేదని తమ పార్టీ భావిస్తున్నదని కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ యం. యన్. గోవిందన్ నాయర్ చేసిన ప్రకటనను శ్రీ సంబూర్ణానంద్ దృష్టికి తీసుకరగా 'తప్పనిసరిగా తిరిగి ఉరితీయాల్సిన అవసరంలేదు' అని అంటూ మంగళవారం శాసనసభలో శ్రీ టి. వి. థామస్ ప్రకటనను శ్రీ సంబూర్ణానంద్ ఎత్తిచూపారు.

శ్రీ కుమారన్ ఢిల్లీ పయనం

కేరళ పరిణామాలపై, ప్రత్యామ్నాయ మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసే విషయమై కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకత్వంతో సంప్రదింపులు జరపడానికి రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యస్. కుమారన్ అదివారమునాడు నెటిదయం ఢిల్లీ వెళ్ళారు.

ఆర్. యస్. పి. వైఖరి

తిరువనంతపురం, అక్టోబర్ 25

రాష్ట్ర సంక్షోభన భాగస్వామ్య పార్టీలు ఏర్పాటుచేసే యే ప్రభుత్వాన్నయినా తాము బలపరుస్తామని ఆర్. యస్. పి. రాష్ట్ర గవర్నర్ కు తెలియజేసింది. అయితే మార్చిన్నట్లు లేని ప్రభుత్వంలో తాము చేరబోమని ఆర్.యస్.పి. మాజీ మంత్రి శ్రీ దివాకరన్ చెప్పారు.

ఢిల్లీలో పురాతన కట్టడాలకు ప్రమాదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 25

ఢిల్లీ నగరంలోని పురాతన స్తూపాలు, వాటి పరిసరాలకు పెద్ద ప్రమాదం ఏర్పడే పరిస్థితులు పెరుగుతున్నాయని ప్రసంద ప్రఖ్యాత పురావస్తు శాస్త్రవేత్త సర్ మోర్టిమోర్ వీలర్ నేడిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

1944-48 కాలంలో భారతదేశంలో పురావస్తు శాస్త్ర సర్వే డైరెక్టర్ జనరల్‌గా ఆయన పనిచేశారు.

ఈ ప్రమాదాన్ని నివారించలేని పక్షంలో విలువ కట్టలేని ఈ కళాఖండాలు కోల్పోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

ప్రసంద నాగరిక దేశాలలో ఒక దైన భారతదేశం పండితులు, కవులు కళాకారులపట్ల ఆదరాభిమానాన్ని చూపిస్తుందని చెప్పారు.

సర్ మోర్టిమోర్ ఒక మహాసంపాదకుడిగానున్నారు. ఈ బృందంలో 22 మంది ప్రొఫెసర్లు, పురావస్తు శాస్త్రవేత్తలు, కళాకారులు పనిచేస్తున్నారు.

దేశంలోని యితర ప్రాంతాలను దర్శించేటప్పుడు యింకా ఎక్కువ మంది శాస్త్రవేత్తలతో ఆయన పర్యటన జరుపుతారు.

ప్రస్తుత పర్యటనా బృందంలో ప్రఖ్యాత నవలా కారుడు అంతోనీ పావెల్ ఉన్నారు.

భారత పాక్ దేశాలమధ్య రాజకీయాభిప్రాయ భేదాలున్నా సాంస్కృతిక రంగంలో పరస్పరహితంగా సహకరించుకోవాలని ఆయన తెలిపారు.

రాష్ట్ర సలహాసంఘంచే 478 ఉద్యోగుల కేసుల పరిశీలన

హైద్రాబాద్, అక్టోబర్ 25

రాష్ట్ర సలహా సంఘం అక్టోబరు 13 నుండి 17 వరకు 478 విజ్ఞాపనలను పరిశీలించింది. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు చెందిన నాన్‌గజిటెడ్ అధికారులు ఈ విజ్ఞాపనలను రాష్ట్ర సలహాసంఘానికి నివేదించారు.

1969 ఏప్రిల్ నుండి ఈ సంఘం ఆరు సార్లు సమావేశమై మొత్తం 2,600 విజ్ఞాపనలో 2,475 విజ్ఞాపనలను పరిశీలించింది.

మిగతా విజ్ఞాపనలను పరిశీలించే నిమిత్తం ఈ కమిటీ నవంబరు 26 నుండి 29 వరకు సమావేశమౌతుంది.

పశ్చిమ జర్మనీ కరెన్సీ 'మార్క్' విలువ హెచ్చింపు

— పశ్చిమ యూరప్ దేశాల హర్షం

బాన్, అక్టోబర్ 25

పశ్చిమ జర్మనీ ప్రభుత్వం నిన్న తన కరెన్సీ (మార్కు) విలువను హెచ్చించింది. దీనితో మార్కు విలువ 9.29 శాతం పెరుగుతుంది. గత సంవత్సరంగా అంతర్జాతీయంగా ఉన్న ద్రవ్య సంబంధమైన అస్థిరత తొలగిపోయింది.

ఛాన్సలర్ విల్లీ బ్రాంట్ నూతన ప్రభుత్వం తీసుకొన్న ప్రధాన నిర్ణయమిది. ఇప్పుడు 3.66 మార్కులు ఒక అమెరికా డాలరుకు సమానం. ఇంతకు క్రితం డాలరుకు 4 మార్కులు సమానం.

ఈ హెచ్చింపు నిర్ణయం అర్థరాత్రి నుండి అమలులోకి వస్తుందని ఆర్థిక మంత్రి కార్ల్ షిల్లర్ నిన్న యిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

తమ నిర్ణయం ప్రసంద ద్రవ్య వ్యవస్థను పటిష్ఠపరుస్తుందనీ, అంతర్జాతీయ లావాదేవీలను మెరుగు పరచడానికి దోహదకారి కాగలదని ఆయన చెప్పారు.

ఆర్థిక సుస్థిరతను పునరుద్ధరించడానికి పత్యేక చర్యలు తీసుకుంటామని సోషల్ డెమొక్రాట్స్, ఫ్రీడెమొక్రాట్స్ నూతన ప్రభుత్వం వాగ్దానం చేసింది.

సుస్థిరతను సాధించడానికి కొన్ని త్యాగాలు అవసరమన్న విషయాన్ని షిల్లర్ పునరుద్ఘాటించారు.

సుస్థిరత దిశలో అటువంటి ముఖ్యమైన చర్య అర్థసంవత్సరం ఆరంభంగా తీసుకుంటున్నప్పుడు ఇది ప్రత్యేకించి అవసరమౌతుందన్నారు.

ఛాన్సిలర్ ప్రభుత్వంలో షిల్లర్ ఆర్థిక మంత్రిగా వుండగా మార్కు విలువ హెచ్చించాలని సలహాలు చెప్పారు. అయితే క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీ అధినాయకుడు ఆ మంత్రివర్గం ఆయన అభిప్రాయాన్ని నిరాకరించింది.

అంతర్జాతీయ ద్రవ్య నిధి ఆధ్వర్యంగా మార్కు విలువ హెచ్చింపు 9.2896 శాతమని, అదే దీనియందు 8.5 శాతమని ఆయన చెప్పారు. అయితే రెండింటి విలువా ఒకటే.

అంతర్జాతీయ ద్రవ్య సంస్థ ఆమోదం

పశ్చిమ జర్మన్ ప్రభుత్వం మార్కు విలువను హెచ్చించడాన్ని తాము అంగీకరిస్తున్నట్టు అంతర్జాతీయ ద్రవ్య సంస్థ నిన్న ప్రకటించింది.

అమెరికా హర్షం

మార్కు విలువ హెచ్చింపును అమెరికా ఆర్థికశాఖ హర్షించింది. అంతర్జాతీయ

మిగతా 2 వ పేజీలో

ఉద్యోగుల ప్రమోషన్‌పై వార్తల ఖండన

హోంమంత్రిత్వశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 25

లోయర్ డివిజన్ క్లర్కులను డిపార్ట్‌మెంటల్ కాంపిటేటివ్ పరీక్షలు లేకుండా అప్పర్ డివిజన్ గ్రేడుకు ప్రమోట్ చేయాలని ఉద్యోగుల సంఘాలు చేసిన సిఫారసులను కేంద్ర హోం మంత్రిత్వశాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. సి. శుక్లా ఆమోదించారనే వార్తను హోం మంత్రిత్వశాఖ నేడు తోసిపుచ్చింది.

డిసెంబర్ 10 వ తేదీన జరగవలసివున్న పరీక్షలు యథాప్రకారం జరుగుతాయని నేడు విడుదల చేసిన అధికార ప్రకటనలో తెలియచేశారు. కేంద్ర సచివాలయ క్లరికల్ సర్వీస్ నిబంధన ప్రకారం అప్పర్ డివిజన్ క్లర్కు పోస్టులలో 50 శాతాన్ని కాంపిటేటివ్ పరీక్షల ద్వారా పూర్తి చేస్తారు. మిగిలిన 50 శాతాన్ని సీనియారిటి ప్రాతిపదికపై పూర్తి చేస్తారని అధికార ప్రకటనలో వివరించారు.

ఆందోళన విరమిస్తేనే నూనెశుద్ధి కర్మాగారం నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 24

ప్రస్తుతం అస్సాంలో జరుగుతున్న ఆందోళనను విరమిస్తేనే రెండవ నూనెశుద్ధి కర్మాగారం ఏర్పాటుపై ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటిస్తుందని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అస్సాం నుంచి వచ్చిన మహిళా ప్రతినిధి వర్గానికి తెలియచేశారు.

ప్రభుత్వం నిర్ణయం తీసుకునేందుకు వీలుగా శాంతియుత వాతావరణం ఏర్పాటు చేసేందుకు కృషి చేయవలసిందిగా ప్రధాన మంత్రి ప్రతినిధి వర్గాన్ని కోరారు. ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదికను పరిశీలించి అస్సాం ప్రజలకు ప్రయోజనకరమైన నిర్ణయాన్ని చేస్తుందని శ్రీమతి గాంధీ హామీనిచ్చారు.

రిక్విజిషన్‌పై సంతకాలు

(1వ పేజీ తరువాయి)

పి. పి. సభ్యులలో 75 మంది రిక్విజిషన్‌పై సంతకాలు చేయగలరని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడిక్కడ చెప్పారు.

యు. పి.లోమూడులోపాలపాటు వర్తించి తమ అసంతృప్తులను కడుపులోనే దాచివేసే ముందు వక్తలు వారితో మాట్లాడారు.

మైసూర్

మైసూర్‌లోని 34 మంది ఎ. ఐ. సి. సి సభ్యులలో 15 మంది సంతకాలు చేసినట్లు తెలుస్తున్నది.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రధాని పక్షంలో చేరిక

రాష్ట్రపతి ఎన్నికల్లో సిండికేట్‌తో కలిసి పనిచేసిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ శ్యామ్‌చరణ్‌శుక్లా యిప్పుడు ప్రధాని పక్షంలోకి మారవలిసినట్లు తెలుస్తోంది.

మధ్యప్రదేశ్‌లో అత్యధిక కాంగ్రెసు వాదులు ఏకాభిప్రాయం విషయంలో ప్రధాని పక్షాన వున్నారని శ్రీ శుక్లా చెప్పారు.

రిక్విజిషన్ నోటీస్ మీద తాను సంతకం చేసినదీ లేనిదీ తెలుపటానికి ఆయన నిరాకరించుతూ ఎ. ఐ. సి. సి. పార్టీ జరగాలని కోరటం ఏదో ఒక వ్యక్తికి వ్యతిరేకంగా పనిచేయటంగా భావించటం తగదనన్నారు.

ఇప్పటికే నూతన అధ్యక్షుని ఎన్నిక ఆలస్యం అయినందున ఈ చర్య అవసరం అయిందని అన్నారు.

లావోస్ ప్రధాని పౌవన్నా ఫౌమా ఆగమనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 25

లావోస్ ప్రధాని పౌవన్నా ఫౌమా తమ రెండు రోజుల పర్యటన నందర్భంగా నేడు పారిస్‌నుండి ఇక్కడకు వచ్చారు.

విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ దినేష్ సింగ్ విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం పలికారు.

ఆయన ప్రధాని ఇందిరాగాంధితో, రాష్ట్రపతి వి. వి. గిరితో సంభాషణలు జరుపుతారు.

ఆయన విమానాశ్రయంలో మాట్లాడుతూ పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళన కరంగా వుందని, తాను ఇక్కడ జరిపే సంభాషణలు ఫలితాలు ఇవ్వగలవని ఆశిస్తున్నానని అన్నారు.

టోక్యో, వాషింగ్టన్, లండన్, పారిస్‌లో తాను జరిపిన చర్చలు లావోస్‌లో శాంతి స్థాపనకు ఉపకరించగలవని తాను భావిస్తున్నానన్నారు.

రత్నగిరిపై విశ్వశాంతిస్తూపం

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిచే ఆవిష్కరణ

రాజగిరి, (బీహార్) అక్టోబర్ 25

హింసా, కలిలో సతమతమైన నేటి మానవ పరిస్థితులలో బుద్ధభగవానుని శాంతి, కారుణ్యతా బోధనలను ప్రజలు జీర్ణించుకోవడం ఎంతైనా అవసరమని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడిక్కడ ఉద్ఘాటించారు.

రాజగిరి పట్టణంలోని 11 వందల అడుగుల ఎత్తుగల రత్నగిరి కొండ శిఖరంమీద 150 అడుగుల ఎత్తుగల "విశ్వశాంతి" స్తూపాన్ని ఆవిష్కరిస్తూ శ్రీ గిరి పైవిధంగా ప్రసంగించారు.

గిద్ధ్రకూటానికి ఎదురుగా ఈ స్తూపాన్ని జపాన్ బౌద్ధసంఘం సహకారంతో భారత పురాతత్వశాస్త్రజ్ఞులు నిర్మించారు.

శ్రీ గిరి ప్రత్యేక హెలికాప్టర్లో ఈకొండపై దిగారు. గాంధీ శతజయంతి సంవత్సరంలో అటుంచాలను విశ్వశాంతికి సంబంధించిన జపాన్ సహకారంతో ఈ స్తూపాన్ని నిర్మించటం హర్షణీయమని అన్నారు.

"విశ్వశాంతి స్తూపాన్ని సందర్శించేందుకు వెళ్ళే వారి సౌకర్యార్థం విద్యుత్ శక్తి సహాయంతో నడిచే రోప్‌వేను నిర్మించారు. రోప్‌వే కు 120 కుర్చీలను అమర్చారు. దీని కవసరమగు విడిపరికరాలను భారత, జపాన్ సర్వోదయ మిత్ర సంఘం బహుమతిగా ఇచ్చింది. రోప్‌వే నిర్మాణానికి బీహార్ రాష్ట్ర ప్రభుత్వం రు. 18 లక్షలను వ్యయం చేసింది.

బంజరు సత్యాగ్రహం

1 వ పేజీ తరువాయి

ముంది శ్రీంతో పాటు 700 మంది సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

ధుపండీపద్ద దాదాపు 600 మంది ప్రజలు అక్కడ వంటపనుంటు, పోలీసు క్యాంపులకు కొద్దిదూరంలోవుంటున్నారు. ప్రజలనుద్దేశించి రాష్ట్రకమ్యూనిస్టుపార్టీ నాయకులు డాక్టర్ రాజ బహదూర్‌గౌడ్ ప్రసంగిస్తూ దేశానికి అడవులు అవసరమని ప్రభుత్వం ఉద్బోధించవలసిన పనిలేదని అన్నారు. పారిశ్రమలు సరిగా లేక పోవటం వ్యవసాయాన్ని ప్రారంభించేందుకు కమ్యూనిస్టుపార్టీ మరొక ఆందోళన ప్రారంభిస్తుందని ఆయన ప్రకటించాడు.

సత్యాగ్రహం బోధ్ తాలూకాలోనే 7 కేంద్రాలకు వ్యాపించింది. ప్రతిరోజు రెండు వేలమంది ఈ సత్యాగ్రహంలో పాల్గొంటున్నారు. సత్యాగ్రహాలు జరుగుతున్న నారాయణపూర్, బోతరం, కాంత, దముకు, దూద్‌గండి, అబిలపురం, విజయ్‌పూర్ మొదలైన ప్రదేశాలలో ఇప్పటికే 1 నుండి 7 వేల వరకు వున్నారని అంతకాదు యజమానులు తెలిపారు.

వరంగల్ జిల్లాలో బంజరు సాగుదార్ల సత్యాగ్రహం

అక్టోబర్ 27 నుండి

వరంగల్, అక్టోబర్ 25

వరంగల్ జిల్లా కలెక్టర్, తహశీల్దార్ కార్యాలయంముందు ఈ నెల 27 వ తేదీ నుండి బంజరు సాగుదార్లు దీనారావారిగా సత్యాగ్రహం జరుపుతారు.

బంజరు సాగుదార్లకు పట్టాలివ్వాలని, అమ్మిరకాల బంజర్లను, పాత్రేట్టు భూములను పేదలకు కేటాయించాలని కోరుతూ ఈ సత్యాగ్రహం జరుగుతుంది.

వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అక్టోబర్ 27 నుండి 31 వ తేదీ వరకు సత్యాగ్రహం జరుగుతుంది. 27 వ తేదీ సత్యాగ్రహం చేసే దీనారికి శ్రీ మహబూబ్, శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి. 28 వ తేదీ దీనారికి శ్రీ కె. రాజమల్లు, శ్రీ చెరుకు విశ్వనాథం, శ్రీ గుగిల్లపైలి 29 వ తేదీ దీనారికి శ్రీ మందా నారాయణ, శ్రీ కె నరసయ్య, శ్రీ వి. కొమెలు, 30వ తేదీ దీనారికి బెలి నరసింహారెడ్డి, శ్రీ దోసారి, 31 వ తేదీ దీనారికి శ్రీ ధర్మసాగరంలు నాయకత్వం వహిస్తారు.

ములుగు తాలూకా తాహసిల్దార్ కార్యాలయం ముందు 29 నుండి 31 వ తేదీవరకు సత్యాగ్రహం జరుగుతుంది. 29 వ తేదీ దీనారికి శ్రీ సోమవుల్లయ్య 30 వ తేదీదీనారికి శ్రీ నరేష్ అనంతయ్య, 31 వ తేదీ దీనారికి బిత్తమయ్యలు నాయకత్వం వహిస్తారు. మహబూబాబాద్ తహశీల్ కార్యాలయం ముందు 27 నుండి 31 వరకు సత్యాగ్రహం జరుగుతుంది. 27 వ తేదీ దీనారికి కాసన సమ్మయ్య శ్రీతీగల సత్యనారాయణ నాయకత్వం వహిస్తారు. 28 వ తేదీనుండి జరిగే సత్యాగ్రహ దీనారికు శ్రీయం. వెంకటమల్లు, శ్రీ తిప్పర్తి లక్ష్యయ్య, శ్రీ వాసిరెడ్డి కృష్ణారెడ్డి, పి. మల్లారెడ్డి, పిరం పోచయ్యలు నాయకత్వం వహిస్తారు

ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధి సాంప్రదాయక కాసుల!

10 వ రాఫిల్ 5 లక్షల రూపాయలను
356 బహుమతులుగా సమర్పిస్తోంది.

మీ రూపాయి ఒక సత్కార్యానికి వెచ్చించబడనివ్వండి. మీకు ఆ రూపాయి అదృష్టాన్ని కూడా తెచ్చిపెట్టవచ్చు.

రూ 5 లక్షలు గెలవండి

టిక్కెట్టు ఖరీదు రూపాయి మాత్రమే

ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధి

బహుమతుల జాబితా

1	ప్రథమ	బహుమతి	ఒక్కొక్కటి	రూ.	2 లక్షలు	...	రూ. 2,00,000-00
2	రెండవ	బహుమతులు	ఒక్కొక్కటి	రూ.	40,000-00	...	రూ. 80,000-00
3	మూడవ	బహుమతులు	ఒక్కొక్కటి	రూ.	20,000-00	...	రూ. 60,000-00
10	నాలుగవ	బహుమతులు	ఒక్కొక్కటి	రూ.	5,000-00	...	రూ. 50,000-00
40	అయిదవ	బహుమతులు	ఒక్కొక్కటి	రూ.	1,000-00	...	రూ. 40,000-00
100	ఆరవ	బహుమతులు	ఒక్కొక్కటి	రూ.	500-00	..	రూ. 50,000-00
200	ఏడవ	బహుమతులు	ఒక్కొక్కటి	రూ.	100-00	..	రూ. 20,000-00
356	మొత్తం బహుమతులు						రూ. 5,00,000-00

డ్రా తేది 31-12-69

ఎక్కువ టిక్కెట్లు అమ్మిన అమ్మకందార్లకు బహుమతులు

ప్రథమ బహుమతి రు 2,500-00 — ద్వితీయ బహుమతి రు. 1,500-00 — మూడవ బహుమతి రు. 1,000-00

టిక్కెట్లు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లా కలెక్టరు కార్యాలయాల్లోనూ దొరకగలవు.

100 టిక్కెట్లు ఖరీదు రు. 75 మాత్రమే. టిక్కెట్లకు ముందుగానే డబ్బు చెల్లించవలెను.

గౌరవ కార్యదర్శి: డాక్టర్ వి. హరిప్రసాద్, స్పెషల్ ఆనరరీ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేటు.

ప్రచారసంఘ అధ్యక్షుడు: ఎ. కృష్ణస్వామి అయ్యంగార్ I. A. S. ప్రభుత్వ స్పెషల్ సెక్రెటరీ.

గౌరవ కోశాధికారి: పి. సీతాపతిరావు, జనరల్ మేనేజర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

టిక్కెట్లు క్రింది అడ్రసునుండి పొందవచ్చును:
ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధి గౌరవ కార్యదర్శి
హౌస్ నెం 5-8-51, లక్ష్మీభవన్ పతేసుల్తాన్ వీధి, బాంబ్లి, హైదరాబాదు - 1 నుండి

Grams: "WELFARE" — ఏజెంట్లు ముందుగా డబ్బు చెల్లించి టిక్కెట్లు పొందవచ్చును. Phone: 43691

సౌభాగ్యము మరియు అభ్యుదయం ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధి లక్ష్యాలు

ఉచితం
రు. 10,000 లు

బహుమతుల ద్వారా

ఇండియా అంతటికికాదు రెండు జిల్లాలకు మాత్రమే

[క్రిష్ణా, గుంటూరు జిల్లాలు]

* లాటరీ టిక్కెట్లకుమల్లె పెట్టుబడి పెట్టనవసరములేదు.
* బొమ్మలకు రంగులు పూయనక్కరలేదు.
* తుంటలు సేకరించి జాయింటు చేయనవసరములేదు.
* రేపింగు పేపర్లు పోస్టులో పంపించి ఖర్చు పెట్టనక్కరలేదు.

శ్రమ లేకుండా మీరుచెల్లించే అరవై పైసలకు మించి రుచినిచ్చే "పూర్ణా" గ్లూకోజు లేక రాయల్ క్రీం బిస్కెట్లుగాక వాటితో ఇచ్చు ఉచిత కూపనుద్వారా

బహుమతులు పొందవచ్చును.

పది	[10]	మొదటి బహుమతులు : రాలీ సైకిళ్ళు
ఇరవై	[20]	రెండవ బహుమతులు : మర్ఫీ రేడియోలు MEDIUMWAVE
వంద	[100]	మూడవ బహుమతులు : టిప్‌టాప్ బిప్ చేతి గంటలు
వెయ్యి	[1000]	నాల్గవ బహుమతులు : ప్లాస్టిక్ కప్పు సానను సెట్లు

1-11-1969 తేది మొదలు 31-1-1970 తేది వరకు

పై రెండు జిల్లాలలో "పూర్ణా" గ్లూకోజు 100 గ్రా. ప్యాకెట్టుగాని లేక నాలుగు బిస్కెట్లుగల రాయల్ క్రీం ప్యాకెట్లు 3 గాని 60 పైసలు యిచ్చి కొన్నవారికి ఒక ప్రయిజు కూపను యివ్వబడును. ఆ కూపన్లను 15-2-70 తేదీన కలిపి నెల్లూరులోని మా ఆఫీసునందు ప్రయిజు మెత్తబడును. ప్రయిజులు పొందిన కూపన్ల నెంబర్లు 18-2-70 తేది దిన పత్రికలలో ప్రచురింపబడును. ప్రయిజు వచ్చినవారు ఆ నెంబరుగల కూపను రిజిష్టరు పోస్టుద్వారా పంపిగాని నేరుగా చూపించిగాని ప్రయిజులు పొందవచ్చును.

ఎక్కువ కూపన్లు విక్రయించిన "డీలర్లు"కు కూడా ప్రత్యేక బహుమతులు గలవు

మొదటి బహుమతి : మర్ఫీ రేడియో (రెండు బ్యాండ్లు కలది)
రెండవ బహుమతి : రిస్టువాచి (రు. 150 విలువ గలది)
మూడవ బహుమతి : అలారం క్లాక్‌లు (రు. 50 విలువగలది)

పూర్ణా బిస్కెట్ ఫ్యాక్టరీ, నెల్లూరు.

ఒకినావాలో అమెరికా స్థావరాలు శాంతికి ప్రమాదం

శ్రీ కృష్ణమీనన్ విమర్శ

టోక్యో, అక్టోబరు 25

జపాన్‌లోని ఒకినావా దీవిలో అమెరికా స్థావరాలు వున్నంతకాలం అది ఆసియాలోను, ప్రపంచంలోను శాంతికి ప్రమాదకారి అని భారత హోమ్ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న ఇక్కడ చెప్పారు.

ప్రజాతంత్ర న్యాయవాదుల అంతర్జాతీయ ఆసోసియేషన్ ప్రతినిధులు మరో ముగ్గురితో కలిసి ఒకినావాలో ఆరు రోజులపాటు పర్యటించి ఇక్కడికి వచ్చిన తమవారి శ్రీ కృష్ణ మీనన్ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఒకినావాను అమెరికా ఆక్రమించుకొని వుండటం అన్ని దేశాల అంతర్జాతీయవట్టాన్ని ఉల్లంఘించడమేనని చెప్పారు.

శ్రీ మీనన్‌తోపాటు ఆ ప్రతినిధి వర్గంలో అమెరికా, ఫ్రెంచి, జపాన్ న్యాయవాదులున్నారు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఒకినావా దీవిని అమెరికా ఆక్రమించుకొన్నది.

కొత్తవిమానంవుత్పత్తికి ప్రభుత్వ యోచన

న్యూఢిల్లీ అక్టోబరు 25

పరిశీలనా కార్యక్రమాల నిమిత్తం నూతన విమానాన్ని ఉత్పత్తి చేయటానికి గల అవకాశాలను గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

వరద నీటికి కారు కొట్టుకుపోగా 10 మంది మృతి

పాండిచ్చేరి, అక్టోబరు 24

ఎంబాసిడర్ కారులో ప్రయాణం చేస్తున్న పదిమంది వ్యక్తులు 'శంకర బండి' నదీ ఉధృత ప్రవాహంలో కారు కొట్టుకొనిపోగా మరణించారు.

బుధవారం రాత్రి సంభవించిన ఈ ప్రమాదానికి గురైన వ్యక్తులను రక్షించ ప్రయత్నించిన అగ్నిమాపక దళాధికారి ఒకరు. పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టరొకరు గూడ నీటి ప్రవాహానికి కొట్టుకుపోయారు.

కారులో ప్రయాణించిన వ్యక్తుల శవాలు ఈ ఉదయం కనుగొనబడ్డాయి. ఈ ప్రయాణీకులలో ఏడుగురు స్త్రీలు. ఇద్దరు పురుషులు. వీరిలో 72 ఏళ్ళ ముదుసలి, 3 సంవత్సరాల పాపాయి కూడా వున్నారు.

అగ్నిమాపక దళాధికారి, పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టరు శవాలకై ఇంకా వెదుకుతున్నారు.

భూస్వాముల కాల్పుల్లో మృతుల సంఖ్య పెరుగుదల

పాట్నా, అక్టోబరు 24

బీహార్‌లో అమర్ పూర్ పంచాయితీ గ్రామంపై ఉత్తరప్రదేశ్‌లోని నార్థ్ గ్రామ భూస్వాములు దాడిచేసి తుపాకులతో జరిపిన పలితంగా మృతిచెందినవారి సంఖ్య 15 కు పెరిగింది.

ఆ కాల్పులలో అక్కడికక్కడే 14 మంది మృతిచెందగా 16 మంది గాయపడ్డారు. గాయపడినవారిలో నేడు ఒకరు మృతిచెందారు.

ఆ దాడి జరిగిన ప్రాంతంలో పోలీసు అధికారులు పర్యటించారు.



విశాలాంధ్ర పత్రిక తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ - టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ - కొమరవల్లి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర ఆంధ్ర ప్రింటర్స్. విజయవాడ-1